అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 25-2-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 55 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

బలవంతపు భూసేకరణ ఆపాలి

జమ్మూ కాశ్మీర్‌లో ప్రభుత్వ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలి



- జంతర్ మంతర్ లో ఏఐకేఎస్ ధర్నా
- సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి సంఘీభావం


న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లో బలవంతపు భూసేకరణ ఆపాలని, అక్టోబరు-2020 ...5లో

ఖర్గే చేతికి సర్వాధికారాలు



- సీడబ్ల్యూసీ సభ్యులను నామినెట్ చేసే అధికారం చీఫ్‌కే...:కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయం

5లో..



ఉక్రెయిన్ తీర్మానానికి భారత్ దూరం

అనుకూలం 141..వ్యతిరేకం 7

- ఏడాది గడిచినా.. ఆగని సంక్షోభం

5లో..



ఎంసెట్‌లో వెయిటేజీ లేదు

- 28న నోటిఫికేషన్ జారీ
- ఇంటర్‌లో 45 శాతం మార్కులొస్తేనే అర్హులు

2లో..

పేదల డబ్బులు...



పెద్దల సామ్రాజ్యాలు

అదానీ, అంబానీ, టాటాల సేవలో కేంద్రం

- భారీ ప్రాజెక్టులు..లక్షల కోట్ల సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు
- ఇవన్నీ ఊరికే కాదు.. దీని వెనుక రాజకీయ లబ్ది ఉంది : రాజకీయ విశ్లేషకులు
- వాట్సాప్‌ను వాడుకోవాలనే రిలయన్స్ జియోకు ప్రోత్సాహం
- వేదాంత గ్రూప్‌నకు రూ.1.6లక్షల కోట్లు సబ్సిడీలు



(ఫైల్)

న్యూఢిల్లీ : బడా కార్పొరేట్ కంపెనీలపై మోడీ సర్కార్ మోజు రోజు రోజుకీ పెరుగుతోంది. ఎన్నో కుంభకోణాలు, బ్యాంక్ దివాలాలూ ఉన్నా వాటిని కేంద్రం అక్కున చేర్చుకుంటోంది. పరస్పర ప్రయోజనాలు ఉన్నందునే బడా కార్పొరేట్లకు పెద్ద ఎత్తున సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు దక్కుతున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దక్షిణ కొరియాకు చెందిన సాంసంగ్, హ్యుందాయ్, ఎల్జీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు అందుకున్న సంస్థలు. దక్షిణ కొరియా రాజకీయాల్ని ప్రభావితం చేస్తున్నాయన్న ఆరోపణలు ఈ సంస్థలపై ఉన్నాయి. ఇలాంటి వ్యాపార సామ్రాజ్యాల్ని మన దేశంలోనూ తీసుకురావాలని మోడీ సర్కార్ ఉవ్విళ్లూరుతోంది.అంబానీ, అదానీ, టాటా, వేదాంత గ్రూప్‌లతో కేంద్రం కలిసి పనిచేస్తోంది. ప్రజలు ఇచ్చిన పన్నుల ఆదాయంతో ఈ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయల విలువజేసే సబ్సిడీలు దక్కుతున్నాయి. ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా మోడీ ప్రభుత్వం ఈ వ్యాపార సామ్రాజ్యాలకు 'నేషనల్ ఛాంపియన్స్' అనే ముద్దు పేరును తగిలిస్తోంది.

ఆధారపడ్డామా..ఇక అంతే

కుటుంబ వ్యాపార సంస్థలు, బడా కార్పొరేట్ కంపెనీలతో పాలకులకు రాజకీయంగా అనేక ప్రయోజనాలున్నాయి.అందువల్లే బడా కార్పొరేట్ కంపెనీలకు పన్ను ప్రయోజనాలు కల్పిస్తున్నారు. బ్యాంకుల ద్వారా అత్యంత తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పిస్తున్నారు. పెద్దమొత్తంలో పెట్టుబడి రుణాలు అందుబాటులో ఉంచుతున్నారు. కానీ ఈ బడా సంస్థలన్నీ దివాలా తీస్తే..దాని ఫలితం దేశ ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆగ్నేయాసియా దేశాల్లో 1997-98 ఆర్థిక సంక్షోభం ఒక ఉదాహరణ. వ్యాపార సామ్రాజ్యాలు కుప్పకూలటంతో ఆగ్నేయాసియా దేశాల కరెన్సీ విలువ అమాంతం పడిపోయింది. దక్షిణ కొరియా, మలేసియా, థాయిలాండ్ కరెన్సీ విలువలు 40శాతం క్షీణించాయి.

రిస్క్‌లో భారత ఆర్థిక వ్యవస్థ

సంక్షోభ సమయంలో విదేశీ అప్పులు చెల్లించటం కోసం ద.కొరియాకు చెందిన ఎల్జీ, హ్యుందాయ్, సాంసంగ్‌లకు తమ ఆస్తుల్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారత్‌లో ఇలాంటి పరిస్థితి ఊహించగలమా? కార్పొరేట్...2లో

రాజకీయ లబ్ది ఉంటేనే..

దేశంలో ప్రయివేటు పెట్టుబడి వ్యయం పెరిగితేనే ఉపాధి మెరుగుపడుతుందని మొన్నటి వరకూ మోడీ సర్కార్ భావిస్తూ వచ్చింది. పలు ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రయివేటీకరిస్తూ తన చర్యల్ని సమర్థించుకుంది. ఇందులో రాజకీయ లబ్దిని చూసుకుంటూ మోడీ సర్కార్ ముందుకెళ్తోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ 'రిలయన్స్ జియో'. బీఎస్ఎన్ఎల్‌కు 4జీ స్పెక్ట్రమ్ ఇవ్వకుండా, టెలికాంకు సంబంధించి ఎన్నో నిబంధనల్ని పక్కన పడేసి, అనేక మినహాయింపులు 'జియో'కు దక్కాయి. స్వల్ప వ్యవధిలో...2లో



బ్రెయిన్ లేదంటూ వేధింపుల వల్లే...

ప్రీతిపై ర్యాగింగ్ కేసులో సీనియర్ మెడికో సైఫ్ అరెస్ట్

- సైఫ్‌కు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదన్న పోలీసులు
- రాజకీయ దుష్ప్రచారం చేయొద్దు : వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్

నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



సైఫ్ (ఫైల్)

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ(కేఎంసీ)లో పీజీ మొదటి సంవత్సరం అనస్తీషియా విద్యార్థిని డాక్టర్ దరావత్ ప్రీతి ఆత్మహత్యాయత్నానికి సీనియర్ వైద్యవిద్యార్థి సైఫ్ వేధింపులే కారణమని ప్రాథమికంగా భావించి సైఫ్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు వివరాలు వెల్లడించారు. ప్రీతిని సీనియర్ విద్యార్థి సైఫ్ వేధించినట్టు వాట్సాప్ చాటింగ్ ద్వారా తేలిందన్నారు. సీనియర్లు, జూనియర్లు మొత్తం 31మంది వాట్సాప్ గ్రూపులో ఉన్నారన్నారు. తనను...3లో

న్యాయం జరిగే వరకు పోరాడుతాం

ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో కేఎంసీ గేటు ఎదుట ధర్నా



వివరాలు 2లో



సీపీఎస్ రద్దు చేయాలి

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

- నూతన విద్యా విధానం రద్దు చేయాలి
- విద్యా హక్కు చట్టాన్ని 12వ తరగతి వరకు పొడిగించాలి
- కాంట్రాక్టు టీచర్లు, ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి
- కదంతొక్కిన ఉపాధ్యాయులు
- ఎస్టీఎఫ్ఐ పార్లమెంట్ మార్చ్



న్యూఢిల్లీ : కొత్త పెన్షన్ విధానం (సీపీఎస్) రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) పునరుద్ధరించాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం జంతర్ మంతర్ లో ఈ ఐదు డిమాండ్ల సాధన కోసం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్ నిర్వహించారు. ఎస్టీఎఫ్ఐ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు కదంతొక్కారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ఉపాధ్యాయులు డిమాండ్లతో కూడిన ప్లకార్డులు చేబూని నినాదాల హోరెత్తించారు. మోడీ సర్కార్ విద్యా వ్యతిరేక విధానాలపై గర్జించారు. ఈ సందర్భంగా ఎస్టీఎఫ్ఐ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు .కే.సీ హరికృష్ణ, సిఎన్ భారతి మాట్లాడుతూ మోడీ సర్కార్ విద్యా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. విద్యను కార్పొరేటీకరణ, కాషాయికరణ చేసేందుకు...5లో

తప్పులు మీవీ..భారం మాకా..!

ట్రూఅప్ ప్రతిపాదనలు తిరస్కరించండి

- డిస్కంల నిర్వహణ అస్తవ్యస్తం : టీఎస్ఈఆర్సీ బహిరంగ విచారణలో వక్తలు



మాట్లాడుతున్న విద్యుత్‌రంగ నిపుణులు వేణుగోపాలరావు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వం, అధికారులు తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) నష్టాలు వస్తే, దానికి వినియోగదారులుగా తామెందుకు పెరిగిన చార్జీలు చెల్లించాలని పలువురు ప్రశ్నించారు. డిస్కంలకు అతిపెద్ద డిఫాల్టర్‌గా ప్రభుత్వ శాఖలే ఉన్నాయనీ, వాటిని ఎప్పటికప్పుడు వసూలు చేసుకుంటే నష్టాలు ఎందుకుంటాయని అడిగారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఎర్రగడ్డ జీటీఎస్ కాలనీలోని టీఎస్ జెన్కో ఆడిటోరియంలో బహిరంగ విచారణ నిర్వహించారు. 2023-24 వార్షిక ఆదాయ అవసరాల ప్రతిపాదనలు, 2016-17 నుంచి 2022-23 వరకు రిటైల్ సరఫరా ధరలు, క్రాస్ సబ్సిడీ సర్ చార్జీలు, విద్యుత్ కొనుగోళ్లు, ట్రూ అప్ చార్జీలపై దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) టీఎస్ఈఆర్సీకి సమర్పించిన ప్రతిపాదనలపై ఈ బహిరంగ విచారణ జరిగింది. టీఎస్ఈఆర్సీ చైర్మెన్ తన్నీరు శ్రీరంగారావు అధ్యక్షతన కమిషన్ సభ్యులు (టెక్నికల్) ఎమ్‌డీ మనోహరరాజు, బండారు కృష్ణయ్య (ఫైనాన్స్) ఈ విచారణ నిర్వహించారు.

అసమర్థ నిర్వహణ

ఎమ్ వేణుగోపాలరావు, కన్వీనర్, సెంటర్ ఫర్ పవర్ స్టడీస్

2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.10,535 కోట్లు ఆదాయ లోటు ఉంటుందని డిస్కంలు ఏఆర్ఆర్‌లో పేర్కొన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.6,079 కోట్ల మేరకు కరెంటు చార్జీలు పెంచారు. ట్రూ అప్ పేరుతో రూ.900 కోట్లు, రిటైల్ సప్లరు బిజినెస్ పేరుతో ...10లో



2లో..

కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర

అందుకే విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణ

- ఎన్ని కుట్రలు చేసినా కరెంటును నిరంతరంగా సరఫరా చేస్తాం
- ఊహించిన దానికంటే ఎక్కువగా విద్యుత్ డిమాండ్ : జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలు

లైఫ్ సైన్స్‌లో హైదరాబాద్ టాప్

అంతర్జాతీయంగా తెలంగాణకు 4వ స్థానం

- 20వ బయో ఏషియా సదస్సును ప్రారంభించిన మంత్రి కేటీఆర్



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

లైఫ్ సైన్స్ రంగంలో హైదరాబాద్ ప్రపంచ హబ్‌గా అవతరించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో టాప్-10లో తెలంగాణ 4వ స్థానంలో నిలవడం గర్వించదగ్గ విషయమని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో మూడ్రోజులపాటు నిర్వహిస్తున్న బయో ఏషియా సదస్సును నిటిఆయోగ్ సభ్యులు వీకేపాల్‌తో కలిసి మంత్రి కేటీఆర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఇప్పటికే లైఫ్ సైన్సెస్, ఫార్మారంగ, పర్యావరణ వ్యవస్థలకు నిలయంగా ఉందన్నారు. ఇక్కడ ఎనిమిది వందలకుపైగా ఫార్మా బయోటెక్...5లో

టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 21 నామినేషన్లు

లోకల్ అథారిటీ ఇండిపెండెంట్ అభ్యర్థి రహీంఖాన్ నామినేషన్ తిరస్కరణ

- టీచర్ ఓటర్ల సంఖ్య 29,720 : ఎన్నికల సంఘం వివరాలు 2లో..

ఢిల్లీ అల్లర్లలో కేంద్ర హోం శాఖ వైఫల్యం

అదనపు బలగాల మోహరింపులో ఆలస్యం

- బీజేపీ ద్వేషపూరిత ప్రచారం.. మీడియా కల్పిత కథనాలు : నిజనిర్ధారణ కమిటీ వెల్లడి వివరాలు 2లో..

అధ్యాపకుల్లేని పీజీ కళాశాలలు

ఓయూ జిల్లా పీజీ కళాశాలల్లో రెగ్యులర్ అధ్యాపకుల ఖాళీలు

- ఇన్‌చార్జి ప్రిన్సిపాల్స్‌తో నిర్వహణ
- అద్దె భవనాల్లో కాలేజీలు
- నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోని వసతి గృహాలు



నవతెలంగాణ- ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని పీజీ కళాశాలలను యూనివర్సిటీ గాలికొదిలేసింది. కొద్దిపాటి కోర్సులతో ప్రారంభించి.. ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో సౌకర్యాలు లేక ఆదరణ కరువైంది. రెగ్యులర్ అధ్యాపకులే కాదు, ప్రిన్సిపాల్స్ కూడా లేరు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్స్‌తో నెట్టుకొస్తున్నారు. జోగిపేట్, నర్సాపూర్ కాలేజీలు అద్దెభవనాల్లో నడుస్తున్నాయి. సిద్దిపేటలో భవన నిర్మాణం పూర్తయినా వసతి గృహాలు ప్రారంభానికి నోచుకోలేదు. 5 జిల్లాల్లో పీజీ కళాశాలలు గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, ఓయూ అధికారులు దృష్టి సారించి అభివృద్ధి చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌లో 2015లో పీజీ కాలేజీని 5 కోర్సులతో ప్రారంభించారు. అయితే, 2 కోర్సుల్లో అడ్మిషన్స్ రావడం లేదు. అద్దె భవనంలో నడుస్తోంది. కాంట్రాక్టు, పార్ట్ టైమ్ అధ్యాపకులతో మూడు కోర్సులల్లో విద్యా బోధన జరుగుతున్నది. ఇక్కడ స్వీపర్, ల్యాబ్ అసిస్టెంట్స్, క్లర్క్ వీరంతా అత్యవసర సేవలు అందిస్తున్నారు. ఇక్కడ టీచర్ పోస్టులు 31, నాన్ టీచింగ్ - 39, హాస్టల్స్ నిర్వహణకు 32 ఉద్యోగాలు మంజూరయ్యాయి. అయితే, ఎక్కువ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. నలుగురు కాంట్రాక్టు అధ్యాపకులు, మిగతా వారు పార్ట్ టైంలో పని చేస్తున్నారు. సొంత భవనాలు, హాస్టల్స్ కోసం గత డిసెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం 10 ఎకరాల స్థలాన్ని కేటాయించినా నిర్మాణం చేపట్టలేదు.

జోగిపేట్ కాలేజీ..

సంగారెడ్డి జిల్లా జోగిపేట్‌లో 2014లో ఓయూ పీజీ కాలేజీ ప్రారంభమైంది. నాడు 5 కోర్సులతో ప్రారంభం కాగా, ప్రస్తుతం 2 కోర్సులు నడుస్తున్నాయి. 3 కోర్సుల్లో అడ్మిషన్స్ తీసుకోవడం లేదని సమాచారం. అధ్యాపకుల్లో ఒకరు కాంట్రాక్టు, మిగతా వారు పార్ట్ టైమ్‌గా పనిచేస్తున్నారు. నాన్ టీచింగ్‌లో ఇద్దరు కాంట్రాక్టు, ఆరుగురు అత్యవసర సేవల్లో (ఎసెన్షిల్ డ్యూటీ / డైలీ వైజ్) పనిచేస్తున్నారు. ఈ కాలేజీలో కూడా 31 అధ్యాపక పోస్టులు, సుమారు 30 మంది బోధనేతర సిబ్బంది పోస్టులు మంజూరైన ఖాళీలు నింపడంలేదు.

సిద్దిపేటలో..

సిద్దిపేటలో ఓయూ పీజీ కాలేజీ 1993లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులతో ప్రారంభమై.. ప్రస్తుతం 6 కోర్సుల్లో విద్యాబోధన నడుస్తోంది. పరిపాలనా భవన్‌ను మూడేండ్ల కిందట ప్రారంభించారు. బాల బాలికల హాస్టల్ భవన నిర్మాణం పూర్తయి ఏడాది అయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. వెంటనే వసతి గృహాన్ని ప్రారంభించాలని విద్యార్థులు కోరుతున్నారు. ఈ కాలేజ్‌లో 13 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పనిచేస్తున్నారు. మిగతా వారు పార్ట్ టైమ్‌లో పనిచేస్తున్నారు. నాన్ టీచింగ్‌లో ఒకరు రెగ్యులర్ ఉద్యోగి, మిగతావారంతా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. ఇక్కడ ఆరు కోర్సులు ఉండగా, ఎంసీఏ సెల్ఫ్ ఫైనాన్స్‌లో నడుస్తున్నది. మిగతా 5 కోర్సులు రెగ్యులర్ కోర్సులుగా నడుస్తున్నాయి.

వికారాబాద్ పీజీ కాలేజీ..

వికారాబాద్ జిల్లాలో పీజీ కాలేజీ 1993లో ప్రారంభించారు. కొన్నాళ్లపాటు ...5లో

కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర : మంత్రి జగదీశ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ఒకరిద్దరు పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకే ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ క్రమంలోనే విద్యుత్ సంస్థలన్నింటినీ ప్రయివేటీకరించేందుకు ఆయన కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎన్ని కుట్రలు చేసినా... రాష్ట్రంలో అలా జరగనివ్వమనీ, రైతులతోపాటు అన్ని రకాల వినియోగదారులకూ 24 గంటలపాటు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలో సూర్యాపేట జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు, ఐఎన్‌టీయూసీతోపాటు ఆ పార్టీ మైనారిటీ విభాగం నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ జగదీశ్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర విద్యుత్ సంస్థలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయివేటుపరం చేసేది లేదని నొక్కి చెప్పారు. ఇదే విషయాన్ని సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మోటార్లకు మీటర్లు పెట్టేది లేదంటూ ముఖ్యమంత్రి స్పష్టం చేశారని వివరించారు. అయినా ఆ రంగానికి సంబంధించిన విషయాలపై కేంద్ర ప్రభుత్వంలోని కొంతమంది గల్లీ లీడర్లు అవగాహన లేమితో అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము ఊహించిన దానికంటే రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతూ వస్తోందని తెలిపారు. సాధారణంగా మార్చిలో వచ్చే పీక్ డిమాండ్ ఈసారి జనవరిలోనే వచ్చిందన్నారు. ఆ రకంగా గతంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్ వినియోగం నమోదైందని వివరించారు. అయినప్పటికీ వినియోదారులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా నాణ్యమైన కరెంటును నిరంతరంగా సరఫరా చేస్తామని హామీనిచ్చారు. ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు ఎక్కడ విద్యుత్ లభించినా.. అక్కడి నుంచి తీసుకోవాలంటూ సీఎం కేసీఆర్ ఆదేశించారని వెల్లడించారు. అందుకోసం ఎంత ఖర్చయినా వెనుకాడొద్దంటూ కేసీఆర్ సూచించినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో 17 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. గత నెల్లో ఎన్టీపీసీ, ఇతర రెండు విద్యుత్ ప్లాంట్లలో కొంత సమస్య రావటం వల్ల కరెంటు సరఫరాలో అంతరాయం కలిగిన మాట వాస్తవమేనని మంత్రి ఈ సందర్భంగా అంగీకరించారు. అది కూడా రెండు మూడ్రోజులేనని వివరించారు.

బీజేపీ, కాంగ్రెస్‌తో రాష్ట్రానికి నష్టం...

బీజేపీ, కాంగ్రెస్‌తో రాష్ట్రానికి తీరని నష్టమని మంత్రి ఈ సందర్భంగా విమర్శించారు. నాయకత్వ లేమితో కాంగ్రెస్ కొట్టుమిట్టాడుతోందని అన్నారు. ఆ పార్టీ గల్లీ నాయకత్వంతో క్యాడర్ విసిగిపోయారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఆ పార్టీని నడపలేరనే విషయం తేలిపోయిందన్నారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి దేశంలో ఒక్క కేసీఆర్‌కే ఉందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తోనే దేశానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

నేడు ముంబయికి ఎమ్మెల్సీ కవిత

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం ముంబయికి బయల్దేరి వెళ్లనున్నారు. ప్రముఖ మీడియా సంస్థ అక్కడ నిర్వహించే 'ఐడియాస్ ఆఫ్ ఇండియా సమ్మిట్-2023'లో ఆమె పాల్గొంటారు. '2024 ఎన్నికలు-విపక్షాల వ్యూహం' అనే అంశంపై జరిగే చర్చా వేదికలో కవిత పాల్గొని తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు.

బీఆర్ఎస్ గూటికి విజయవాడ మాజీ మేయర్

విజయవాడ మాజీ మేయర్ తాడి శకుంతల బీఆర్ఎస్‌లో చేరారు. ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ సమక్షంలో ఆమె శుక్రవారం గులాబీ కండువా కప్పుకున్నారు. భవిష్యత్తులో తమ పార్టీలోకి ఆంధ్రప్రదేశ్ నుంచి భారీ చేరికలుంటాయని చంద్రశేఖర్ ఈ సందర్భంగా తెలిపారు.

పేదల డబ్బులు...పెద్దల సామ్రాజ్యాలు

(మొదటిపేజీ తరువాయి)

కంపెనీలు దివాలా తీస్తే ఇక్కడ దీని ప్రభావం ఆర్థిక వ్యవస్థపైన్నే ఉంటుంది. ఉదాహరణకు అదానీ గ్రూప్ మొత్తం అప్పుల్లో 30 బిలియన్ డాలర్లు (సుమారుగా రూ.2.5 లక్షల కోట్లు) విదేశాల నుంచి వచ్చిందే. వేదాంత గ్రూప్ కంపెనీకి కూడా భారీ ఎత్తున విదేశీ రుణాలున్నాయి. మోడీ సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెమి-కండక్టర్ చిప్ ప్రాజెక్ట్ 'వేదాంత'కు దక్కింది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 50శాతం సబ్సిడీ లభించింది. దీనివిలువ మన రూపాయల్లో రూ.1.6 లక్షల కోట్లు. ఒక కుటుంబం చేతిలో నడుస్తోన్న 'వేదాంత గ్రూప్'నకు ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వ సబ్సిడీలు సమకూరటం గతంలో లేదు.

రాజకీయ లబ్ది ఉంటేనే..

(మొదటిపేజీ తరువాయి)

20కోట్ల వినియోగదారులు జియోకు లభించారు. కొద్ది నెలల్లో అతిపెద్ద టెలికాం సేవల సంస్థగా 'జియో' ఆవిర్భవించింది. వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా 'మోడీ సర్కార్' అనుకూల ప్రచారం అందేందుకు 'జియో' సేవలు దోహదపడ్డాయి. అప్పటికే ఉన్న వొడాఫోన్, ఎయిర్‌టెల్‌తో తమ వ్యూహం అమలు కాదనే 'జియో'ను కేంద్రం ఎంచుకుంది.

సమాన హక్కుల కోసం ఐక్య పోరాటాలు


- రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు సభలు
- రైతు, వ్యకాస, సీఐటీయూ, ఐద్వా పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాన హక్కుల కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని రైతు, వ్యకాస, సీఐటీయూ, ఐద్వా పిలుపునిచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాలు, గ్రామాల్లో ప్రదర్శనలు, సభలు నిర్వహించాలని కోరాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌వీ. రమ అధ్యక్షతన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్‌రాములు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి తదితరులు సమావేశమయ్యారు. మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, మహిళలపై జరుగుతున్న దాడుల అరికట్టాలనీ డిమాండ్ చేస్తూ మార్చి 10 ,11 తేదీల్లో మండలాల్లో ప్రదర్శనలు సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మార్చి 14,15 తేదీల్లో జిల్లా కేంద్రాలు, రాష్ట్ర కేంద్రంలో ప్రదర్శనలు సభలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని మేధావులు ప్రజాసంఘాలు ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

పేదల గుడిసెలకు పట్టాలివ్వాలి:ఎస్ వీరయ్య



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 58 అమలు పర్చి పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 44 కేంద్రాల్లో 28వేల గుడిసెల నిర్మాణం జరిగిందనీ, ఏడాదిగా ప్రజలు అక్కడ నివాసం ఉంటున్నారని చెప్పారు. పెద్దలకు ఉపయోగపడే జీవో నెంబర్ 59 అమలు చేసినప్పుడు, పేదలకు చెందిన జీవో నెంబర్ 58 ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. శుక్రవారంనాడిక్కడి సీపీఎం కార్యాలయంలో ఆర్ వెంకట్రాములు అధ్యక్షతన గుడిసెల పోరాట ప్రజాసంఘాల బాధ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడారు. ఇండ్లు, స్థలాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, ఎనిమిదేండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో కాలయాపన చేసిందని అన్నారు. పేదల స్థలాలకు పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుడిసెవాసులకు 120 గజాల స్థలం ఇవ్వాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జీ నాగయ్య, పట్నం రాష్ట్ర నాయకులు డీజీ నర్సింహారావు, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లెల్లల బాలకృష్ణ, కార్యదర్శి టీ సాగర్, సీఐటీయూ నాయకులు జే వెంకటేష్, భూ కేంద్రాల నాయకులు బందు సాయిలు, చిట్టిబాబు, రమేష్, సాగర్, యాదగిరి, బషీర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెరపైకి బఫర్ జోన్



రైతులకు తప్పని 'ఫార్మా' వేధింపులు

- మరోసారి భూ సేకరణ దిశగా సర్కారు
- స్థానికుల్లో భయాందోళన
- అక్కడి నుంచి గ్రామాలను తరలించే ప్రమాదం

ఫార్మాసిటీ భూ సేకరణతో రైతులకు వేధింపులు తప్పడం లేవు. రైతుల నుంచి తీసుకున్న భూములకు సరైన పరిహారం అందలేదు. దీనికితోడు బఫర్ జోన్ పేరుతో రైతుల నుంచి మళ్లీ భూ సేకరణ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా రెవెన్యూ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే భూములు కోల్పోయి రోడ్డున పడ్డ రైతులను బఫర్ జోన్ పేరుతో మరింత దుర్భార స్థితిలోకి నెట్టుతోంది. ప్రభుత్వం చర్యలతో తమ బతుకులు ఆగం అవుతున్నాయని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించాలని రైతులు కోరుతున్నారు. ఫార్మా భూతానికి బలవుతున్న రైతులపై కథనం.

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా యాచారం, కందుకూరు మండలాల్లోని 8 గ్రామ పంచాయతీల పరిధిలో ఫార్మాసిటీకి సంబంధించి ప్రస్తుతం 19,333 ఎకరాల భూమిని ప్రభుత్వం రైతుల నుంచి సేకరించింది. ఇందుకు పరిహారం కింద రైతులకు అసైన్డ్ భూములకు రూ.8 లక్షలు, పట్టా భూములకు రూ.16 లక్షలు కేటాయించారు. అయితే బహిరంగ మార్కెట్ ధరకు ప్రభుత్వం నుంచి రైతులకు ఇస్తున్న ధరకు పొంతన లేకపోవడతంతో రైతులు ప్రభుత్వం ఇచ్చే పరిహారానికి తమ భూములు ఇవ్వమని కొంతకాలంగా పోరాటాలు చేస్తున్నారు. అయితే ఫార్మాలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 120 గజాల చెప్పున ఇంటి జాగాలు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇదిలా ఉండగా ఫార్మాసిటీకి బఫర్ జోన్ పేరుతో మరోసారి రైతుల నుంచి 2వేల నుంచి 3వేల ఎకరాలకు పైగా భూ సేకరణ చేపట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. భూములు పోగా ఫార్మాసిటీకి దగ్గరలో ఉన్న గ్రామాలు కుర్మిద్ద, మేడిపల్లి, తాడిపర్తి, కొన్ని తాండాలు అక్కడి నుంచి తొలగించే ప్రమాదమూ ఉంది. ఇప్పటికే వ్యవసాయ భూములు కోల్పోయి ఉపాధి లేక బతుకుదెరువు కోసం వలసలు పోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఉన్న ఇంటి జాగా కాస్తా ప్రభుత్వం లాక్కొంటే బతికెదెట్టా అని స్థానికులు వాపోతున్నారు. గతంలో ప్రభుత్వం ఫార్మాసిటీకి కేటాయించిన భూమి సరిహద్దులో రెండు కిలో మీటర్ల మేరకు గ్రీనరీకి కేటాయించి పొల్యూషన్ బయటికి రాకుండా చూస్తామని ఆయా గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చింది. కానీ ఫార్మాసిటీ నుంచి వచ్చే పొల్యూషన్‌తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే కచ్చితంగా ఫార్మాసిటీ నుంచి కొంత మేరకు బఫర్ జోన్ ఏర్పాటు చేయాలన్న పొల్యూషన్ బోర్డు ఆదేశాలతో ఫార్మాసిటీకి బఫర్ జోన్ కేటాయించేందుకు ప్రభుత్వ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. దాంతో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున్న చేపట్టిన రియల్ ఎస్టేట్ వెంచర్లలో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసిన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఫార్మాసిటీ చుట్టు పక్కల ఎలాంటి నిర్మాణాలు, చిన్న, చిన్న కంపెనీలు వచ్చే అవకాశం లేకపోవడంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల పక్షాన ఆలోచన చేసి ప్రస్తుతం ఫార్మాసిటీకి కేటాయించిన భూముల్లో గతంలో చెప్పిన విధంగా బఫర్ జోన్ కేటాయించాలని, ఫార్మాసిటీకి వెలుపల ఎలాంటి ఆంక్షలు విధించొద్దని స్థానికులు కోరుతున్నారు.

మా దృష్టికి రాలేదు

ఫార్మాసిటీ కోసం కేటాయించిన భూముల్లో కొంత బఫర్ జోన్‌గా కేటాయించాలని గతంలో ప్రభుత్వం నిర్ణయించింది. ఫార్మాసిటీ వెలుపల బఫర్ జోన్ విషయం మా దృష్టికి రాలేదు. ప్రభుత్వం నిర్ణయం మేరకు చేయాల్సి ఉంటుంది.

\- వెంకటచారి, ఇబ్రహీంపట్నం ఆర్డీవో

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి



పంట పొలాలు కోల్పోయిన రైతులు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నారు. ప్రభుత్వం ఇస్తున్న పరిహారంతో జిల్లా లో గుంట జాగా వచ్చే పరిస్థితిలేదు. చాలీ చాలని పరిహారంతో రైతులు బతికేదెట్టా.. ప్రభుత్వం ఆలోచన చేయా లి. బఫర్ జోన్ పేరుతో ఈ ప్రాంతాల నుంచి ప్రజలను కదిలించే కుట్రలను ప్రభుత్వం మానుకోవాలి.

ఢిల్లీ అల్లర్లలో కేంద్ర హోం శాఖ వైఫల్యం



న్యూఢిల్లీ: నేటికి సరిగ్గా మూడేండ్ల క్రితం చోటు చేసుకున్న ఢిల్లీ అల్లర్లు ఇప్పటికీ మానని గాయాలను మిగిల్చాయి. బీజేపీ నాయకుల తీరుతో ఆ అల్లర్లు రెండు వర్గాల మధ్య గొడవగా చిత్రీకరించబడ్డాయి. వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై కేంద్రం మొండి వైఖరిపై అప్పట్లో దేశరాజధానితో పాటు వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిరసనలు, ప్రదర్శనలు, ఆందోళనలకు దారి తీసిన విషయం తెలిసిందే. అటు తర్వాత ఈశాన్య ఢిల్లీలో ఈ ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. భౌతిక దాడులు, రాళ్ల విసురుకోవడంతో పాటు.. కొందరు వ్యక్తులు తుపాకులతో రావడం వంటి దృశ్యాలు కనబడ్డాయి. ఈ ఘటనలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, పోలీసుల వైఫల్యాన్ని నిజనిర్ధారణ కమిటీ ఎత్తి చూపింది. అల్లర్లతో ప్రభావితమైన ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించడంలో ఆలస్యం చేసిందనీ, ప్రత్యేక బ్రాంచ్, నిఘా విభాగాల నుంచి వచ్చిన హెచ్చరికలను ఢిల్లీ పోలీసులు లెక్క చేయలేదని వివరించింది. అలాగే మీడియా కథనాలు, బీజేపీ నాయకుల వ్యవహార శైలి వంటి కారణాలతో ఈశాన్య ఢిల్లీ అలర్లు మూడు రోజుల పాటు కొనసాగి తీవ్ర ఆస్థి, ధన, ప్రాణ నష్టాలను మిగిల్చాయని కమిటీ వెల్లడించింది. 2020 ఫిబ్రవరి అల్లర్లపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మదన్. బి లోకూర్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల నిజ నిర్ధారణ కమిటీ దర్యాప్తు జరుపుతున్నది. కేంద్ర హోం శాఖ, ఢిల్లీ పోలీసుల నిర్లక్ష్య వైఖరిని కమిటీ ఎత్తి చూపటంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. అల్లర్లు మొదలయ్యే రోజు ఫిబ్రవరి 23న ఢిల్లీ పోలీసులకు స్పెషల్ బ్రాంచ్, నిఘా యూనిట్ల నుంచి ఆరుసార్లు హెచ్చరికలు వచ్చినా పట్టించుకోలేదని వివరించింది. ఆ తర్వాత రెండు రోజుల వరకూ అల్లర్లు చోటు చేసుకున్న ప్రాంతాలకు అదనపు బలగాలు చేరుకోలేదు. చివరకు ఫిబ్రవరి 26న అదనపు బలగాలను మోహరించడం గమనార్హం. కేంద్ర హోం శాఖ చూపిన ఉదాసీన వైఖరి అల్లర్లు చేసేవారికి ఊతమిచ్చినట్టయిందనీ, వరుసగా మూడు రోజుల పాటు హింసను మరింతగా సృష్టించారనీ కమిటీ వివరించింది. ఎఫ్ఐఆర్ పై కోర్టులో సాక్షాత్తూ ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన చార్జీషీటు.. కమిటీ ఆరోపణలకు బలాన్ని చేకూర్చేలా ఉండటం గమనార్హం. ఈ ఎఫ్ఐఆర్‌లో సామాజిక కార్యకర్తలు, విద్యార్థి నాయకులు ఉమర్ ఖాలీద్, ఖాలీద్ సైఫీ, ఇష్రత్ జహాన్, గుల్ఫిషా ఫాతిమా, సఫూరా ఝర్గార్, నటాషా నార్వల్, దేవాంగన కలిత, ఇతరులపై ఉపా కింద పేర్లు చేర్చిన విషయం విదితమే. ఢిల్లీ అల్లర్లు చెలరేగిన 23, 24, 25 తేదీలలో మోహరించిన ఢిల్లీ పోలీసులతో పాటు కేంద్ర బలగాల సిబ్బంది సంఖ్య 1400 మంది లోపే ఉన్నది. అయితే, 26న ఆ సంఖ్య 4200కు పైగా చేరుకున్నది. 25న 3500 అత్యవసర ఫోన్ కాల్స్ రాగా, 26న 1500కు పడిపోయాయి. మొత్తానికి కేంద్ర హోం శాఖ నిర్లక్ష్య వైఖరి, ఢిల్లీ పోలీసుల సహకారం, మీడియా విభజిత కథనాలు, సీఏఏకు వ్యతిరేకంగా దాదాపు రెండు నెలలకు పైగా నిరసనల్లో ఉన్న ముస్లింలకు వ్యతిరేకంగా బీజేపీ చేసిన ద్వేషపూరిత ప్రచారం.. ఢిల్లీ అల్లర్లకు కారణమైందని కమిటీ తన దర్యాప్తులో వివరించింది.

ప్రీతికి న్యాయం జరిగే వరకు పోరాడుతాం

- ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో కేఎంసీ గేటు ఎదుట ధర్నా

నవతెలంగాణ-మట్టెవాడ

కేఎంసీ అనస్తీషియా పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నం కేసులో బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), ఐద్వా ఆధ్వర్యంలో వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల గేటు ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. బాధితురాలికి న్యాయం చేయాలని, కళాశాలల్లో ర్యాగింగ్‌ను తరిమికొట్టాలని, మహిళలపై వేధింపులను అరికట్టాలని, ప్రీతి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఎస్ఎఫ్ఐ, ఐద్వా నాయకులతో పాటు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి మడికొండ వద్ద నున్న మిల్ట్రీ ట్రైనింగ్ బేస్ క్యాంపునకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రిన్ సుల్తానా, ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నళిగంటి రత్నమాల, భవాని మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలలో ప్రీతి ఆత్మహత్యాయత్నం సంఘటన అత్యంత దురదృష్టకరమన్నారు. ర్యాగింగ్‌పై పర్యవేక్షణ కమిటీ లేకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తుందని ఇలాంటి సంఘటనలు పదేపదే జరుగుతున్నాయని అన్నారు. మెడికో ప్రీతి వేధింపులకు సంబంధించి ఆరు నెలలుగా సీనియర్ పీజీ వైద్యుడు సైఫ్ మానసికంగా వేధిస్తున్నాడని బాధితురాలు కళాశాల ప్రిన్సిపాల్‌కు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడం వల్లే ప్రీతి కొన ఊపిరితో కొట్టుమిట్టాడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మెరిట్ విద్యార్థిని ఈ పరిస్థితికి తీసుకువచ్చిన ర్యాగింగ్, వేధింపులను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని వేధింపులకు బలవుతున్న బాధితుల పక్షాన పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పీజీ వైద్య విద్యార్థినికి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యారా ప్రశాంత్ రెడ్డి, కేడీసీ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, అభిలాష్, కరీమాబాద్ ఏరియా కార్యదర్శి రాజకుమార్, సందీప్, ఇర్ఫాన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 21 నామినేషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ లోకల్ అథారిటీ ఎమ్మెల్సీ, మహబూబ్ నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు వేసిన నామినేషన్లను రిటర్నింగ్ అధికారి ప్రియాంక అలా శుక్రవారం పరిశీలించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఇద్దరు నామినేషన్‌లు వేయగా.. అందులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా మహమ్మద్ రహీంఖాన్ దాఖలు చేసిన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. నామినేషన్ పత్రాలలో బలపరిచిన పదిమంది ఓటర్లు కానందున తిరస్కరించినట్టు అధికారి తెలిపారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి- హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 21 మంది నామినేషన్లలో ఒక్కటి కూడా తిరస్కరణకు గురికాలేదన్నారు.

జిల్లా పేరు	పోలింగ్ కేంద్రాలు	ఓటర్ల సంఖ్య
మహబూబ్‌నగర్	15	3461
నాగర్‌కర్నూల్	14	1822
వనపర్తి	7	1335
జోగులాంబ గద్వాల్	11	877
నారాయణపేట్	5	664
రంగారెడ్డి	31	9186
వికారాబాద్	18	1890
మేడ్చల్-మల్కాజిగిరి	14	6536
హైదరాబాద్	22	3949
మొత్తం	137	29.720

టీచర్ ఓటర్లు 29,720మంది : ఎన్నికల సంఘం

మహబూబ్‌నగర్-రంగారెడ్డి- హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీకి నియోజకవర్గంలోని ఓటర్ల సంఖ్యను గతేడాది డిసెంబర్ 30న ఎన్నికల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఆ జాబితాలో కొత్తగా ఓటర్ల నమోదు, తొలగించినవారు, ఇతర అంశాల ఆధారంగా తుది జాబితాను శుక్రవారం ఎన్నికల సంఘం ప్రకటించింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 137 పోలింగ్ కేంద్రాల పరిధిలో 29,720 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 15,472, మహిళలు 14,246, ఇతరులు ఇద్దరు ఓటర్లుగా ఉన్నారు. ఆ ఇద్దరు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోనే ఉన్నారు. అత్యధి కంగా రంగారెడ్డి జిల్లాలో 9,186 మంది, అత్యల్పంగా నారాయణపేట్ జిల్లాలో 664 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాల వారీగా టీచర్ ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి.

ఎంసెట్‌లో వెయిటేజీ లేదు

ఇంటర్‌లో 45 శాతం మార్కులొస్తేనే అర్హులు

ఎంసెట్‌తోనే బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలు

- 28న నోటిఫికేషన్ జారీ
- మార్చి 3 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి
- షెడ్యూల్ విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ, బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్ రాతపరీక్షల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను శుక్రవారం ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ కట్టా నర్సింహారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజీ ఈ ఏడాది లేదని అన్నారు. కరోనా నేపథ్యంలో గత మూడేండ్లుగా ఈ నిబంధనను వర్తింపచేయ లేదన్నారు. భవిష్యత్తులో వెయిటేజీ ఉంటుందా? లేదా?అన్నది ప్రభుత్వం నిర్ణయం ఆధారంగా ఉంటుందని వివరించారు. ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో ఇంటర్ మార్కులకు వెయిటేజీ లేదన్నారు. ఇంకోవైపు ఇంటర్ బోర్డుతోపాటు సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఇతర రాష్ట్రాలకు చెందిన బోర్డులకు చెందిన విద్యార్థుల మార్కులను క్రోడీకరించి వెయిటేజీ కలిపి ర్యాంకులు కేటాయించడం కొంత కష్టమని అన్నారు. అందుకే ఈసారి వెయిటేజీ ఇవ్వడం లేదన్నారు. ఎంసెట్‌కు దరఖాస్తు చేయాలంటే కనీస మార్కుల నిబంధన అమల్లో ఉంటుందని చెప్పారు. అంటే ఇంటర్ లేదా తత్సమాన పరీక్షల్లో 45 శాతం మార్కులుంటేనే ఎంసెట్‌కు దరఖాస్తు చేసేందుకు అర్హులని స్పష్టం చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 70 శాతం, ద్వితీయ సంవత్సరం నుంచి వంద శాతం సిలబస్‌తో ఎంసెట్ ప్రశ్నాపత్రాలను రూపొందిస్తామని అన్నారు. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం విజ్ఞప్తి మేరకు ఎంసెట్ ద్వారానే బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలుంటాయని వివరించారు. ఇంటర్ బోర్డు సూచించిన సిలబస్ ప్రకారమే విద్యార్థులు సన్నద్ధం కావాలని కోరారు. ఈనెల 28న ఎంసెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామన్నారు. వచ్చేనెల మూడో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు తుది గడువు ఏప్రిల్ పదో తేదీ వరకు ఉందన్నారు. అదేనెల 12 నుంచి 14వ తేదీ వరకు సమర్పించిన దరఖాస్తుల సవరణకు అవకాశముందని చెప్పారు. ఆలస్య రుసుం రూ.250తో ఏప్రిల్ 15 వరకు, రూ.500తో అదేనెల 20 వరకు, రూ.2,500తో 25 వరకు, రూ.ఐదు వేలతో మే 2వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించేందుకు గడువుందని అన్నారు. ఏప్రిల్ 30 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ఎంసెట్ ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు మే ఏడు నుంచి తొమ్మిది వరకు, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం రాతపరీక్షలు అదేనెల 10,11 తేదీల్లో నిర్వహిస్తామని వివరించారు. ఇంజినీరింగ్ లేదా అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఒకదానికి దరఖాస్తు చేయాలంటే ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు రూ.500, ఇతరులు రూ.900 పరీక్ష ఫీజు చెల్లించాలని కోరారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు రెండింటికీ దరఖాస్తు చేయాలంటే ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు రూ.వెయ్యి, ఇతరులు రూ.1,800 కట్టాలని చెప్పారు. ఎంసెట్ రాతపరీక్షల నిర్వహణ కోసం తెలంగాణలో 16, ఏపీలో ఐదు కలిపి మొత్తం 21 ప్రాంతీయ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 55 పట్టణాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. ఇతర వివరాలకు **https:eamcet. tsche.ac.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, ఎంసెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి, పీజీఈసెట్ కన్వీనర్ బి రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ షెడ్యూల్

నోటిఫికేషన్ జారీ	ఈనెల 28న
దరఖాస్తు స్వీకరణ ప్రారంభం	మార్చి 3 నుంచి
వాటి సమర్పణకు తుది గడువు	ఏప్రిల్ 10
రాతపరీక్షల తేదీలు	
ఇంజినీరింగ్ విభాగం	మే 7 నుంచి 9 వరకు
అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం	మే 10, 11 తేదీల్లో

28న పీజీఈసెట్ నోటిఫికేషన్

రాష్ట్రంలో ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ కట్టా నర్సింహారెడ్డి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 28న పీజీఈసెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామన్నారు. వచ్చేనెల మూడో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు ఏప్రిల్ 30 వరకు గడువుందని చెప్పారు. మే రెండు నుంచి నాలుగో తేదీ వరకు సమర్పించిన దరఖాస్తులను సవరించేందుకు అవకాశముందని అన్నారు. ఆలస్య రుసుం రూ.250 తో మే ఐదు వరకు, రూ.వెయ్యితో పది వరకు, రూ.2,500తో 15 వరకు, రూ.ఐదు వేలతో అదేనెల 24వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించొచ్చని సూచించారు. హైదరాబాద్, వరంగల్‌లోనే మే 29 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు రాతపరీక్షలను నిర్వహిస్తామని చెప్పారు. ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు రూ.600, ఇతరులు రూ.1,100 దరఖాస్తు ఫీజు చెల్లిం చాలని కోరారు. ఇతర వివరాలకు **https:pgecet.tsche.ac.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఈ-కుబేర్‌లో పెండింగ్ బిల్లులను చెల్లించండి

మంత్రి హరీశ్‌రావుకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ-కుబేర్‌లో పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి టి హరీశ్‌రావుకు శుక్రవారం ఆయన లేఖ రాశారు. బడ్జెట్ సమావేశాల్లోనూ ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చానని తెలిపారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులు, కాంట్రాక్టు అధ్యాపకులతోపాటు డిగ్రీ, జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల జీతాలు, గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు, ఉద్యోగులు, ఉపాధ్యా యుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపులు, జీవిత బీమా చెల్లింపులు, సరెండర్ లీవు వేతన చెల్లింపులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్నాయం టూ సంబంధిత వ్యక్తులు, సంఘాల నాయకులు తన దృష్టికి తెచ్చారని వివరించారు. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను పూర్తి చేసి వారి ఖాతాల్లో జమ చేయించాలని కోరారు.

జీబ్రానిక్స్ నుంచి కొత్త స్మార్ట్ ఎల్ఈడీ ప్రొజెక్టర్



చెన్నై : ప్రముఖ ఎలక్ట్రానిక్ గృహోపకరణాల సంస్థ జీబ్రానిక్స్ తమ కంపెనీ నుంచి కొత్త స్మార్ట్ ఎల్ఈడీ ప్రొజెక్టర్‌ను తీసుకొచ్చింది. జీబ్రానిక్స్-పిక్సాప్లే 18ను ఆవిష్కరించింది. ఇంటిలో ఒక థియేటర్ అనుభవాన్ని ఈ కొత్త ప్రొజెక్టర్ కలిగిస్తుంది. ఇందులో శక్తిమంత మైన, చక్కని అనుభవాన్ని ఇచ్చే స్పీకర్లు కూడా ఉన్నాయి. 508 సెంటీమీటర్ల భారీ సైజు కలిగి ఉన్న ఈ ప్రొజెక్టర్ లో పలు స్మార్ట్ ఫీచర్‌లు కూడా ఉన్నాయి. 8జీబీ ఇంటర్నల్ స్టోరేజీతో ఒక పవర్‌ఫుల్ ప్రాసెసర్‌ను అది కలిగి ఉంటుంది. ఆవిష్కరణ కార్యక్రమంలో సహ వ్యవస్థాపకులు, డైరెక్టర్ ప్రదీప్ జోషి పాల్గొని మాట్లాడారు. ఈ ప్రొజెక్టర్ ధర రూ. 21,999గా ఉన్నది. ఫ్లిప్‌కార్టులో అందుబాటులోకి రానున్నది.

బ్రెయిన్ లేదంటూ వేధింపుల వల్లే...

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకు వేధిస్తున్నా వని, ఏమైనా ఉంటే హెచ్ఓడీకి ఫిర్యాదు చేయమంటూ ప్రీతి సైఫ్‌కు మెసేజ్ చేసినట్టు చెప్పారు. ప్రీతి మానసికంగా ఇబ్బంది పడటంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని భావిస్తున్నట్టు తెలిపారు. వేధింపులు, అవమానించడం ర్యాగింగ్ కిందకు వస్తుందని భావించి ర్యాగింగ్ కేసుగా నమోదు చేశామన్నారు. ఈనెల 18న ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో ప్రీతి డ్యూటీ చేస్తుండగా, కేస్‌షీట్ విషయంపై ప్రీతిని వాట్సాప్ గ్రూపులోనే డాక్టర్ సైఫ్ తీవ్రంగా మందలించాడు. వారిద్దరి వాట్సాప్ ఛాటింగ్‌లతోపాటు సైఫ్ స్నేహితులతో చేసిన ఛాటింగ్‌లను కూడా పోలీసులు పరిశీలించారు. వృత్తిలో భాగంగా సబ్జెక్టుపై అవగాహన తీసుకురావడానికే ప్రీతితో మాట్లాడటం జరిగిందే తప్పా వేధించాలని కాదని సైఫ్ చెప్పినట్టు తెలిపారు. సైఫ్ తన స్నేహితులతో చేసిన ఛాటింగ్‌లో మాత్రం ప్రీతి ఎక్కువ చేస్తుందని, ఎవరూ సహకరించొద్దని కోరాడన్నారు. దీన్ని బట్టి ప్రీతిని లక్ష్యంగా చేసుకొని కామెంట్స్ చేసినట్టు అర్థమవుతోందని, దాంతో సున్నితమనస్కు రాలైన ప్రీతి ఆందోళనకు గురై విషయం ఎవరికీ చెప్పుకోలేక ఒత్తిడికి గురైనట్టు తెలిపారు. ప్రీతి ఫిర్యాదు మేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ విషయాన్ని హెచ్ఓడీ డాక్టర్ నాగార్జునరెడ్డికి తెలపగా, హెచ్ఓడీ సైఫ్, ప్రీతితో మంగళవారం వేర్వేరుగా మాట్లాడి మరోమారు ప్రీతిపై ఎలాంటి కామెంట్స్ వాట్సాప్‌లో పెట్టొద్దని, డ్యూటీలు కూడా వేర్వేరుగా చేయాలని ఆదేశించినట్టు చెప్పారు. అదేరోజు మధ్యాహ్నం నుంచి ఎంజీఎంలో ప్రీతి డ్యూటీ చేసింది. బుధ వారం తెల్లవారుజామున 3.00 గంటలకు శైలేష్‌కు ప్రీతి ఫోన్ చేసి సైఫ్‌పై ఫిర్యాదు చేయడం వల్ల తన పట్ల అందరూ వ్యతిరేకతతో వున్నారా అని ఆరా తీసి.. చాలా క్యాజువల్‌గా మాట్లాడిందని, అలాంటిదేమీ లేదని చెప్పానని శైలేష్ చెప్పినట్టు సీపీ వివరించారు. బుధవారం ఉదయం 7.00 గంటల ప్రాంతంలో ప్రీతి ఆత్మాహత్యాయత్నానికి పాల్పడిందని భావిస్తున్నట్టు చెప్పారు. కాగా, ప్రీతి గదిలో మెటజోలెమ్ ఇంజక్షన్, పెంటనిల్ ఇంజెక్షన్ లభించినట్టు చెప్పారు. సక్సీనైల్ కోలిన్ అనే ఇంజక్షన్ లభించిందని ప్యాకెట్ సీల్ తెరవలేదన్నారు. మెడికల్ కాలేజీలో సీనియర్లను జూనియర్లు 'సార్' అని పిలవాలనే కల్చర్ ఉందని, ఇది సర్వసాధారణమేనని విద్యార్థులు, ప్రొఫెసర్లు చెప్పారన్నారు. దీన్ని ర్యాగింగ్ అని అనలేమని, కాని దీనివల్ల సీనియర్లు, జూనియర్ల మధ్య కొంత గ్యాప్ ఉందనిపిస్తుందన్నారు. ఈ కేసులో నిందితుడైన డాక్టర్ సైఫ్‌కు ఎలాంటి రాజకీయ నేపథ్యం, బంధుత్వం లేదన్నారు. అనవసరంగా రాజకీయ దుష్ప్రచారం చేయవద్దని కోరారు. సైఫ్‌ది సాదాసీదా కుటుంబమేనన్నారు. పెంచుకున్న తండ్రి వ్యవసాయ చేసేవాడని, ఆయన చనిపోయినట్టు తెలిపారు. కన్నతండ్రి రైల్వేలో ఫిట్టర్‌గా పనిచేస్తుంటాడని తెలిపారు.

పోలీసుల నిర్లక్ష్యం లేదు.. : ప్రీతి తండ్రి నరేందర్ ఎఎస్సైగా పని చేస్తున్నాడని, ఆయనతో స్వయంగా మాట్లాడానని, విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇప్పిస్తే సమస్య పరిష్కారమవుతుందని భావించాడని సీపీ తెలిపారు. ఎలాంటి లిఖితపూర్వక ఫిర్యాదు చేయలేదన్నారు. ఏసీపీ కిషన్‌కు ఫోన్ చేయగా ఎత్తకపోవడంతో, తనకు తెలిసిన ఎస్ఐ శంకర్ నాయక్‌తో విషయం చెప్పారని, శంకర్‌నాయక్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బందోబస్తులో ఉండటంతో తర్వాత మాట్లాడతానని చెప్పి కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్‌కు సమాచారం అందించాడన్నారు. ప్రీతి టాక్సి కాలజీ రిపోర్టు నిమ్స్ నుంచి వస్తే అన్ని విషయాలు బహిర్గతమవుతాయన్నారు. విలేకరుల సమావేశంలో సెంట్రల్ జోన్ అబ్దుల్ బారీ, వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ పాల్గొన్నారు.

CAUTION NOTICE

To whom so it may concern,

It is hereby informing the general public and authorities that my clients Appam Padmaja, @ Jella Sunita Sahadev W/o A. Venkatesh, R/o Plot No.82, RTC Colony, Chintalakunta Check post, L.B.Nagar, Hyderabad is obtaining passport in her name, that my client having the schooling certificate in the name of Jella Sunita Sahadev, at present she holding her name as Appam Padmaja. The general public are hereby informing having any objections or claims to that effect may approach the below mentioned counsel with in (7) days from the day of this publication.

GOLI VIPLAV REDDY, ADVOCATE
Office: Plot No.247, FCI Colony, Phase-II, Vanasthalipuram, Hyd-70.
Cell : 9848283777, 9618283777

CAUTION NOTICE

Public in general are cautioned not to make any transaction with regard to **1620 Sq.Yds of Plot No. 39-44, Sai Sagar Enclave, Behind Manasarovar Heights, Secunderabad-500009.** Smt. Kanta Singhi & her family members are the absolute owners of these House Plots. It has come to our knowledge that one **K. Charantej & his brother K. Vivektej both sons of K. Ramakrishna** are trying to Sale these plots in the guise of Survey No. 1 property which is under litigation. As they have been trying to trespass, we have filed O.S. No. 37 of 2023 on the file of III Addl Junior Civil Judge, M.M.District, at Kukatpally and the Hon'ble Court granted Ad-Interim injunction against parties in the suit and an **FIR No. 103/2023 is booked on K. Charantej U/s 447 & 427 on 09-02-2023.**

If any person's enters in any transactions with regard to above said property, the same will not bind on us and will not get any right over the property.

DEVENDER KUMAR JAIN
(Advocate)
Flat No.G -1, Ahalya Apartments, Bowenpally, Secunderbad- 11.

Apollo Micro Systems Limited

Registered Office: Plot No 128/A, Road No. 12, BEL Road,IDA Mallapur, Uppal Mandal, Hyderabad-500076, Rangareddy, Telangana, India; **Phone:** +91-40-27167000;
Corporate Identity Number:L72200TG1997PLC026556
Email: cs@apollo-micro.com; **Website:** https://apollo-micro.com;

పోస్టల్ బ్యాలెట్ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ప్రకటన

ఇందుమూలంగా పోస్టల్ బ్యాలట్ ప్రకటన ఇవ్వడమేమనగా సమయానుసారంగా సవరించినట్లుగా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 **("సెబీ ఎల్ఓడిఆర్, 2015")** యొక్క రెగ్యులేషన్స్ 44 మరియు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియాచే జారీచేసిన జనరల్ మీటింగ్ ("ఎస్ఎస్-2")పై సెక్రటరియల్ స్టాండర్డ్, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ **("ఎంసిఏ")** (ఇకమీదట ఉమ్మడిగా **"ఎంసిఏ సర్క్యులర్స్‌"**గా పేర్కొనబడును)చే జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెం.14/2020 తేది.8 ఏప్రిల్, 2020, 17/2020 తేది.13 ఏప్రిల్, 2020, 22/2020 తేది.15 జూన్, 2020, 33/2020 తేది.28 సెప్టెంబర్, 2020, 39/2020 తేది.31 డిసెంబర్, 2020, 10/2021 తేది.23 జూన్, 2021 మరియు 20/2021 తేది.08 డిసెంబర్, 2021 మరియు 11/2022, 28, డిసెంబర్, 2022

(వీటన్నింటిని కలుపుకొని ఎంసిఏ సర్క్యులర్స్‌గా రిఫర్ చేసుకోవాలి) కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20 మరియు రూల్ 22తో చదవగల కంపెనీల చట్టం, 2013 ("అక్ట్") యొక్క సెక్షన్స్ 108 మరియు 110 అనుసరించి అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ **("ద కంపెనీ/ఏఎంఎస్")** యొక్క సభ్యులకు తెలియజేయునది ఏమనగా ఎలక్ట్రానిక్ విధానం ('రిమోట్ ఇ-ఓటింగ్') ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఆమోదించబడు ప్రతిపాదిత తీర్మానాల్లో కల్పించిన మరింత స్పష్టంగా విషయంల్లో సభ్యుల యొక్క ఆమోదాన్ని కంపెనీ కోరుతున్నారు.

సభ్యులకు తెలియజేయునది ఏమనగా:

1) దీనికి సంబంధించిన నోటీసు https://apollo-micro.com/wp-content/uploads/2023/02/NOTICE-OF-POSTAL-BALLOT.pdf వద్ద అందుబాటులో ఉంటుంది.
2) సదరు నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.apollo-micro.com లో ఇన్వెస్టర్ల సెక్షన్‌లో మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: www.bseindia.com మరియు www.nseindia.com మరియు సిడిఎస్ఎల్: www.evotingindia.com పై లభించును.
3) శుక్రవారం, 10,ఫిబ్రవరి,2023 తేదీన ("కటాఫ్ తేది") ("అర్హతగల సభ్యులు")నాటికి కంపెనీ యొక్క సభ్యులు రిజిస్టర్‌లో పేర్లు కన్పిస్తున్న సభ్యులకు మరియు కంపెనీస్ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్-బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్‌టిఏ) లేదా వారి సంబంధిత డిపాజిటరీతో ఎలక్ట్రానిక్‌రూపంలో పత్రాలను స్వీకరణకు వారి ఇమెయిల్ ఐడిలు ఇదివరకే నమోదుచేసిన మరియు సభ్యులకు పోస్టల్ బ్యాలెట్ నోటీసు పంపబడును. కటాఫ్ తేది నాటికి సభ్యుడు కాని ఎవరైనా వ్యక్తికి సమాచారం నిమిత్తం దీనిని పోస్టల్ బ్యాలెట్ నోటీసుగా పరిగణించాలి.
4) సభ్యులకు ఇమెయిల్ ద్వారా నోటీసును పంపించుట 24, ఫిబ్రవరి,2023 తేదీన కంపెనీ పూర్తి చేసింది.
5) సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని కల్పించుటకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ("సిడిఎస్ఎల్") నియమించారు.
6) దిగువ పేర్కొన్న కాలపరిమితిలో ఇ-ఓటింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం:	సోమవారం, ఫిబ్రవరి, 27,2023 ఉదయం గం.9-00
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు:	మంగళవారం, మార్చి, 28, 2023 సాయంత్రం గం.5-00

7) ఇ-ఓటింగ్ మాడ్యుల్ సిడిఎస్ఎల్ ద్వారా నిలిపివేయబడుతుంది.
8) న్యాయమైన మరియు పారదర్శక విధానంలో రిమోట్ ఇ-ఓటింగ్ ప్రాసెస్ స్క్రూటినైజర్‌గా పర్యవేక్షించుటకు శ్రీ.దాట్ల వెంకటేష్ (మెంబర్‌షిప్ నెం.ఎఫ్‌సిఎస్ 12178, సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్ నెం.14074), ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ వారిని బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నియమించారు.
9) ఎలక్ట్రానిక్ విధానంచే ఓటింగ్‌కు వసతికి సంబంధిత అన్ని సాధకబాధకల విషయంలో శ్రీ.రాకేష్ దాల్వీ, సీనియర్ మేనేజర్ (సిడిఎస్ఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఏ వింగ్, 25వ అంతస్తు, మరథాన్ ఫ్యూచరెక్స్, మాఫత్‌లాల్ మిల్ కాంపౌండ్, ఎన్ ఎం జోషి మార్గ్, లోయర్ ప్యారెల్ (ఈస్ట్), ముంబయి-400013కు వంపాలి లేదా helpdesk.evoting @cdslindia.com కు ఇమెయిల్ పంపండి లేదా 022-23058542/43పై కాల్ చేయండి.
10) స్క్రూటినైజర్స్ రిపోర్టుతోసహా ప్రకటించిన ఫలితాలు రిమోట్ ఇ-ఓటింగ్ ప్రాసెస్ ముగింపు యొక్క రెండు పనిరోజుల్లో అనగా 30, మార్చి,2023 తేదీన లేదా అంతకంటే ముందుగా ప్రకటించబడును మరియు అవి కంపెనీ వెబ్‌సైట్:www.apollo-micro.com మరియు సిడిఎస్ఎల్ యొక్క ఇ-ఓటింగ్ వెబ్‌సైట్: www.evotingindia.com మరియు బిఎస్ఇ లిమిటెడ్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com)కు ఏకకాలంలో తెలియజేయబడును.
11) సర్క్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/ఎంఐఆర్ఎస్‌డి/ఎంఐఆర్ఎస్‌డి-ఆర్‌టిఏఎంబి/పి/సిఐఆర్/2021/665, తేది.3 నవంబర్, 2021 ఆధారంగా సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా వారు భౌతిక విధానంలో వాటాలను కలిగియున్న సభ్యులు ఇదివరకే కంపెనీ/ఆర్‌టిఏతో చిరునామా, మొబైల్ నెంబరు, ఇ-మెయిల్ అడ్రస్, బ్యాంక్ ఖాతా వివరాలు మరియు నామినేషన్ వివరాలతో కూడిన పాన్, కెవైసి వివరాలను అప్‌డేట్ చేసుకోవాలి. సభ్యులువారి వారి వివరాలను అప్‌డేట్ చేసుకోవాలి.
12) సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా వారి యొక్క సంప్రదించాల్సిన వివరాలు (పోస్టల్ చిరునామా, ఇ-మెయిల్ ఐడి మరియు మొబైల్ నెంబర్) మరియు బ్యాంక్ వివరాలు (అకౌంట్ నెంబర్ మరియు ఐఎఫ్ఎస్‌సి) సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (డిపి)వద్ద (ఒకవేళ వాటాలు ఎలక్ట్రానిక్ మాధ్యమంలో ఉన్నట్టయితే) లేదా ఆర్‌టిఏ/కంపెనీ వద్ద (ఒకవేళ వాటాలు భౌతిక మోడ్‌లో ఉన్నట్టయితే) అప్డేట్ చేసుకోవాలి. సభ్యులంతా కంపెనీ నుంచి సమయానుకూలంగా సమాచారం పొందాలి మరియు ఇ-పేమెంట్ యొక్క డివిడెండ్లను ఎలాంటి జాప్యం లేకుండా పొందవచ్చును.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For Apollo Micro Systems Limited
సం/-
(విట్ల చైతన్య శివశంకర్)
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24-02-2023

జెటటెక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.31, టి.ఐ.ఇ. బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ. 500037
సిఐఎన్: U29100TG1993PTC016336
టెలి నం.040-23721000; ఫ్యాక్స్ నం: 040-23720305
Email: accounts@zetatekindia.com
ఫారం నం. సిఏఏ-2
(కంపెనీస్ (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ & అమాల్గమేషన్స్) రూల్స్, 2016 యొక్క రూల్ 6&7 మరియు కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 230(3) అనుసరించి.
కంపెనీ దరఖాస్తు నం. సి.ఏ.(సిఏఏ) నం.4/230/హెచ్‌డిబి/2023
జెటటెక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ-1), మోషన్ డైనమిక్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ-2) మరియు జెటటెక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరీ కంపెనీ) మరియు వారి సదరు వాటాదారులు మరియు రుణదాతలు యొక్క అమాల్గమేషన్ యొక్క స్కీమ్ విషయంలో సెక్యూర్డ్ & అన్‌సెక్యూర్డ్ రుణదాతల సమావేశం యొక్క నోటీసు యొక్క ప్రకటన.

ఇందుమూలంగా కంపెనీ దరఖాస్తు నం. సి.ఏ. (సిఏఏ) నం.4/230/హెచ్‌డిబి/2023 ప్రకారం, గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క హైదరాబాద్ బెంచ్ వారి తేది: 16 ఫిబ్రవరి, 2023 నాటి ఆదేశం ద్వారా, జెటటెక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ-1), మోషన్ డైనమిక్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ-2) మరియు జెటటెక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరీ కంపెనీ) మరియు వారి సదరు వాటాదారులు & రుణదాతల మధ్య చేయబడిన ప్రతిపాదిత స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్, మార్పులుచేర్పులతో లేదా లేకుండానే ఆమోదించుటలో మరియు పరిగణించుట నిమిత్తం నిర్వహించవలసిందిగా సమాచారం ఇవ్వబడుచున్నది.

సదరు ఆదేశం అనుసరించి, జెటటెక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్& అన్‌సెక్యూర్డ్ రుణదాతల ఏదైతే సమయం& ప్రదేశం వద్ద మంగళవారం, 28 మార్చి, 2023న మ॥ 1.00గం.లకు ప్లాట్ నం.31, టి.ఐ.ఇ., బాలానగర్, హైదరాబాద్-500037, తెలంగాణ వద్ద జెటటెక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ & అన్‌సెక్యూర్డ్ రుణదాతల సమావేశం నిర్వహించబడునని ఆదేశించబడినది. ఈ నోటీసులో పేర్కొన్నట్టుగా ఎంక్లోజర్‌తోసహా కంపెనీల (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ & అమాల్గమేషన్స్) రూల్స్, 2016తో చదువబడే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్లు 102, 230 మరియు 232 క్రింద స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ & ఎక్స్‌ప్లెనేటరీ స్టేట్మెంట్ యొక్క కాపీలు మరియు కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఉచితంగా పొందవచ్చును. సమావేశంలో హాజరగుటకు మరియు ఓటువేయుటకు మరియు స్వయంగా లేదా ప్రాక్సీ ద్వారా లేదా అధీకృత ప్రతినిధి ద్వారా ఓటువేయవచ్చును, ప్రాక్సీలందరు నిర్ణీత ఫారంలో మరియు అధీకృత ప్రతినిధి లేఖను సమావేశానికి 48 గం.లముందుగా ఆలస్యం కాకుండా కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద డిపాజిట్‌చేయవలెను. ప్రాక్సీ ఫారాలు కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద పొందవచ్చును.

సదరు సమావేశానికి మిస్ శర్వాని దేసిరాజు, అడ్వకేట్‌ను చైర్‌పర్సన్‌గా మరియు మిస్ ఖుష్బూ మిమానీ, సిసిఎస స్క్రూటినైజర్‌గా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారు నియమించారు. పై పేర్కొన్న స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్, సమావేశంలో ఒకవేళ ఆమోదించబడిన, అది ట్రిబ్యునల్ యొక్క తగినట్లు ఆమోదం ప్రాతిపదికన ఉంటుంది.

తేది: 24 ఫిబ్రవరి, 2023
సం/- మిస్ శర్వాని
అడ్వకేట్
సమావేశానికి నియమించబడిన చైర్‌పర్సన్

మోషన్ డైనమిక్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: ఇ.నం.60-78/పార్ట్ (వెస్ట్), ప్లాట్ నం.127/పార్ట్, సర్వే నం.:150, ఐడిపి గాంధీ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500055, తెలంగాణ.
సిఐఎన్: యు32309టిజి2003పిటిసి058750
టెలి నం.040-23721000; ఫ్యాక్స్ నం: 040-23720305
accounts@zetatekindia.com
ఫారం నం. సిఎఎ-2
(కంపెనీస్ (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ & అమాల్గమేషన్స్) రూల్స్, 2016 యొక్క రూల్ 6&7 మరియు కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 230(3) అనుసరించి.
కంపెనీ దరఖాస్తు నం. సి.ఏ.(సిఏఏ) నం.4/230/హెచ్‌డిబి/2023
జెటటెక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ-1), మోషన్ డైనమిక్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ-2) మరియు జెటటెక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరీ కంపెనీ) మరియు వారి సదరు వాటాదారులు మరియు రుణదాతలు యొక్క అమాల్గమేషన్ యొక్క స్కీమ్ విషయంలో సెక్యూర్డ్ & అన్‌సెక్యూర్డ్ రుణదాతల సమావేశం యొక్క నోటీసు యొక్క ప్రకటన.

ఇందుమూలంగా కంపెనీ దరఖాస్తు నం. సి.ఏ. (సిఏఏ) నం.4/230/హెచ్‌డిబి/2023 ప్రకారం, గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క హైదరాబాద్ బెంచ్ వారి తేది: 16 ఫిబ్రవరి, 2023 నాటి ఆదేశం ద్వారా, జెటటెక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ-1), మోషన్ డైనమిక్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ-2) మరియు జెటటెక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరీ కంపెనీ) మరియు వారి సదరు వాటాదారులు & రుణదాతల మధ్య చేయబడిన ప్రతిపాదిత స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్, మార్పులుచేర్పులతో లేదా లేకుండానే ఆమోదించుటలో మరియు పరిగణించుట నిమిత్తం సమాచారంగా మోషన్ డైనమిక్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ-2) యొక్క సెక్యూర్డ్ & అన్‌సెక్యూర్డ్ రుణదాతల సమావేశం నిర్వహించవలసిందిగా ఆదేశించారు.

సదరు ఆదేశం అనుసరించి, మోషన్ డైనమిక్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్& అన్‌సెక్యూర్డ్ రుణదాతల ఏదైతే సమయం & ప్రదేశం వద్ద మంగళవారం, 28 మార్చి, 2023న మ॥ 12.00గం.లకు ప్లాట్ నం.31, టి.ఐ.ఇ., బాలానగర్, హైదరాబాద్-500037, తెలంగాణ వద్ద మోషన్ డైనమిక్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ & అన్‌సెక్యూర్డ్ రుణదాతల సమావేశం నిర్వహించబడునని ఆదేశించబడినది. ఈ నోటీసులో పేర్కొన్నట్టుగా ఎంక్లోజర్‌తోసహా కంపెనీల (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్& అమాల్గమేషన్స్) రూల్స్, 2016తో చదువబడే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్లు 102, 230 మరియు 232 క్రింద స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ & ఎక్స్‌ప్లెనేటరీ స్టేట్మెంట్ యొక్క కాపీలు మరియు కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఉచితంగా పొందవచ్చును. సమావేశంలో హాజరగుటకు మరియు ఓటువేయుటకు మరియు స్వయంగా లేదా ప్రాక్సీ ద్వారా లేదా అధీకృత ప్రతినిధి ద్వారా ఓటువేయవచ్చును, ప్రాక్సీలందరు నిర్ణీత ఫారంలో మరియు అధీకృత ప్రతినిధి లేఖను సమావేశానికి 48 గం.లముందుగా ఆలస్యం కాకుండా కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద డిపాజిట్‌చేయవలెను. ప్రాక్సీ ఫారాలు కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద పొందవచ్చును.

సదరు సమావేశానికి మిస్ చింత మృదుల, అడ్వకేట్‌ను చైర్‌పర్సన్‌గా మరియు మిస్ రిషిక కుమార్, అడ్వకేట్ స్క్రూటినైజర్‌గా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారు నియమించారు. పై పేర్కొన్న స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్, సమావేశంలో ఒకవేళ ఆమోదించబడిన, అది ట్రిబ్యునల్ యొక్క తగినట్లు ఆమోదం ప్రాతిపదికన ఉంటుంది.

తేది: 24 ఫిబ్రవరి, 2023
సం/- మిస్ చింత మృదుల, అడ్వకేట్
సమావేశానికి నియమించబడిన చైర్‌పర్సన్

జెటటెక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.31, టి.ఐ.ఇ. బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ. 500037
సిఐఎన్: U29119TG1990PTC011812
టెలి నం.040-23721000; ఫ్యాక్స్ నం: 040-23720305
Email: accounts@zetatekindia.com
ఫారం నం. సిఏఏ-2
(కంపెనీస్ (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ & అమాల్గమేషన్స్) రూల్స్, 2016 యొక్క రూల్ 6&7 ...

[illegible]

సదరు సమావేశానికి శ్రీ జె. రఘు, అడ్వకేట్‌ను చైర్‌పర్సన్‌గా మరియు మిస్ దేవంగి కరియా, పిసిఎస్ స్క్రూటినైజర్‌గా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారు నియమించారు. పై పేర్కొన్న స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్, సమావేశంలో ఒకవేళ ఆమోదించబడిన, అది ట్రిబ్యునల్ యొక్క తగినట్లు ఆమోదం ప్రాతిపదికన ఉంటుంది.

తేది: 24 ఫిబ్రవరి, 2023
జె. రఘు, అడ్వకేట్
సమావేశానికి నియమించబడిన చైర్‌పర్సన్

నవతెలంగాణ ప్రింటింగ్ ప్రెస్ ఉద్యోగి నగేష్‌కు పితృవియోగం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ ప్రింటింగ్ ప్రెస్ ఉద్యోగి పొన్న నగేష్ తండ్రి పొన్న లక్ష్మయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. ఆయన మృతికి నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్, ఎడిటర్ సుధా భాస్కర్ సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగం పల్లిలో లక్ష్మయ్య భౌతికకాయాన్ని నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ కె.ఆనందాచారి, జనరల్ మేనేజర్లు పి.నరేందర్‌రెడ్డి, రఘు, ఆర్.వాసు, మేనేజర్లు వీరయ్య, రేణుక, ఉపేందర్‌రెడ్డి, గురుదీప్ సందర్శించి నివాళులర్పించారు. ఆయన అంత్యక్రియలు నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని చెరువు అన్నారం గ్రామంలో శనివారం జరగనున్నాయి. లక్ష్మయ్య మృతికి హైదరాబాద్ జిందాబాద్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది.

ఉబర్‌లో ఎలక్ట్రిక్ టాక్సీలకు ప్రాధాన్యత ఇవ్వండి

- రెడ్కో చైర్మెన్ సతీష్‌రెడ్డి విజ్ఞప్తి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉబర్‌లో ఎలక్ట్రిక్ టాక్సీలకు ప్రాధాన్యత కల్పించాలని రెడ్కో చైర్మెన్ సతీష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఈమేరకు ఉబర్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆపరేషన్ లీడర్ రాందాస్ ప్రకాశంతో ఆయన సమావేశమయ్యారు. ఉబర్‌లో ఈవీ ఆప్షన్ ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో టాక్సీ రంగంలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని పెంచేలా రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ కృషి చేస్తున్నదని చెప్పారు. ఉబర్ టాక్సీల్లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచే అంశంపై వారితో చర్చించారు. ప్రస్తుతం ఉబర్ మొబైల్ అప్లికేషన్ ఓపెన్ చేసినప్పుడు బైక్ తోపాటు, వివిధ రకాల వాహనాలు కనిపిస్తాయన్నారు.

దూదిమెట్ల బాలరాజుతో ఉన్ని అభివృద్ధి చైర్మెన్ భేటీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంస్థ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌తో జాతీయ ఉన్ని అభివృద్ధి బోర్డు చైర్మెన్ గోర్ధన్ రైఖా భేటీ అయ్యారు. రాష్ట్రంలో గొర్రెల పెంపకందారుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని ఆయన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉన్ని అభివృద్ధికి తీసుకున్న చర్యలను రైఖా వివరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని గొర్రెకాపరుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గొర్రెల అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటివరకు ఐదువేల కోట్లు ఖర్చు చేసి 3.93 లక్షల లబ్దిదారులకు 75 శాతం సబ్సిడీపై 82.64 లక్షల గొర్రెలను పంపిణీ చేసినట్టు తెలిపారు.

ఇంకా రూ. 6,083 కోట్లతో రెండవ దశలో మిగిలిన మూడున్నర లక్షల మంది లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తామన్నారు. గొర్రెలతో పాటు మందులు, దాణా, బీమా సౌకర్యం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ఫెడరేషన్ ఎండీ డాక్టర్ రాంచందర్ మాట్లాడుతూ 1962 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా దేశంలోనే మొట్టమొదటిసారిగా సంచార పశువైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



'రూహే' సరికొత్త ఉత్పత్తులు

పది సంవత్సరాల వారంటీ

హైదరాబాద్ : 'రూహే' నుంచి పలు సరికొత్త ఉత్పత్తులు వచ్చాయి. పీవీడీ కోటెడ్ షవర్ డ్రైన్ ఛానెల్స్.. ఎల్లో గోల్డ్, యాంటిక్ కాపర్ వంటి వైవిధ్యభరితమైన గాఢమైన రంగుల్లో లభిస్తున్నాయి. అలాగే, స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారైన హ్యాండ్‌మేడ్ కిచెన్ సింక్‌లు పలు కాన్ఫిగరేషన్‌లలో అందుబాటులో ఉన్నాయి. స్వచ్ఛమైన ఇత్తడితో రూపొందించిన కిచెన్ సింగ్ మిక్సర్ విత్ ఫ్లెక్సిబుల్ బ్లాక్ స్పౌట్ లు లభిస్తున్నాయి. ఈ వస్తువు తీవ్ర నీటి ఉష్ణోగ్రతలను తట్టుకోగలదు. కాక్రోచ్ ట్రాప్ ఫ్లోర్ డ్రైన్‌లు స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు కాబడి అనేక సైజుల్లో అందు బాటులో ఉన్నాయి. పై నాలుగు ఉత్పత్తులు పది సంవత్సరాల వారంటీని కలిగి ఉంటాయి.

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

Ground & 1st Floor, Door No. 31-31-21, Sri Sai Baba Street, Narayana Bhavan, Dabagardens, Visakhapatnam-530020

Case No. O.A. 438 / 2021

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Union Bank of India, Guntur Main Branch, Guntur - 522001
VS
M/s. Abburi Infratech
TO,
Def 1 : M/s. Abburi Infratech, Prop : Sri Abburi Hanumaiah, S/o. Sri Chinna Venkata Subbaiah, D.No. 9/169, Kamathinenivari Palem Village, Narasaraopet District - 522611
Def 2 : Sri Abburi Hanumaiah, S/o. Sri Chinna Venkata Subbaiah, R/o. Flat No. 301, Seetha Anisha Residency, Mehadipatnam, Hyderabad - 500028
Def 3 : Sri Abburi Siva Prasad, S/o. Sri A. Hanumaiah, Flat No. F-3B, Friendly Residency, Vikas Nagar, 1st Lane, Guntur - 522006
Def 4 : Sri Abburi Suresh Babu, S/o. Sri Abburi Hanumaiah, R/o. Flat No. 301, Seetha Anisha Residency, Mehadipatnam, Hyderabad - 500028

PAPER PUBLICATION

Whereas, OA 438/2021 was listed before Hon'ble presiding Officer / Registrar on 08/03/2023

Whereas this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said application under section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 82,58,302/-** (application along with copies of documents etc annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, the defendants are directed as under :-

(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets, and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer / Registrar on 08/03/2023 at 10.30 A.M.**

failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this date : 23/02/2023

Signature of the Officer
Authorised to issue Summons

यूनियन बैंक Union Bank of India

ఫ్రెష్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచి, హైదరాబాద్, 3వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500095.
Tel No: 040-24683303, 24683305, 24683310, 24683315, 24683316

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్ కు తాకట్టు/చార్జిచేయబడినవి, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు& హామీదారుల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాయొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయ స్వాధీనంచేసుకున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు & హామీదారుల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దాని క్రింద పేర్కొన్నట్లు బకాయిల రికవరీ కొరకు వాటిని "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" పద్ధతిన విక్రయించబడుతుంది.

రిజర్వు ధర, ధరావత్తు డిపాజిట్ మరియు బిడ్ పెంపుదల మొత్తాలు కూడా ఇందు దిగువ పేర్కొనబడినవి:

రుణగ్రహీత, సహ-అభ్యర్థి మరియు హామీదారు పేరు& చిరునామా: మెసర్స్ సాయినాథ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, లిక్విడేటర్ ద్వారా ప్రతినిధి: శ్రీ కృష్ణ మోహన్ గొల్లమూడి, 1-8-506/ఎ/బి/4, సాయి సాగర్ హైట్స్, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్-500016. శ్రీ కె.ఆర్.వి.ఉద్యోగచరన్ రావు తండ్రి కె. ప్రేమ్ సాగర్ రావు, ఇ.నం. 1-8-505, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్-500016. శ్రీ కె.ఆర్.వి.ఉద్యాచరణ్ రావు తండ్రి కె. ప్రేమ్ సాగర్ రావు, ఇ.నం. 1-8-505, ప్రకాష్ నగర్, రజాక్ గఢ్ వెనుక, బేగంపేట్, సికింద్రాబాద్-500016. శ్రీ ఎస్. సత్యనారాయణ రావు తండ్రి శ్రీ రాజేశ్వర్ రావు, ఇ.నం.1-8-505/8, ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుక, బేగంపేట్, సికింద్రాబాద్-16. మిస్ కె. సురేఖ, భర్త శ్రీ ప్రేమ్ సాగర్ రావు, ఇ.నం.1-8-505/8, ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుక, బేగంపేట్, సికింద్రాబాద్-16. శ్రీ ఎస్. రామ్ మోహన్, తండ్రి ఎస్?. శంకరయ్య, ఇ.నం.1-8-505/11/3, ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుక, బేగంపేట్, సికింద్రాబాద్-16. శ్రీ కె. వెంకట రామారావు, తండ్రి శ్రీ కె. గోపాల్ రావు, ఇ.నం.1-8-505/10/1, ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుక, బేగంపేట్, సికింద్రాబాద్-16. మిస్ ఇ. సుప్రజా,భర్త భర్త ఇ. వివేకానంద, ఇ.నం.1-8-505/10/3, ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుక, బేగంపేట్, సికింద్రాబాద్-16. మిస్ ఎం. పద్మజా, భర్త ఎం. సుధీర్ రావు, ఇ.నం.1-8-505/7, ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుక, బేగంపేట్, సికింద్రాబాద్-16. శ్రీ సిహెచ్. మహేందర్‌రావు, తండ్రి సిహెచ్. ముకుంద్ రావు, ఇ.నం.1-8-505/4, ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుక, బేగంపేట్, సికింద్రాబాద్-16. మిస్ కె. రోజా రమణి, భర్త శ్రీ కె. సత్యపాల్ రావు, ఇ.నం.1-8-505/1, ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుక, బేగంపేట్, సికింద్రాబాద్-16. శ్రీ ప్రేమ్‌సాగర్ రావు, తండ్రి శ్రీ కె. రఘుపతి రావు, ఇ.నం.1-8-505, ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుక, బేగంపేట్, సికింద్రాబాద్-16. లిక్విడేటర్- శ్రీ కృష్ణ మోహన్ గొల్లమూడి, ఎఫ్ఎఫ్-26, రాఘవరత్న టవర్స్, చిరాగ్ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500001.

ఏదైతే స్థిరాస్తి విక్రయించుట ద్వారా రికవరీ కొరకు సెక్యూర్డ్ డెట్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-వేలం బ్యాంకు)కు బకాయిగా 31.12.2022 నాటికి **రూ.34,41,09,125.64** పై.లు (ముప్పై నాలుగు కోట్ల నలభై ఒక లక్షల తొమ్మిది వేల నూటా ఇరువై ఐదు మరియు అరవై నాలుగు పైసలు మాత్రమే) ప్లస్ తదుపరి వడ్డీ, ఖర్చులు& చార్జీలు.

విక్రయించబడు స్థిరాస్తి వివరణ

ఎ. ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుకవైపు, బేగంపేట్, సికింద్రాబాద్, తెలంగాణ వద్దగల 555చ.అ.ల నిర్మాణ ఏరియాతో కలిగి 388చ.గ.లు లేదా 324.36చ.మీ.ల విస్తీర్ణం, శ్రీ కె. వెంకట రామా రావుకు చెందిన నివాసిత భవనము నం.1-8-505/10/1 మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: కె. సత్యపాలు రావుకు చెందిన ఇ.నం.1-8-505/10, దక్షిణం: ఎస్.సుందర్ రావుకు చెందిన ఇ.నం.1-8-505/10/2, తూర్పు: రోడ్డు, పడమర: పొరుగువారి ఆస్తి.
(సేలు డీడు నం.2062/2003 తేది: 24.12.2013లో సూచించినట్లు ఆస్తి వివరణ)

రిజర్వు ధర: రూ.3,54,00,000/- ధరావత్తు: రూ.35,40,000/- బిడ్ పెంపుదల: రూ.5,00,000/-

బి. ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుకవైపు, బేగంపేట్, సికింద్రాబాద్, తెలంగాణ వద్దగల 1100చ.అ.ల నిర్మాణ ఏరియాతో కలిగి 226చ.గ.లు లేదా 188.93చ.మీ.ల విస్తీర్ణం, శ్రీమతి ఇ. సుప్రజాకు చెందిన నివాసిత భవనము నం.1-8-505/10/3 మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: ఎస్. సురేందర్ రావుకు చెందిన ఇ.నం.1-8-505/10/2, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: రోడ్డు, పడమర: పొరుగువారి ఆస్తి.
(సేలు డీడు నం.323/2004 తేది: 26.02.2004లో సూచించినట్లు ఆస్తి వివరణ)

రిజర్వు ధర: రూ.1,93,00,000/- ధరావత్తు: రూ.19,30,000/- బిడ్ పెంపుదల: రూ.5,00,000/-

సి. ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుకవైపు, బేగంపేట్, సికింద్రాబాద్, తెలంగాణ వద్దగల 887చ.అ.ల నిర్మాణ ఏరియాతో కలిగి 454చ.గ.ల విస్తీర్ణం, శ్రీ ఎస్. సత్యనారాయణ రావుకు చెందిన నివాసిత భవనము నం.1-8-505/8 మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ స్థలము, దక్షిణం: ఎం. పద్మజాకు చెందిన ఇ.నం.1-8-505/7, తూర్పు: వి. స్వర్ణకు చెందిన ఇ.నం.1-8-505/6, పడమర: రోడ్డు.
(సేలు డీడు నం.323/2004 తేది: 26.02.2004లో సూచించినట్లు ఆస్తి వివరణ)

రిజర్వు ధర: రూ.4,08,00,000/- ధరావత్తు: రూ.40,80,000/- బిడ్ పెంపుదల: రూ.5,00,000/-

డి. ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుకవైపు, బేగంపేట్, సికింద్రాబాద్, తెలంగాణ వద్దగల 685చ.అ.ల నిర్మాణ ఏరియాతో కలిగి 360.50చ.గ.ల విస్తీర్ణం, శ్రీమతి ఎం. పద్మజాకు చెందిన నివాసిత భవనము నం.1-8-505/7 మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: ఎస్. సత్యనారాయణ రావుకు చెందిన ఇ.నం.1-8-505/8, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఆర్.వి.సాగర్ రావుకు చెందిన ఆస్తి, పడమర: రోడ్డు.
(సేలు డీడు నం.2061/2003 తేది: 24.12.2003లో సూచించినట్లు ఆస్తి వివరణ)

రిజర్వు ధర: రూ.3,34,00,000/- ధరావత్తు: రూ.33,40,000/- బిడ్ పెంపుదల: రూ.5,00,000/-

ఇ. ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుకవైపు, బేగంపేట్, సికింద్రాబాద్, తెలంగాణ వద్దగల 921.80చ.అ.ల నిర్మాణ ఏరియాతో కలిగి 283చ.గ.ల విస్తీర్ణం, శ్రీ ఎస్. రామ మోహనుకు చెందిన నివాసిత భవనము నం.1-8-505/3 మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: ప్రదీప్‌కు చెందిన ఇ.నం.1-8-505/11/2, పడమర: పొరుగువారి ఆస్తి.
(సేలు డీడు నం.2060/2003 తేది: 24.12.2003లో సూచించినట్లు ఆస్తి వివరణ)

రిజర్వు ధర: రూ.2,65,00,000/- ధరావత్తు: రూ.26,50,000/- బిడ్ పెంపుదల: రూ.5,00,000/-

ఎఫ్: ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుకవైపు, బేగంపేట్, సికింద్రాబాద్, తెలంగాణ వద్దగల 1323.00చ.అ.ల నిర్మాణ ఏరియాతో కలిగి 319చ.గ.ల విస్తీర్ణం, శ్రీ సిహెచ్. మహేందర్ రావుకు చెందిన నివాసిత భవనము నం.1-8-505/4 మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ స్థలము, దక్షిణం: ఖాళీ స్థలము & రోడ్డు, తూర్పు: శ్రీమతి ఎమ్. రుక్మిణీకు చెందిన ఇ.నం.1-8-505/2, పడమర: శ్రీమతి వి. స్వర్ణకు చెందిన ఇ.నం.1-8-505/6.
(సేలు డీడు నం.2063/2003 తేది: 24.12.2003లో సూచించినట్లు ఆస్తి వివరణ)

రిజర్వు ధర: రూ.2,51,00,000/- ధరావత్తు: రూ.25,10,000/- బిడ్ పెంపుదల: రూ.5,00,000/-

జి.. ప్రకాశ్ నగర్, రాజాక్ గఢ్ వెనుకవైపు, బేగంపేట్, సికింద్రాబాద్, తెలంగాణ వద్దగల 1432.00చ.అ.ల నిర్మాణ ఏరియాతో కలిగి 395.55చ.గ.ల విస్తీర్ణం, శ్రీమతి కె. రోజ రమణికు చెందిన నివాసిత భవనము నం.1-8-505/10 మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ స్థలము, దక్షిణం: ఇ.నం.1-8-505/10, తూర్పు: రోడ్డు, పడమర: ఇ.నం.1-8-505/ఏ.
(సేలు డీడు నం.443/2006 తేది: 23.02.2006లో సూచించినట్లు ఆస్తి వివరణ)

రిజర్వు ధర: రూ.4,02,00,000/- ధరావత్తు: రూ.40,20,000/- బిడ్ పెంపుదల: రూ.5,00,000/-

ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది ఇ-వేలం ప్రారంభంన లేదా ముందుగా

రిజిస్ట్రేషన్, లాగిన్& బిడ్డింగ్ రూల్స్ దిగువ సైట్లను దర్శించండి:
రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సందేహాల కొరకు ఇమెయిల్ : ibapiop@mstcecommerce.com చేయండి.
ధరావత్తు చెల్లింపులు/రిఫండ్‌కు సంబంధించిన సందేహాల కొరకు ఇమెయిల్:ibapifin@mstcecommerce.com చేయండి.
రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు దర్శించండి:https://www.mstcecommerce.com/auction-home/ibapi/index.jsp మరియు క్లిక్ చేయండి "బయర్ గైడ్ ఫర్ లాగిన్& రిజిస్ట్రేషన్".

ఇ-వేలం తేది& సమయం: 13.03.2023న మ॥ 1.00గం.లు నుండి సా.5.00గం.లు
(10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో) ఇ-వేలం వెబ్‌సైట్-www.mstcecommerce.com

తేది: 22.02.2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: 167-169, రెండో అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015. తమిళనాడు,ఇండియా. www.hindujahousingfinanace.com CIN U65922TN2015PLC10093

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు కంపెనీ యొక్క అధీకృత అధికారిచే డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూర్డు ఇంట్రెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువగల చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోవడమైనది. సెక్యూర్డు అసెట్ విమోచనానికి అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు. ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరపదలచిన వారు హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి దిగువ పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	స్వాధీనతా తేది
1	శ్రీ అనిల్ కుమార్ చేజె, తండ్రి: నాగేశ్వర రావు చేజె, 707, మంజీరా మెజెస్టిక్ హెూమ్స్, జెఎన్‌టియూ రోడ్డు, కెపిహెచ్‌బి, మధురా నగర్, హైదరాబాద్, తెలంగాణ-500 085. మరో చిరునామా: శ్రీ అనిల్ కుమార్ చేజె, ఫ్లాట్ నెంబర్లు 301 మరియు 302, మూడో అంతస్తు, ఇంటి నెం.8-3-229/డి/57, వెంకటగిరి, యూసుఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500 033, 2.శ్రీమతి హేమ సావిత్రి బయ్యా, భర్త: అనిల్ కుమార్ చేజె, 707, మంజీరా మెజెస్టిక్ హెూమ్స్, జెఎన్‌టియూ రోడ్డు, కెపిహెచ్‌బి, మధురా నగర్, హైదరాబాద్, తెలంగాణ-500 085. మరో చిరునామా: శ్రీమతి హేమ సావిత్రి బయ్యా, భర్త: అనిల్ కుమార్ చేజె, ఫ్లాట్ నెంబర్లు 301 మరియు 302, మూడో అంతస్తు, ఇంటి నెం.8-3-229/డి/57, వెంకటగిరి, యూసుఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500 033. **AP/HDB/LBNG/A000000017**	30-11-2022 నాటికి **రూ.78,64,355/-** (రూపాయలు డెబ్బై ఎనిమిది లక్షల అరవై నాలుగు వేల మూడు వందల యాభై ఐదు మాత్రమే) తేది:30-11-2022 నాటికి వడ్డీతో పాటుగా కలుపుకొని	23.02.2023
	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి) : ఆస్తికి సంబంధించి మూడో అంతస్తు యొక్క ఫ్లాట్ నెంబర్లు 301 మరియు 302, దీని యొక్క ప్లింత్ ఏరియా 1579.16 చ.అ. లేదా 146.76 చ.అ. లేదా 146.76చ.మీ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 45 చ.గ. ఇంటి నెం.8-3-229/డి/57, విస్తీర్ణం 200 చ.గ. లేదా 168చ.మీ. వెంకటగిరి, యూసుఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం. దీని యొక్క హద్దులు: ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్, మెట్లు & లిఫ్ట్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై. ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: పొరుగువారి యొక్క నివాసం ఇంటి నెం.8-3-229/హెచ్/55, దక్షిణం: పొరుగువారి యొక్క ఇంటి నెం.8-3-299/డి/59, తూర్పు: పొరుగువారి యొక్క ఇంటి నెం.8-3-229/డి/60, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు.		

ప్రదేశం: హైదరాబాద్
తేది:25-02-2023

శ్రీ అప్పల ప్రీతమ్ కిషోర్, (అధీకృత అధికారి),
హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ICICI Bank

బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 228ఎ, ఎ.జె.సి. బోస్ రోడ్డు, ల్యాండ్‌మార్క్ బిల్డింగ్, 4వ ఫ్లోర్, కోల్‌కత-700020.

సెక్యూర్డు అసెట్ అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన- టెండరు మరియు వేలం

(రూల్ 8(6) నియమం చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్), రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు ప్రొవిజన్‌తో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించి స్థిరాస్తిని ఐసిఐసిఐ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే **భౌతికంగా స్వాధీనంలోకి** తీసుకోబడినది, అవి దిగువ వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నది" మరియు "అక్కడ అలాగే" ప్రతిపాదికన విక్రయించబడును.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు/ రుణ ఖాతా నెం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డు అసెట్స్ యొక్క వివరాలు ఉన్నచో	బకాయి ఉన్న మొత్తం	రిజర్వు ధర / ధరావత్తు	ఆస్తి తనిఖీచేయు తేది & సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	శ్రీ బిధులాల్ కర్మకర్ (రుణగ్రహీత) శ్రీమతి సంగీత కర్మకర్ (సహ-రుణగ్రహీత) శ్రీమతి లక్ష్మి కర్మకర్ (హామీదారురాలు) LBCAL00004918484.	ఫ్లాట్ నెం.సి-2,రెండో అంతస్తుకమలా నివాస్,నార్త్-ఈస్ట్-వెస్ట్ సైడ్,ప్రెమిసెస్ నెం.878,బదాపార రోడ్డుమీసస్, రాజుర్‌పూర్, వార్డు నెం. 125,డిస్ట్రిక్ట్ సౌత్ 24పర్గనాస్, కోల్‌కత,వెస్ట్ బెంగాల్-700063. సూపర్ బిల్టప్ ఏరియా 767చ.అ.	రూ. 28,17,420/- 17, ఫిబ్రవరి, 2023 నాటికి	Rs. 19,00,000/- / Rs. 1,90,000/-	13, మార్చి,2023 మ.గం.2-00 నుండి సా.గం.4-00	21మార్చి, 2023 ఉ.గం.11-00 నుండి

ఆన్‌లైన్ వేలం అనునది మా వేలం ఏజెన్సీ మెసర్స్ నెక్స్‌జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (యూఆర్ఎల్ లింక్-https://disposalhub.com) పై నిర్వహించబడును. తాకట్టుదారులు/నోటీసీలకు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను **20, మార్చి,2023న సా.5.00గం.**లకు ముందుగా చెల్లింపుకు చివరి అవకాశం ఇవ్వబడినది, లేనిచో ఈ సెక్యూర్డు ఆస్తులను షెడ్యూలు ప్రకారం విక్రయించబడును.

పెత్సాహిక బిడ్డర్లు ధరావత్తు (ఈఎండి)ను డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ రిఫర్ చేయండి) **20, మార్చి,2023న సా.5.00గం.**లకు లేదా ముందుగా **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 228ఎ, ఎజెసి బోస్ రోడ్డు, ల్యాండ్ మార్క్ బిల్డింగ్, 4వ అంతస్తు, కోల్‌కత-700020** వారికి సమర్పించాలి మరియు ఆ తరువాత వారు ఈఎండి చెల్లింపు రుజువుకు బ్యాంకు అక్నాలెడ్జ్‌మెంట్ డిడి స్కాన్ ఇమేజ్‌తోసహా పైన పేర్కొన్న వెబ్‌సైట్ ద్వారా మాత్రమే వారి ఆఫర్‌ను **తేది : 20, మార్చి,2023న సా.5.00గం.**లోపు లేదా ముందుగా దాఖలు చేయాలి. దయచేసి గమనించాలి. పెత్సాహిక బిడ్డర్లు వెబ్‌సైట్ ద్వారా వారి ఆఫర్‌ను దాఖలు చేయనియెడల టెండరు పత్రాల సంతకంచేసిన కాపీని **20, మార్చి,2023న సా.5.00గం.**లకు లేదా ముందుగా **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్,228ఎ, ఎజెసి బోస్ రోడ్డు, ల్యాండ్ మార్క్ బిల్డింగ్, 4వ అంతస్తు, కోల్‌కత-700020** వారికి సమర్పించాలి. ధరావత్తును **కోల్‌కత** వద్ద చెల్లుబాటు అయ్యే విధంగా **'ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్'** వారిపేరున జాతీయ/ షెడ్యూల్డ్ బ్యాంకు నుండి డిడి/పిఓను తీయాలి.

తనిఖీ, వేలం యొక్క నియమ నిబంధనలు లేదా టెండర్ల దాఖలుకు సంబంధించిన ఏదేని తదుపరి స్పష్టీకరణల కొరకు దయచేసి **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్** వారిని **9163343439** లేదా మెసర్స్ నెక్స్‌జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిని **8697008233/9810029926/09310029933/01244233933** పై సంప్రదించండి.

దయచేసి గమనించాల్సిందేమనగా మార్కెటింగ్ ఏజెన్సీలు **1. మెసర్స్ నెక్స్‌జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్** వారిని ఈ ఆస్తి అమ్మకాన్ని సులభతరం చేయుటకు కూడా నియుక్తమై ఉన్నారు.

ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు అధికారం అధీకృత అధికారికి ఉంది.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి దర్శించండి: www.icicibank.com/n4p4s

తేది: 24,ఫిబ్రవరి, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

చైనా పురోగమనాన్ని అడ్డుకోగలరా?

అరచేతిని అడ్డుపెట్టి సూర్య కాంతిని ఆపగలమని అనుకొనే వారు బుర్ర తక్కువ కాదు అసలు లేని వారు. నా కోడి కూయకపోతే ఎలా తెల్లవారుతుందో చూస్తా అన్నాడట వెనుకటికెవడో. ఇప్పుడు సరిగ్గా అమెరికా కూడా ఇదే స్థితిలో ఉంది. జపాన్ మీద అణుబాంబును వేసి తనకు లొంగకపోతే మీకూ ఇదే గతి అని బెదిరించిన అమెరికాకు మా

> కమ్యూనిస్టు చైనాకు ఇబ్బందులు, సవాళ్లు, వాటిని అధిగమించటం కొత్తేమీ కాదు. సాంకేతిక పరిజ్ఞానాన్నే కాదు, పెట్టుబడులను కూడా రాకుండా అడ్డుకున్న పశ్చిమ దేశాల కుట్రలను ఎదిరించి తాను ఎంచుకున్న మార్గంలో పురోగమించటంలో మరొక దేశానికి పోటీ కాదు, పోటీ లేదు.

దగ్గర కూడా ఉంది చూడమంటూ నాలుగేండ్లలోనే చూపిన సోవియట్ నేత స్టాలిన్ సంగతి తెలిసిందే. ఇప్పుడు టెక్నాలజీ యుద్ధం నడుస్తోంది. మేము, మా మిత్రదేశాలు మీకు అవసరమైన చిప్స్‌ను అందించకపోతే మీరెలా ముందుకు పోతారో చూస్తాం అని అమెరికన్లు విసిరిన సవాలును తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడుంటాడన్నట్లుగా చైనా స్వీకరించింది. శాస్త్ర-సాంకేతిక రంగాల్లో స్వావలంబన సాధించేందుకు కావలసిన చర్యలన్నింటినీ చేపట్టాలని చైనా అధినేత షీ జింపింగ్ ఒక ఉన్నత స్థాయి సమావేశంలో కర్తవ్యనిర్దేశం చేశారు. జనవరి 31న కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో దీని గురించి చర్చించారు. నెల రోజులు కూడా గడవక ముందే ఫిబ్రవరి 21న పొలిట్ బ్యూరో పూర్తిగా ఈ అంశం గురించే చర్చించి అమెరికా విసిరిన సవాలును అధిగమించేందుకు దిశానిర్దేశం చేసిందంటే దానికి ఉన్న ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చు.

అమెరికా ఎంతకు తెగించిందంటే ఒక వేళ చైనా గనుక తైవాన్ విలీనాన్ని బలవంతంగా అమలు చేస్తే అక్కడ ఉన్న చిప్స్ ఫ్యాక్టరీలన్నింటినీ పేల్చివేస్తామని బెదిరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అధునాతన మైక్రో చిప్స్ తయారీలో చైనాలోని కంపెనీలు తిరుగులేని ఆధిక్యతలో ఉన్నాయి. దేశీయంగా చైనాలో పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నప్పటికీ చిప్స్ రూపకల్పన ఒక ఎత్తైతే వాటి తయారీకి అవసరమైన ఆధునిక యంత్ర పరికరాల తయారీ, పరిజ్ఞానంలో పశ్చిమ దేశాలు, జపాన్‌దే పైచేయి. తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, అమెరికాల నుంచి ఎక్కువ భాగం చైనా దిగుమతి చేసుకుంటున్నది. ఇదే సరఫరా గొలుసు కొనసాగితే త్వరలోనే చైనా ఆర్థిక అగ్రదేశంగా, మిలిటరీ రీత్యా మరింత పటిష్టంగా మారితే తన స్థానానికి ఎసరు వస్తుందని అమెరికా ఆందోళన చెందుతోంది. 2018లో డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య పోరు పేరుతో సాగిస్తున్న ప్రచ్ఛన్నయుద్ధంలో శాస్త్ర-సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, చైనాకు అవసరమైన విడి భాగాల ఎగుమతులను అడ్డుకోవటం కూడా ఒకటి. జో బైడెన్ ఏలుబడిలో అది మరొక రూపం తీసుకుంది. తమతో పాటు ఏ దేశమూ కూడా చిప్స్ సాంకేతిక పరిజ్ఞానం, వాటి ఎగుమతి, తయారు చేసే యంత్రాలను కూడా




చైనాకు ఇవ్వకూడదని ఇతర దేశాల మీద అమెరికా ఒత్తిడి తెస్తోంది. అలా చేస్తే విస్తారమైన చైనా మార్కెట్‌ను కోల్పోతే తమ కార్పొరేట్ల ప్రయోజనాలకు దెబ్బ అని ఒక వైపు చెబుతూనే సదరు దేశాలు అమెరికా ఒత్తిడికి లొంగుతున్నాయి. ఏడాది క్రితం బ్రిటన్‌లోని అతి పెద్ద చిప్స్ తయారీ కంపెనీ న్యూపోర్ట్ వాఫర్‌లో 86శాతం వాటాలను చైనా సంస్థ వింగ్‌టెక్‌కు విక్రయించేందుకు ఒప్పందం కుదిరింది. రెండుసార్లు భద్రతాపరమైన అంశాలపై సమీక్ష తరువాతే ఇదంతా జరిగింది. అలాంటి ఈ ఒప్పందం తమ దేశ భద్రతకు ముప్పు అంటూ బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఇటీవల దాన్ని రద్దు చేశాడు.

ఇలాంటి పరిస్థితి ఏదో ఒక నాడు ఎదురు కానుందనే ముందు చూపుతో చైనా ఇటీవలి కాలంలో శాస్త్ర-పరిశోధనా రంగంలో పెద్ద మొత్తం ఖర్చు చేస్తున్నది. స్టాటిస్టా వెల్లడించిన సమాచారం ప్రకారం 2022లో అమెరికా 679 బిలియన్ డాలర్లు కేటాయిస్తే చైనా 551, జపాన్ 182 బి.డాలర్లు కాగా ఏడవ స్థానంలో ఉన్న మన దేశం 65 బి.డాలర్లని పేర్కొన్నది. ఈ లెక్కన త్వరలో అమెరికాను వెనక్కునెట్టేసి చైనా ముందుకు పోనుంది. పిండికొద్దీ రొట్టే అన్నట్లు ఖర్చును బట్టే ఫలితాలు కూడా ఉంటాయి. మన పరిశోధనలు మాత్రం ఆవు పేడ, మూత్రంలో బంగారాన్ని కనుగొనటం చుట్టూ తిరుగుతున్నాయి. 2012లో చైనాలో 49వేల హైటెక్ కంపెనీలు ఉంటే 2021 నాటికి మూడులక్షల 30వేలకు పెరిగాయి. ప్రపంచంలో పరిశోధనకు పెద్ద మొత్తాలలో ఖర్చు చేస్తున్న అగ్రశ్రేణి రెండున్నరవేల కంపెనీలలో చైనావి 680 ఉన్నాయి.

కరోనా అమెరికాతో వాణిజ్యపోరులో చైనా కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన్నది. రానున్న మూడు దశాబ్దాల్లో కూడా కొన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ అధునిక దేశంగా మారనున్నదని చైనా డైలీ పేర్కొన్నది. ఇప్పటి వరకు ప్రపంచ వినియోగదారులకు సరుకులు అందించిన దేశంగా ఉన్నది కాస్తా అదే ఒక ప్రధాన వినియోగదారుగా మారనున్నది. అందుకు అవసరమైన వస్తూత్పత్తికి పథకాలు వేస్తున్నది. కమ్యూనిస్టు చైనాకు ఇబ్బందులు, సవాళ్లు, వాటిని అధిగమించటం కొత్తేమీ కాదు. సాంకేతిక పరిజ్ఞానాన్నే కాదు, పెట్టుబడులను కూడా రాకుండా అడ్డుకున్న పశ్చిమ దేశాల కుట్రలను ఎదిరించి తాను ఎంచుకున్న మార్గంలో పురోగమించటంలో మరొక దేశానికి పోటీ కాదు, పోటీ లేదు. అణుబాంబు పథకం నుంచి సోవియట్ అర్థాంతరంగా తప్పుకున్నప్పటికీ తొలి పది సంవత్సరాల్లోనే అణుబాంబును రూపొందించింది. అంతరిక్ష రంగంలో పరిశోధన లకు సోవియట్, తరువాత రష్యా మనకు అందించినమేరకు కూడా చైనాకు ఇవ్వలేదు. అమెరికా సంగతి చెప్పనవసరం లేదు, అది అడ్డుకున్నప్పటికీ విఫలమైంది. స్వంతంగా చైనా చంద్రుడు, అంగారకుడి మీదకు నౌకలను పంపటంతో పాటు స్పేస్ స్టేషన్ నిర్మాణం కూడా చేస్తున్నది. కృత్రిమ మేథలో సవాలు విసురుతున్నది. అందువలన కుక్కకాటుకు చెప్పుదెబ్బ మాదిరి ఇప్పుడు టెక్‌వార్‌లో అమెరికా దాని మిత్ర దేశాల కుట్రలను అధిగమించి స్వావలంబన సాధించనుందనటంలో ఎలాంటి సందేహం లేదు.

నేడున్నది మతోన్మాద దేశభక్తి... హిందూత్వ, జాతీయవాదం

ప్రముఖ గ్రామీణ జర్నలిస్టు, అవార్డు గ్రహీత పాలగుమ్మి సాయినాథ్ ఇటీవలి రచన "ద లాస్ట్ హీరోస్:ఫూట్ సోల్జర్స్ ఆఫ్ ఇండియన్ ఫ్రీడం" భారతదేశ విముక్తి కోసం పోరాడిన సాధారణ ప్రజల అసాధారణ జ్ఞాపకాలని చెప్పవచ్చు. వీరి త్యాగాలు చరిత్ర పుస్తకాల్లో ఎక్కడా నమోదు చేయబడలేదు. వారి వాస్తవ గాథలు చెప్పకోడానికి చోటు కల్పించడం ద్వారా ఈ పుస్తకం భారత స్వాతంత్ర్యపోరాటంలో అధికార పత్రాల ధృవీకరణలోని ఖాళీలని పూరిస్తుంది. "పీపుల్స్ ఆర్చివ్ ఆఫ్ రూరల్ ఇండియా" (పీపఆర్‌ఐ)కు సంస్థాపక సంపాదకుడైన సాయినాథ్ రానున్న ఐదు సంవత్సరాల కాలంలో తమ అనుభవాలను చెప్పేందుకు ఒక్క స్వాతంత్ర్యసమరయోధుడు కూడా బతికి ఉండడని చెప్పారు. భావజాలాలు, నాయకత్వాలలో ఉండే వైరుధ్యాలు, అణగారిన వర్గాల ప్రజలపై బ్రిటిష్ వారు సాగించిన దారుణ అకృత్యాలు, స్వాతంత్ర్యోద్యమానికి ఆదివాసీలు, దళితులు అందించిన సేవలను సాయినాథ్ తన రచనలో నమోదు చేశారు. "ఈ గాథలు వివిధ ప్రాంతాల, సంస్కృతుల, నేపథ్యాల నుండి ఉన్నాయి. ఈ మహోన్నత పోరాటంలో స్వాతంత్ర్యం సాధించాలనే తపన, కోర్కెలు ఎంత గాఢంగా ఉన్నాయో ఈ వాస్తవ గాథలు తెలియజేస్తాయని "భగత్ సింగ్ మేనల్లుడైన ప్రొఫెసర్ జగ్మోహన్ తన ముందుమాటలో చెప్పారు. ఈ రచనకు సంబంధించి సాయినాథ్ "ఫ్రంట్ లైన్"తో మాట్లాడిన విషయాలు...



ఫ్రంట్‌లైన్:- మీరు భారతదేశ వ్యవసాయరంగ సంక్షోభం గురించి కథనాలు నివేదించడం ప్రారంభించడానికి ముందు నుంచి అంటే మీరు విద్యార్థిగా, వృత్తిపరమైన బాధ్యతల్లో ఉన్నప్పటి నుండి కూడా భారత స్వాతంత్ర్యోద్యమం పట్ల ఆసక్తిగా ఉంటున్నారు. ఈ పుస్తకాన్ని ప్రచురించాలని ఎందుకు నిర్ణయించుకున్నారు?

సాయినాథ్:- "ద టైమ్స్ ఆఫ్ ఇండియా"లో 1997లో "ఫర్గాటెన్ ఫ్రీడమ్స్" పేరుతో వరుస కథనాలు చేసేనాటికే అది మొదలైంది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పెద్ద తిరుగుబాట్లు జరిగిన ఐదు గ్రామాలను సందర్శించిన తరువాతే నేను ఆ వ్యాసాలు రాశాను. 2002లో "ద హిందూ"లో వరుస కథనాల ద్వారా వ్యక్తుల వాస్తవ గాథలను రాయడం మొదలు పెట్టాను. ఇది, వాటిని గ్రంథస్తం చేయాలనే ఆలోచనకు దారి తీసింది. వ్యవసాయ సంక్షోభం స్వాతంత్ర్య సమరయోధులపై చేస్తున్న పనికి అడ్డుపడింది. కాబట్టి దానితోపాటే పరిశోధన చేశాను. కానీ వ్యవసాయ సంక్షోభం మరింత దారుణంగా పెరిగిపోతుంది కాబట్టి ఆ కథనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సివచ్చింది.

జైలు జీవితం గడిపిన ఇతర కుటుంబ సభ్యులు, మా తాతయ్య (మాజీ రాష్ట్రపతి వీ.వీ.గిరి) గురించి మా అమ్మతో పాటు అనేక మంది చెప్పిన కథల్ని వింటూ పెరిగాను. మా తాతయ్యను సందర్శించడానికి వచ్చే విభిన్న సామాజిక వర్గాలకు, నేపథ్యాలకు చెందిన ప్రజలను నేను గమనించేవాడ్ని. ఇలాంటి ప్రజలే మనకు స్వాతంత్ర్యం సాధించిపెట్టారని (వారు వెళ్ళిపోయిన తరువాత) ఆయన నాకు చెప్పేవారు.

ఇంత అత్యవసరంగా 2022లోనే (నవంబర్ 30,2022లో పుస్తకావిష్కరణ జరిగింది) ఈ పుస్తకం తీసుకొని రావడంలో ఉన్న ఉద్దేశ్యమేమంటే, సెప్టెంబర్ 2021 నుండి ఈ పుస్తకంలో (పాత్రధారులు) ఉదహరించబడిన వ్యక్తులు ఏడుగురు మరణించారు. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ 2022లో ఈ పుస్తకం రావాలి. ఈ పుస్తకంలో ఉదహరించబడిన అనేకమంది వ్యక్తులు వారి వాస్తవ గాథల్ని చూసుకోవాలనుకున్నారు. వారి కోసం నేను ఆ పని చేయాలనే పట్టుదల నాలో ఏర్పడింది.

ఫ్రంట్‌లైన్:- మీరు వ్యవసాయ సంక్షోభానికి సంబంధించి పని చేసినప్పుడు, వ్యవసాయసంక్షోభ గాథలు తీసుకొన్న ప్రాంతాలకు చెందిన, వ్యవసాయరంగానికి చెందిన, స్వాతంత్ర్యం కోసం పోరాడిన ప్రజల కోసం మీరు చూశారా?

సాయినాథ్:- దేశంలో నాకు తెలిసిన ప్రధానమైన తిరుగుబాట్లు జరిగిన ప్రాంతాల్లో, స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములైన స్త్రీ పురుషుల కోసం నేను చూశాను. అంతేకాకుండా, అప్పటికే నేను దశాబ్ద కాలానికి పైగా ఒక గ్రామీణ రిపోర్టర్‌గా పని చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో నేను జర్నలిస్టులతో పాటు ఇతర సంబంధాలు కూడా కలిగి ఉన్నాను. '1857 తిరుగుబాటు' వ్యవసాయ సంక్షోభం కారణంగానే ఉత్పన్నమైంది. ఒక చరిత్ర విద్యార్థిగా నాకున్న నేపథ్యం వల్ల మంచి దృష్టికోణాన్ని కలిగి ఉన్నాను. నాకు భూమి సంబంధాలు, భూస్వాములు, రైతుల మధ్య ఉండే సంబంధాల గురించి కొంతవరకు తెలుసు. ఈ పుస్తకంలో ఉదహరించబడిన ప్రతీ ఒక్కరూ గ్రామాల్నుంచి వచ్చినవారే.

ఫ్రంట్ లైన్:- ఈ పుస్తకం రచించడంలో మీ లక్ష్యం ఏమిటి?

సాయినాథ్:- దీనిలో ఉదాహరించిన ప్రజల కోసమే నేనీ పుస్తకాన్ని రచించాను. 1947 తరువాత పుట్టిన మాలాంటి తరానికి మా జీవితాల్ని సరియైన రీతిలో రూపుదిద్దుకోవడానికి వారి గాథలు అవసరం. మేము ఎక్కడి నుండి వచ్చామో మాకు తెలియకపోతే, మేమెక్కడికి వెళ్తున్నామో కూడా మాకు తెలియదు. 17-25 సంవత్సరాల మధ్య వయస్సున్న వారే ఎక్కువగా చదువుతారనే విషయం ఇంతకు ముందు నా పుస్తకం ద్వారా పొందిన అనుభవం చెపుతుంది. నేను "ద లాస్ట్ హీరోస్"ను వారివైపే గురి పెట్టాను. వారి చరిత్రను, వారి కథలను, స్వాతంత్ర్యపోరాటంలో జరిగిన సంఘటనలు అన్నింటినీ దోచుకుంటున్నారు.

ఆజాదీ కా అమృత మహోత్సవ్ అనే ఒక ప్రభుత్వ వెబ్‌సైట్ ఉంది. ఈ వెబ్‌సైట్‌లో ఒక్క ఫొటో గానీ, వీడియో గానీ, జీవించి ఉన్న ఒక్క స్వాతంత్ర్య సమరయోధుని గురించి ఎలాంటి సమాచారం ఉండక పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. దానిలో నరేంద్ర మోడీ ఫొటోలు, వీడియోలు ఉంటాయి. మోడీని ఒక స్వాతంత్ర్య సమరయోధునిగా భావించుకుంటున్నందుకు ఒక టీనేజ్ పిల్లవాడ్ని క్షమిస్తాం కానీ, దీనిని విశ్వసించే ప్రజానీకం కూడా ఉన్నారు. బ్రిటిష్ వలసవాదం గురించి, అది మనకు ఏమి చేసిందనే విషయం గురించి ఒక్క పేరా కూడా లేకపోవడం నన్నెంతో బాధించింది. మీరిది తెలుసుకోకుంటే, స్వాతంత్ర్యపోరాటం, స్వాతంత్ర్యం గురించి ఏమి తెలుసుకుంటారు?

ఫ్రంట్‌లైన్:- డెబ్భైఐదు సంవత్సరాల తరువాత కూడా ఒక స్వతంత్ర దేశంలో ఇప్పటికీ పేదరికంలో ఉన్నాం. "భూమి, భుక్తి, విముక్తి" పిలుపు ఇంకా తన ప్రాసంగితను కోల్పోలేదు. దీనిపై మీ ఆలోచనలు ఏంటి?

సాయినాథ్:- బ్రిటిష్ వలసవాదం 31కరువుల్ని తెచ్చిపెట్టిన కారణంగా అదనంగా 160-168 మిలియన్ల మరణాలు సంభవించాయన్న అంచనా ప్రజలకు తెలియదు. ఒకవేళ అదే ఒక యూరోపియన్ దేశంలో ఆ మరణాల్లో ఒకశాతం సంభవించినా, దానిని "జాతి సంహారం" అని ఉండేవారు. రెండు వందల సంవత్సరాల బ్రిటిష్ వలసవాదం భారతదేశంలో 44.6 ట్రిలియన్ డాలర్లు లూటీ చేసిందని ప్రముఖ ఆర్థికవేత్త ఉత్సాపట్నాయక్ అంచనా వేశారు.

మన దేశాభివృద్ధి సమస్యలు ఎక్కడి నుండి వస్తున్నాయో మీకు అర్థమై ఉండాలి. బ్రిటిష్ రాజ్యంలోని పెద్ద పెద్ద సమస్యల అనుకరణ కొనసాగుతున్నాయి. ఫోర్బ్స్ జాబితాలోని బిలియనీర్లలో భారతీయులు ఉన్నత స్థానాన్ని ఆక్రమించారు. 1920 నుంచి ఎన్నడూ చూడని విధంగా, నేడు మనం ఆశ్చర్యకరమైన అసమానతల స్థాయిని గమనిస్తున్నాం. గ్రామీణ పేదల సమస్యలు ఇంకా సమస్యలుగానే మిగిలి ఉన్నాయి. భయానకమైన వాతావరణ మార్పు కాలంలో అవి మరింత సంక్లిష్టంగా మారుతున్నాయి.

ఫ్రంట్‌లైన్:- మహాత్మాగాంధీ, బి.ఆర్.అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్‌లు మీ అనేక పాత్రధారుల జీవితాల్లో ప్రధానమైన వ్యక్తులు. వారు, వారి నాయకులను కలిసినప్పటి సంగతులు చెప్తారా?

సాయినాథ్:- ఈ పుస్తక రచన సాగినంత కాలం నేను గమనించింది ఏమంటే, పోరాట కాలంలో గాంధీ స్థానం చాలా ప్రత్యేకంగా ఉండేది. ఉదాహరణకు థేలూ, లోఖీ మహతోలు గాంధీ, నేతాజీతో పాటు వారి స్థానిక ప్రాంతాలకు చెందిన చంబల్ బందిపోట్లకు వారు అంకితమయ్యారు. ఈ ముగ్గురిని ఆరాధించడంలో వారు ఎలాంటి వైరుధ్యాలను చూడలేదు.

గాంధీజీ మనుషుల్లో మంచిని మాత్రమే చూడాలని ప్రజలను కోరే మానవతా మూర్తి అనీ, థేలూ, లోఖీలు దానినే అనుసరించారు. అదే సమయంలో వారు పోలీస్ స్టేషన్లపై దాడికి పథకాలను కూడా రచించారు. "నేను గాంధీ, అంబేద్కర్‌లలో ఒకర్ని ఎంపిక చేసుకోవాలా? గాంధీలో, అంబేద్కర్‌లలో నాకు ఇష్టమైతే దాన్నే అనుసరిస్తానని" శోభారామ్ తన కథలో చెప్పారు.

ఫ్రంట్‌లైన్:- స్వాతంత్ర్యపోరాటంలో సహాయక పాత్ర పోషించిన సాలిహాన్ లేదా పురూలియాకు చెందిన భాబాని మహతో లాంటి మహిళల్ని తీసుకొనిరావడం ద్వారా 'స్వాతంత్ర్య సమరయోధుని' నిర్వచనాన్ని ప్రశ్నించారు గదా మీరు?

సాయినాథ్:- స్వాతంత్ర్యసమరయోధుని గుర్తించడమెలా అనే భావనను "ద లాస్ట్ హీరోస్" రచన సవాల్ చేస్తుంది. దానిలో వంట చేసేవారు, ఇంటిపనివారు, కొరియర్లు, రైతులు, కార్మికులు అందరు ఉంటారు. ఈ సాధారణ ప్రజలకు మనం గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉంది. పోరాటాన్ని ముందుకు నడిపించిన వారిలో మహిళలు ఉన్నారనే విషయాన్ని మనం తెలియజేయాలి. పోరాటంలో భాగస్వామ్యానికి పనికిమాలిన నిర్వచనాలిచ్చి, మహిళల్ని దాని నుండి మినహాయించారు.

నిర్బంధంలో ఉన్న విప్లవకారులకు వార్తలను చేరవేయడానికి చెక్కపెట్టెనుపయోగించి అర్థరాత్రి నదిని దాటిన హౌసాబాయి గురించి ప్రజలు తెలుసుకోవాల్సినవసరం ఉంది. "ద స్వతంత్ర సైనిక్ సమ్మాన్ పెన్షన్ స్కీమ్", "వితంతువు" గురించి మాట్లాడుతుంది. స్వాతంత్ర్యసమరయోధుడు అంటే ఎప్పటికీ పురుషుడే అని వారు భావిస్తున్నారు, కానీ ఆ యోధుల్లో మహిళలను చేర్చడం నాకు చాలా ముఖ్యం.

ఫ్రంట్‌లైన్:- స్వాతంత్ర్యోద్యమ వాస్తవ కథనం మారుతుండడం మీరు చూస్తున్నారా?

సాయినాథ్:- నేడు మీరు చూస్తున్న జాతీయవాదం వాస్తవానికి హిందూ జాతీయవాదం. గాంధీ, మండేలాలు ఇలానే ఉన్నారా? ఇది మతోన్మాద దేశభక్తి, దురభిమాన పూరిత దేశభక్తి, హిందూత్వ జాతీయ వాదం. జాతీయవాదాన్ని నిర్వచిస్తూ, ప్రసంగాల్లో అధికారాన్ని ప్రదర్శిస్తున్న వారెవరూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్రను పోషించలేదు. వారు దేశాన్ని తిరోగమన దిశకు తీసుకొనిపోతున్నారు.

("ఫ్రంట్ లైన్" సౌజన్యంతో)

అనువాదం బోడపట్ల రవీందర్, 9848412451



'బండి' హామీల్లో సమాధానంలేని ప్రశ్నలెన్నో!?

'అధికారంలోకి రాగానే ఉచిత విద్య, వైద్యం అందిస్తాం.' ప్రతి సమావేశంలోనూ బీజేపీ ఇస్తున్న ప్రధాన హామీ ఇది. ప్రజాసంగ్రామ యాత్ర సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇచ్చిన హామీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఇప్పటికే అధిష్టానం కింది స్థాయి క్యాడర్‌ను ఆదేశించింది. విద్య, వైద్యం ఉచితంగా అందితే ఒక కుటుంబానికి నెలకు ఏ స్థాయిలో డబ్బులు మిగులుతాయో కూడా వివరించాలని చెప్పింది. హామీ సరే... మరి దీనిని ఎలా అమలు చేస్తారో విడమరిచి చెప్పేందుకు పార్టీ సిద్ధం కావడం లేదు. ఎందుకంటే దానిపై ఆ పార్టీ దగ్గరే సరైన ప్రణాళిక లేనట్టు అర్థమవుతున్నది.

ప్రస్తుతం రాష్ట్రంలో అనేక ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. వాటన్నింటిలో విద్య ఉచితంగానే అందుతున్నది. ఆలస్యమవుతున్నా... ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ లాంటి స్కీమ్స్ కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం తల్లిదండ్రులు ఛాయిస్ ప్రకారమే ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలను ఎంపిక చేసుకుంటున్నారు. టీచర్ల కొరత, సౌకర్యాల లేమి అంశాలలో కొన్ని లోటుపాట్లు ఉన్నప్పటికీ ప్రస్తుతానికి పర్వాలేదు. దీనిని పరిగణనలోకి తీసుకోకుంటే ఉచిత విద్య కావాలనుకున్న వాళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించుకునే వీలుంది. అయితే ఇప్పుడు బీజేపీ ఇస్తున్న ఉచిత విద్య హామీ అమలు ఎలా చేస్తారోననే సందేహం అందరిలో ఉన్నది. ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలన్నింటినీ ప్రభుత్వ ఆధీనంలో తీసుకుంటారా? ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల సంఖ్యను పెంచేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తారా? లేకుంటే తల్లిదండ్రులకే ఛాయిస్‌ను విడిచిపెట్టి ప్రయివేటు పాఠశాలల్లో తమ పిల్లలను చదివించిన వారికి ఫీజును పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కడుతుందా? ఇవన్నీ సమాధానంలేని ప్రశ్నలే.

ఆరోగ్యానికి ఆయుష్మానే మందా?

ఉచిత వైద్యాన్ని ఎలా అందిస్తారనేది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నే. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులు, పీహెచ్‌సీలు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటే 50 నుంచి 70శాతం బిల్లును ప్రభుత్వం సంబంధిత వ్యక్తులకు చెల్లిస్తున్నది. అయితే బీజేపీ ఇస్తామన్న ఉచిత వైద్యం ఎలాంటిదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ప్రయివేటు హాస్పిటల్స్ అని తమ ఆధీనంలోకి తీసుకొని, వాటిని ప్రభుత్వ ఆస్పత్రులుగా మార్చేస్తారా? లేకపోతే ఏదైనా ప్రత్యేక ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ఉపయోగించి అందరికీ ఆరోగ్య బీమా చేయించి... రోగాలు వచ్చి ట్రీట్‌మెంట్ చేయించుకుంటే వాటికి బిల్లులు చెల్లిస్తారా? లేకపోతే సర్వ రోగాలకు సవాలక్ష నిబంధనలున్న ఆయుష్మాన్ భారత్‌ను నివారిణిగా చూపిస్తారా? ఇవి కూడా బీజేపీ చెప్పడానికి ఇష్టపడని ప్రశ్నలు.

జీహెచ్‌ఎంసీ 'కొత్త వాహనం' హామీలాగేనా..!

జీహెచ్‌ఎంసీ ఎలక్షన్ కంటే ముందు హైదరాబాద్‌లో వరదలు వచ్చాయి. వేలాది వాహనాలు ఆ వరదల్లో కొట్టుకుపోయాయి. అయితే జీహెచ్‌ఎంసీ ఎన్నికల సమయంలో బండి సంజయ్ ఒక హామీ ఇచ్చారు. బీజేపీ గెలిస్తే వరదల్లో కొట్టుకుపోయిన, దెబ్బతిన్న వాహనాలకు బదులు ఆ యజమానులకు కొత్త వాహనాలను కొనిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ హామీపై విడమరిచి చెప్పి నవ్వుల పాలయ్యారు. వాహనాలకు ఉన్న ఇన్సూరెన్స్‌ను ఇప్పిస్తామని చెప్పారు. బండి సంజయ్ నోటి వెంట వచ్చిన ఉచిత విద్య, వైద్యం హామీ కూడా సేమ్ అలాగే ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

ఉచితాలకు వ్యతిరేకమని చెబుతూనే...

తెలంగాణలో అధికారం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న బీజేపీ నోటికొచ్చిన హామీలు ఇస్తున్నా... వాటిని ఎలా అమలు చేస్తామని మాత్రం ప్రజలకు వివరించలేకపోతున్నది. అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలవుతున్నా హామీలను కొనసాగిస్తామని చెబుతున్నా... వాటికి బడ్జెట్ ఎక్కడి నుంచి వస్తుందో చెప్పలేకపోతున్నది. ఇప్పటికే వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలని రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్నది. అయితే ఇప్పటికే రాష్ట్రంలో వ్యవసాయానికి అందుతున్న ఉచిత విద్యుత్‌ను కొనసాగిస్తుందా లేదా అన్నది రాష్ట్ర యూనిట్ చెప్పలేకపోతున్నది. రుణమాఫీ గురించి అసలు మాట్లాడడానికే ఆ పార్టీ ఇష్టపడదు. ఎస్సీ వర్గీకరణపై బీజేపీ కేంద్ర నాయకులు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నరేండ్లు గడుస్తున్నా ఆ హామీ జోలికే వెళ్లడం లేదు.

ఊహాజనిత అధికారం!

అధికారంలోకి వస్తామని మభ్యపెడుతూ బీజేపీ రాష్ట్రనాయకత్వం కార్యకర్తలతో పని చేయించుకుంటుంది. రాష్ట్రంలో అధికారంలోకి రావడం సాధ్యం కాదని కేంద్ర నాయకత్వానికి తెలిసినా... ఇప్పటికి ఉన్న నాలుగు ఎంపీ సీట్ల సంఖ్య ఆరుకు పెరగొచ్చనే అంచనాతోనే రాష్ట్రంపై కాన్సెంట్రేషన్ పెంచింది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో దాదాపు సగానికి పైగా సెగ్మెంట్లలో బీజేపీకి అభ్యర్థులే లేరనే విషయం బహిరంగ రహస్యమే. బీజేపీకి ఎంపీలున్న నాలుగు పార్లమెంట్ నియోజక వర్గాల పరిధిలో 28 అసెంబ్లీ స్థానాలున్నాయి. వీటిలో పార్టీ ఎన్ని గెలవచ్చో కచ్చితంగా చెప్పే వారు కూడా లేరు.




ఫిరోజ్ ఖాన్
9640466464

కేరళలో వివాదంగా మారిన ఆర్‌ఎస్‌ఎస్ - జమాతే చర్చలు!

ప్రస్తుతం మన దేశంలో ఆర్‌ఎస్‌ఎస్‌కు ఏదీ అసాధ్యం కాదు. గుర్రం, ఏనుగులను కూడా ఎగిరేట్లు, తాబేళ్లను పరుగెట్టేట్లు చేయగలదు. అలాంటిది ముస్లిం సంస్థలను తమదారికి తెచ్చుకోవటం అసాధ్యమా? కొద్ది వారాల క్రితం ఢిల్లీలో ఆర్‌ఎస్‌ఎస్‌తో కొన్ని ముస్లిం సంస్థల ప్రతినిధుల సమావేశం ఇప్పుడు కేరళలో వేడిపుట్టిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం కేరళ పట్ల అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా అక్కడి సీపీఐ(ఎం) ఫిబ్రవరి 21 నుంచి నెల రోజులు సాగే జాతాను కోజికోడ్‌లో సిఎం పినరయి విజయన్ ప్రారంభించారు. ఆ సందర్భంగా సిఎం ముస్లింలను బుజ్జగించేందుకు చూసినట్లు బీజేపీ ధ్వజమెత్తింది. అంతకు ముందే ఆర్‌ఎస్‌ఎస్‌తో కేరళకు చెందిన జమాయతే ఇస్లామిక్ హింద్ సంస్థ ప్రతినిధులు దేన్ని గురించి చర్చించారో చెప్పాలంటూ పినరయి విజయన్ లేవనెత్తిన ప్రశ్న అంతర్మథనంలో పడేసింది. దాన్ని పక్కదారి పట్టించేందుకు బీజేపీ ఎదురుదాడికి పూనుకుంది. సదరు సమావేశం గురించి ఇంతవరకు ఆర్‌ఎస్‌ఎస్ ఎలాంటి వివరణ ఇవ్వలేదు. తమంత తాముగా వెళ్లి కలవలేదని ఆర్‌ఎస్‌ఎస్ ఆహ్వానం మేరకు వెళ్లినట్లు జమాతే వివరణ ఇచ్చుకుంది. అది వాస్తవం కాదని వార్తలు చెబుతున్నాయి.

జమాతే సంస్థ ప్రధాన కార్యదర్శి టి ఆరిఫ్ జనవరిలో ఆర్‌ఎస్‌ఎస్‌తో జరిపిన చర్చల గురించి వెల్లడించారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో జరుగుతున్న మూక వధలు, అట్టడుగున ఉన్న తరగతుల అణచివేత అంశాలను చర్చించినట్లు పేర్కొన్నారు. ఇది జమాతే వంచన తప్ప మరొకటి కాదని విజయన్ ఫేస్‌బుక్ పోస్టులో పేర్కొన్నారు. "ఆర్‌ఎస్‌ఎస్‌తో విభేదించే అంశాలున్నప్పటికీ చర్చలు జరపాల్సి ఉందని జమాతే చెప్పటం దాని వంచనను వెల్లడిస్తున్నది. ఏమి చర్చించారో, సమావేశం ఏ అంశం మీద జరిగిందో వివరించాలి. జమాతే తర్కం ప్రకారం ఆర్‌ఎస్‌ఎస్ ఒక సంస్థ, చర్చల ద్వారా దాన్ని సంస్కరించవచ్చు, మార్చవచ్చు. ఇదెలా అంటే తోడేలు మచ్చలను నీటితో కడిగి పోగొట్టవచ్చు అన్నట్లుగా ఉంది. భారత్‌లోని మైనారిటీలు ఉమ్మడిగా ఎదుర్కొంటున్న సమస్యలను దేశ యంత్రాంగాన్ని అదుపు చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ ముందుంచుతామన్న వాదన చేస్తున్న జమాతేకు అసలు దేశ మైనారిటీల ప్రతినిధిగా ఎవరు అధికారమిచ్చారు. ఏ అంశం గురించి చర్చించినప్పటికీ అది దేశంలోని మైనారిటీలకు సాయపడదు. మైనారిటీల రక్షణ అంటే మత స్వేచ్ఛకు రక్షణ. దాన్ని విచ్ఛిన్నం చేస్తున్నదెవరో చర్చల్లో పాల్గొన్నవారికి తెలియదా? అలాంటి వారితో చర్చించి లౌకికవాదాన్ని, మైనారిటీలను ఎలా రక్షించగలం? సంఘ్ పరివార్ తీవ్రవాద హిందూత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా నేడు దేశంలోని లౌకిక శక్తులు పోరాడుతున్నాయి. ఇటువంటి దశలో అలాంటి చర్చలు ఆర్‌ఎస్‌ఎస్ అజెండాకు మద్దతు ఇస్తాయి. మతశక్తులు కుమ్మక్కై ఐక్యంగా లౌకికవాదాన్ని, ప్రజాస్వామిక విలువలను అణచివేస్తున్నాయ నేందుకు ఇంతకంటే రుజువు అవసరం లేదు. లౌకిక శక్తులకు ఇదొక సవాలు" అని విజయన్ పేర్కొన్నారు. జమాతే వైఖరిని కేరళలోని కేరళ ముస్లిం జమాత్, సమస్త కేరళ జమైతుల్ ఉలేమా, ముస్లిం లీగ్, కేరళ నదవతుల్ ముజాహిదీన్, సున్నీ యువజన సంఘం విమర్శించాయి.

ఆర్‌ఎస్‌ఎస్‌కు భయపడి దానితో సఖ్యత కోరుకుంటున్నట్లు స్వార్థ ప్రయోజనాలున్నట్లు కొందరు జమాతేను విమర్శించారు. స్నేహపూర్వక చర్చల ద్వారా జమాతే చారిత్రక తప్పిదం చేసిందని కేరళ ముస్లిం జమాత్ కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ చెప్పారు. ఆర్‌ఎస్‌ఎస్ భారత్‌కు, దేశ లౌకిక విలువలకు శత్రువని అటువంటి సంస్థతో చర్చలు శత్రువును కౌగలించుకోవటంతో సమానమని ముస్లిం జమాత్ పేర్కొన్నది. మతవాదం ఈ రెండు బృందాలను ముడివేస్తున్నది. భారత వ్యతిరేక ఫాసిస్టు శక్తుల నిజరూపాన్ని కప్పి పుచ్చేందుకు జమాతే ఇస్లామీ హింద్ ఒక పనిముట్టుగా మారుతున్నది" అని విమర్శించింది. ఆర్‌ఎస్‌ఎస్‌తో చర్చించాల్సినంత



ప్రత్యేక పరిస్థితులేమీ లేవని ముస్లింలీగ్ నేతలు పికె కున్హాలీకుట్టి, ఎంకె మునీర్ పేర్కొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్-జమాతే ఇస్లామీ హింద్ ప్రతినిధుల చర్చలు వెల్ఫేర్ పార్టీ బుర్రలో పుట్టిన ఆలోచనకాదా అని సిఎం విజయన్ కోజికోడ్ సభలో విమర్శించారు. కాంగ్రెస్‌లోని కొంత మంది ఆర్‌ఎస్‌ఎస్ పట్ల సానుకూల వైఖరితో ఉంటారు. వెల్ఫేర్ పార్టీ, జమాతే పట్ల ముస్లింలీగ్‌లోని కొందరు అదే విధంగా ఉంటారని, అందువలన ఆ మూడు పార్టీల మధ్య ఉన్న ప్రత్యేక బంధం ఏమిటో చర్చల గురించి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి కేరళ అభివృద్ధి పట్టదు, ప్రతిపక్ష కూటమి మౌనంగా ఉంటుంది, కేంద్రం మీద ఒక్క మాట కూడా మాట్లాడదు అన్నారు. ఈ సభలో సిఎం పినరయి విజయన్ ప్రస్తావించిన మూడు సార్ల తలాక్ అంశంపై బీజేపీ, కొన్ని మీడియా సంస్థలు వక్రీకరణలకు పూను కున్నాయి. మూడు సార్లు తలాక్ చెప్పి భార్యను వదలి వేయటానికి సీపీఐ(ఎం) వ్యతిరేకం అన్న సంగతి తెలిసిందే. అది చెల్లదని సుప్రీం కోర్టు కూడా చెప్పింది కనుక దాని మీద వేరే చట్టం అవసరం లేదన్నది సీపీఐ(ఎం) వైఖరి. అందువలన దాని మీద చట్టం చేసేందుకు ఆర్డినెన్స్ జారీ చేయటాన్ని సీపీఐ(ఎం) ఖండించింది. తరువాత పార్లమెంటు బిల్లును ఆమోదించింది. దాని ప్రకారం అలా ఎవరైనా విడాకులు తీసుకుంటే మూడు సంవత్సరాల వరకు శిక్ష వేయవచ్చు. ఇతర మతాలకు చెందిన వారి విడాకుల వివాదాన్ని సివిల్ కేసులుగా పరిగణించి ముస్లిం పట్ల క్రిమినల్ కేసుగా పరిగణించటాన్ని మాత్రమే సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తున్నది తప్ప మూడుసార్ల తలాక్‌ను సమర్థించలేదు. సిఎం పినరయి విజయన్ దాన్నే చెప్పారు తప్ప ముస్లింలను సంతుష్టీకరించలేదు.

ఖురాన్‌లో మూడుసార్లు తలాక్ అనే పద్ధతే లేదని చెబుతున్నారు. అనేక దేశాల్లో అది లేని మాట నిజం. ఖురాన్‌లోని లేని దాని మీద మరి కేంద్ర ప్రభుత్వం ఎందుకు చట్టం చేసినట్లు? అన్ని మతాల్లో అనేక అంశాలను కొత్తగా చొప్పించి నట్లుగా మూడు సార్లు తలాక్ అనేదాన్ని కూడా చొప్పించారు. దాన్ని ఎవరూ సమర్థించటం లేదు. వేదకాలంలో కులాలు లేవని చెబుతారు, చేసే

> మూడు సార్లు తలాక్ చెప్పి భార్యను వదలి వేయటానికి సీపీఐ(ఎం) వ్యతిరేకం అన్న సంగతి తెలిసిందే. అది చెల్లదని సుప్రీం కోర్టు కూడా చెప్పింది కనుక దాని మీద వేరే చట్టం అవసరం లేదన్నది సీపీఐ(ఎం) వైఖరి. అందువలన దాని మీద చట్టం చేసేందుకు ఆర్డినెన్స్ జారీ చేయటాన్ని సీపీఐ(ఎం) ఖండించింది. తరువాత పార్లమెంటు బిల్లును ఆమోదించింది. దాని ప్రకారం అలా ఎవరైనా విడాకులు తీసుకుంటే మూడు సంవత్సరాల వరకు శిక్ష వేయవచ్చు. ఇతర మతాలకు చెందిన వారి విడాకుల వివాదాన్ని సివిల్ కేసులుగా పరిగణించి ముస్లిం పట్ల క్రిమినల్ కేసుగా పరిగణించటాన్ని మాత్రమే సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తున్నది తప్ప మూడుసార్ల తలాక్‌ను సమర్థించలేదు. సిఎం పినరయి విజయన్ దాన్నే చెప్పారు తప్ప ముస్లింలను సంతుష్టీకరించలేదు.

వృత్తిని బట్టి కులం అన్నారు అంటారు. ఇప్పుడు కులవృత్తులు లేకున్నా, సదరు వృత్తులు చేయకున్నా అదే కులాలతో పిలుస్తున్నారు, కించపరుస్తున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ అధిపతి మోహన్ భగవత్ సెలవిచ్చినట్లుగా కులాలను సృష్టించింది పండితులు (బ్రాహ్మలు కాదు మేధావులని తరువాత వివరణ ఇచ్చుకున్నారు) అన్నదాని ప్రకారం ఉనికిలో ఉన్న కులాలను ఏం చేస్తారో కూడా చెప్పాలి కదా! వాటి గురించి ఎందుకు మాట్లాడటం లేదు. వాటి మీద చట్టాలను ఎందుకు చేయటం లేదు. కులాలను, వివక్షను, కొందరిని కించపరిచే వాటిని సమర్థించే మనుస్మృతి, ఇతర పురాణాలను సమర్థించటాన్ని క్రిమినల్ నేరంగా పరిగణిస్తారా? వాటిని ప్రచురించి ప్రచారం చేసే వారి మీద ఎలాంటి చర్యలు తీసుకుంటారు? సీపీఐ(ఎం) ప్రారంభిం చిన నెల రోజుల యాత్రలో కేంద్రం అనుసరిస్తున్న వైఖరిని జనం ముందుకు తీసుకు వెళుతున్నారు. వివిధ అంశాలను ప్రస్తావిస్తున్నారు.

- సత్య

ప్రేమను మాటల్లో చెప్పండి



నచ్చినవి చేసిపెట్టడం, అడగకుండానే అన్నీ సమకూర్చడం అంతెందుకు తప్పు చేసినప్పుడు వేసే దెబ్బ.. ప్రతిదీ మనం పిల్లలపై చూపే ప్రేమే. కానీ ఈతరం చిన్నారులకు ఈ తరహా ప్రేమ అర్థమవుతుందా? అందుకే చూపడం కాదు.. మాటల్లో చెప్పమంటున్నారు నిపుణులు..

- బోసినవ్వుల నుంచి వాళ్లు చెప్పే కబుర్ల వరకు ప్రతీదీ అపురూపమే. అది మన మనసులో అనుకుంటే సరిపోదు. 'నా జీవితంలో సంతోషం నింపావు. నా బంగారు కొండవి' అంటూ చెప్పేయండి. వాళ్ల సంబరం మీకే అర్థమవుతుంది. అర్థం చేసుకునే వయసు లేకపోయినా 'అమ్మ ఆనందంగా' ఉన్నదైనా తెలుస్తుంది.
- మనం కోపంగా ఉన్నప్పుడు చుట్టేసుకోవడం, పనిలో సాయం చేయడం.. ఇవీ వాళ్ల ప్రేమను మీకు చూపే మార్గాలే. చెప్పిన మాట విన్నా.. బుద్ధిగా నడుచుకున్నా మెచ్చుకోండి. భవిష్యత్తులో మెప్పుకోసమైనా కొనసాగిస్తారు. స్నేహితులొచ్చినప్పుడు వాళ్ల పిల్లలను పొగడటం.. మనవాళ్ల తప్పులు ఎంచడం చేస్తుంటాం కదా! అలా చేయకుండా వాళ్ల నైపుణ్యాలు, అర్థం చేసుకునే తీరు వంటివి చెప్పండి. ఇవీ వాళ్లను మంచి మార్గంలో నడిచేలా చేసేవే!
- మౌనంగా చేసుకుంటూ వెళ్లడం కాదు. 'చూడు.. నీకిది ఇష్టమని గుర్తుంచుకొని మరీ తెచ్చా, నువ్వంటే నాకు చాలా ఇష్టం. అందుకే నీతోనే ఉండాలని, ఆడుతోంటే చూడటానికి వచ్చా' అంటూ ప్రేమని మాటల్లో చెప్పండి. భద్రతే కాదు.. అన్నీ మనసు విప్పి పంచుకోవడమూ అలవాటు చేసిన వారవుతారు.
- చిన్నగా ఉన్నప్పుడు బుగ్గలు గిల్లి ముద్దు చేయడం, ఆడటం లాంటివి చేస్తాం. పెద్దయ్యాక ప్రేమగా దగ్గర కూర్చోబెట్టుకొని మాట్లాడటమే మానేస్తాం. 'పెద్దదానివయ్యాం, ఇంకా చిన్నపిల్లవా' అని మనం అన్నా.. చిన్నగా ఉన్నప్పుడే ప్రేమ, పెద్దయ్యాక అమ్మానాన్నలకు నచ్చం అనే అభిప్రాయానికి వస్తారట. రూపురేఖలపైనా అసంతృప్తి ఏర్పడుతుందట అప్పుడప్పుడైనా మెచ్చుకుంటూ ఉండటం మరవొద్దు. ✿

మురికివే వాడుతున్నారా?



వివిధ రకాల గృహోపకరణాలు, ఇతర వస్తువుల్ని మైక్రోఫైబర్ క్లాత్ లేదంటే కాటన్ క్లాత్‌తో శుభ్రం చేయడం మనకు అలవాటే! అయితే పని పూర్తయ్యే సరికి అవి మురికిగా తయారవుతాయి. వాటిని సాధారణ డిటర్జెంట్‌తో ఉతికి ఆరేసి తిరిగి వాడుకోవడం చాలామంది చేసే పని. అయితే ఇలా పైపైన ఉతకడం వల్ల అవి పూర్తిగా శుభ్రపడవు.. సరికదా.. వాటిపై బ్యాక్టీరియా వృద్ధి చెందే ప్రమాదమూ లేకపోలేదు. అలాగే వాటి నుంచి అదో రకమైన వాసన కూడా వస్తుంటుంది. అందుకే అలాంటి మురికి క్లాత్స్, టవల్స్‌ని ప్రత్యేకంగా శుభ్రం చేయాల్సి ఉంటుంది. వేడి నీళ్లలో టేబుల్‌స్పూన్ వెనిగర్ వేసి ఈ క్లాత్స్‌ని అరగంట పాటు నానబెట్టి.. ఆ తర్వాత ఉతికి ఎండలో ఆరేయాలి. ఇలా ఉతికితే అవి శుభ్రపడడంతో పాటు వాటిపై ఉన్న మరకలు కూడా తొలగిపోతాయి. ఆపై తిరిగి వీటిని ఉపయోగించుకోవచ్చు. ✿

మార్పు రావాలంటే అక్షరమే అసలైన ఆయుధం

బడంటే చచ్చేంత భయాన్ని గుప్పెట్లో పెట్టుకొని బలవంతంగా బయలుదేరేది. ఆటలు అల్లరికి మారు పేరై ప్రతి ఇంటిగడపను ఆత్మీయంగా తొక్కేది. వీధి పిల్లలతో స్నేహం చేస్తూ ఆకలినే మరిచేది. స్వేచ్ఛగా వాడవాడల్లో విహరిస్తూ బొమ్మరిల్లు కట్టుకొనేది. వాగులు వంకలు పొలాలతో దోస్తీకట్టి ప్రకృతిని ప్రేమించేది. మురిపెంగా చంకన ఎత్తుకొని బయలు దేరిన అక్కను విదిలించుకొని ఇంటిదారి పట్టే ప్రయత్నం చేసేది. వారించిన పంతులమ్మ చేతులనే కొరికి ఇంటికి పరుగుతీసేది. పిట్టకొంచెం కూత ఘనమని కొందరు... అల్లరి పిడుగని కొందరు... తేలుకొండి అని మరొకొందరి బిరుదులను నెత్తి మోసేది. ఆమె ఎవరో కాదు నేడు మనకు సుపరిచితమైన అనుశ్రీ కలంతో సాహితీ ప్రస్థానం మొదలుపెట్టిన **అయిత అనిత.**



అనిత మంచిర్యాల జిల్లాలోని చెన్నూరులో పుట్టారు. తల్లి కనకలక్ష్మి, తండ్రి వసంతం. వీరికి ఆరుగురు సంతానం. అందరికంటే అనిత చిన్నది. తండ్రి ఉపాధ్యాయుడిగా పని చేసేవారు. తొమ్మిదేండ్లు వచ్చే వరకు తండ్రి గారాబంతో చిలిపిగా సాగింది ఆమె బాల్యం. నాల్గవ తరగతి పరీక్షలు ముగిసాయి. వేసవి సెలవుల ఆనందం తనివితీరక ముందే పిడుగు లాంటి సంఘటన. "అమ్మ పని మీద ఊరెళ్లింది. నేను వస్తానని మారాం చేసినా ఎందుకో ఇంట్లోనే ఉండమంది. ఆ రోజు అరుగుపై ఆడుకుంటున్నాను. అకస్మాత్తుగా మామయ్య వచ్చి చాప తీసుకురా అన్నాడు. నేను తేలేదు. మరో ఐదునిమిషాల్లో చాపపై నాన్న పడుకున్నారు. ఎందుకో..? నాన్న ఎంత లేపినా లేవనేలేదు. రోజు పడుకునే ముందు నేను పాడే పద్యాలను, అభినయ గేయాలను వింటూ నాతో ముచ్చటించే నాన్న ఆరోజెందుకో నా మాటలు వినకుండానే నిద్రలోకి జారుకున్నారు. అది మామూలు నిద్రలా లేదు శాశ్వత నిద్ర. ఆ విషయం నా మట్టి బుర్రకు అర్థమవడానికి చాలా సమయం పట్టింది. బంధువులంతా చుట్టూ చేరి ఏడుస్తున్నారు. నేను మాత్రం ఏడ్చినట్టు గుర్తులేదు. ఎందుకంటే ఏం జరుగుతుందో తెలుసుకోలేని పసితనం అది. అప్పటి నుండి అమ్మ ప్రతిరోజు ఏడుస్తూనే ఉండేది. ఆమె కను చెలిమలో నీరింకేవే కావు. అశ్రుధారలు చెక్కిలి దాటి ప్రవహిస్తూనే ఉండేవి." అంటూ తండ్రి తనకు దూరమైన రోజులను కన్నీటితో గుర్తు చేసుకున్నారు.




తల్లి మాటల ప్రభావంతో...

అప్పటి నుండి అన్నీ తల్లే. భర్తకు వచ్చే పెన్షన్ డబ్బుతో ఇంట్లోనే ఉంటూ పూలు అల్లుతూ, మిషన్ కుడుతూ పిల్లల్ని పోషించుకున్నారు. తల్లి ఆ పిల్లలకు ఎప్పుడూ ఒకే మాట చెప్తూ ఉండేది. "ఆడ పిల్లైనా, మగపిల్లలైనా ఎవరికాళ్లపై వారు నిలబడాలి. అందుకు చదువే ఉత్తమమైన మార్గం" అని. ఆ మాటలను పూర్తిగా విశ్వసించిన అనిత కష్టపడి చదువుకుంది. ఆ తల్లి బోధనల ఫలితమేమో, ఎదుర్కొన్న పేదరికపు వెతల ప్రభావమేమో ఆమెను ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మలిచాయి. ఓ కవయిత్రిగా చెక్కాయి.

తెలుగుపై మక్కువతో...

అనితకు బాల్యం నుండి తెలుగు పట్ల ఆసక్తి ఎక్కువ. దీనికి కారణం అప్పట్లో తెలుగు పాఠాలు బోధించిన టీచర్. దాంతో చిన్నతనం నుండే కవితలు రాస్తుండేది. 5వ తరగతిలో మొదటి కవిత రాసి నట్టుగా గుర్తు చేసుకున్నారు. 2015లో తెలంగాణ జాగృతి వారు నిర్వహించిన జగిత్యాల జిల్లా స్థాయి కవిసమ్మేళనంలో మొదటిసారి తన కవితను వినిపించారు. 2017 ప్రపంచ తెలుగుమహాసభల సందర్భంగా ధర్మపురిలో జరిగిన కవిసమ్మేళనంతో కవయిత్రిగా సాహితీ ప్రపంచానికి పరిచయం అయ్యారు.



సాహిత్యం దోహదపడుతుంది

'సమాజంలో మార్పు రావాలంటే అక్షరమే అసలైన ఆయుధం. యువతకు మార్గదర్శకం చేయాలన్నా, కనుమరుగవుతున్న సంస్కృతిని రక్షించాలన్నా, మానవ విలువలు కాపాడాలన్నా, మహిళల్లో ఆత్మవిశ్వాసం నూరిపోసి సాధికారత సాధించాలన్నా సాహిత్యం దోహదపడుతుంది. మనం రాసే ఏ ఒక్క వాక్యమైనా, ఏ ఒక్క మనిషినైనా మార్చగలదు. వ్యక్తిత్వ పరిపుష్టికి, అనుబంధాల పటిష్టతకు, నవసమాజ నిర్మాణానానికి సాహిత్యం చాలా అవసరమని' ఆమె అభిప్రాయం.

2018 నేటి కవిత వాట్సప్ ద్వారా ఆమెలోని కవిత్వ సృజన మరింత పుంజుకుంది. తాను రాయడమేకాకుండా జగిత్యాలలో కళాశ్రీ సాహితీ వేదిక ఆధ్వర్యంలో జాతీయ శతాధిక మహిళా కవిసమ్మేళనం, పుస్తకావిష్కరణలు, కవుల జయంతులు, సాహితీ సమాలోచనలు వంటి వివిధ సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఏదో తెలియని ఉత్తేజం



మనసు స్పందించినప్పుడల్లా ఏదో రాయాలని మనసు తపిస్తుంటుంది. అంతే పదాలు అలా కలం నుండి జాలువారుతూనే ఉంటాయి. పాఠశాల, కళాశాల స్థాయిలో ఉన్నప్పుడు తన స్నేహితుల పుట్టినరోజులకు, వీడ్కోలప్పుడు ఆటోగ్రాఫ్‌లుగా కవితలు రాసి వారికి ఇస్తూ ఉండేవారు. శ్రీశ్రీ కవితలు చదువుతున్నప్పుడు అనితలో ఏదో తెలియని ఉత్తేజం కలిగేది. యువత, మహిళల సమస్యలు, సాధికారతపైనే ఎక్కువగా ఆమె కవిత్వం ఉంటుంది.

సాహిత్యం చాలా అవసరం

పండుగలు, కవుల జయంతులు, వర్ధంతులతో పాటు వివిధ సందర్భాలలో వ్యాసాలు రాస్తుంటాను. అవి అనేక పత్రికల్లో ప్రచురింపబడ్డాయి కూడా. అలాగే 3000లకు పైగా వచన కవితలు, వివిధ ప్రక్రియల్లో రచనలు చేశారు. వీటిలో కొన్నింటిని ఎంపిక చేసుకుని ఇప్పటి వరకు నాలుగు పుస్తకాలు ప్రచురించారు. అవి మన పండుగలు (వ్యాస సంపుటి), రాయంచరత్నం (ఆటవెలదుల నక్షత్రమాల), జీవన సౌరభం (త్రైతికాలు), ఆగిపోకు (వచన కవిత్వం). వీటిని అచ్చువేయడంలో తన భర్త మోటూరి శ్రీనివాస్ సహకారం మరువలేనిదని చెబుతారు ఆమె. రాయడం, ఉద్యోగం, కుటుంబం ఈ మూడింటిని సమన్వయం చేసుకోవడమంటే అంత సులభమైన విషయం కాదు.



అయితే ఒక ప్రణాళిక ద్వారా మూడింటిని సమన్వయ పరుచుకోవచ్చంటున్నారు అనిత. అవసరమైన దగ్గర కుటుంబ సభ్యుల సహకారం తప్పక తీసుకుంటారు.

పేద విద్యార్థులకు అండగా...

"విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసి, సంస్కృతి, సంప్రదాయాల, మానవ విలువలను పెంచి మూర్తిమత్వ పౌరులుగా తీర్చిదిద్దడం. సమాజ మార్పును కాంక్షించడం. యువతకు మహిళలకు స్ఫూర్తి నివ్వడం" ఒక రచయితగా, ఉపాధ్యాయురాలిగా తన కర్తవ్యం అంటున్నారు అనిత. ముఖ్యంగా పేద విద్యార్థులకు సహాయం చేయాలనేది ఆమె లక్ష్యం. ఎందుకంటే విద్యార్థి దశలో వారికి చేయూతనందిస్తే అవకాశాలను అందిపుచ్చుకొని, భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకుంటారని ఆమె నమ్మకం. "ప్రతి ఒక్కరికి ఒక లక్ష్యమంటూ ఉండాలి. ఆ లక్ష్యాన్ని చేరడానికి ఆత్మవిశ్వాసమే తోడుగా నిరంతరం కృషి చేయాలి. ఎంత కష్టమైనా మంచిదారిలోనే నడుస్తూ నలుగురికీ ఆదర్శంగా ఉండాలి. ముఖ్యంగా మహిళలు సమస్యవచ్చినప్పుడు సహనంతో పాటు ధైర్యంగా ముందడుగువేయాలి. యువత వ్యసనాలకు లోనుకాకుండా చదువుపై శ్రద్ధవహిస్తూ విలువలు, సంస్కృతి సంప్రదాయాలను అలవరుచుకోవాలి" అంటూ ఆమె తన మాటలు ముగించారు.

- సలీమ

ఖర్గే చేతికి సర్వాధికారాలు

రాయ్‌పూర్ : కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి సభ్యులందరినీ నామినేట్ చేసే అధికారాన్ని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కట్టబెడుతూ పార్టీ స్టీరింగ్ కమిటీ శుక్రవారం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నది. సీడబ్ల్యూసీకి ఎన్నికలు అవసరం లేదని అభిప్రాయపడింది. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో కాంగ్రెస్ 85వ ప్లీనరీ సమావేశాల్లో ఈ నిర్ణయం తీసుకున్నది.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ మాట్లాడుతూ, సీడబ్ల్యూసీ ఎన్నికల గురించి కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ స్వేచ్ఛగా, అరమరికలు లేకుండా చర్చించిందన్నారు. సీడబ్ల్యూసీ సభ్యులందరినీ నియమించే అధికారాన్ని పార్టీ అధ్యక్షుడు ఖర్గేకు అప్పగించాలని స్టీరింగ్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందన్నారు. స్టీరింగ్ కమిటీ సమావేశంలో 45 మంది సభ్యులు (అందరూ) పాల్గొన్నారని తెలిపారు. వీరిలో కొందరు సీడబ్ల్యూసీ ఎన్నికలకు అనుకూలంగా, మరికొందరు వ్యతిరేకంగా తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ పోషించాల్సిన పాత్రను దృష్టిలో ఉంచుకుని, రాజకీయ సవాళ్లను ఎదుర్కొవాలని నిర్ణయించింది. అందువల్ల ప్రస్తుతానికి సీడబ్ల్యూసీకి ఎన్నికలు నిర్వహించరాదని నిర్ణయించినట్టు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ ప్రధాన మంత్రులను సీడబ్ల్యూసీలో నియమిస్తారన్నారు. సీడబ్ల్యూసీలో 50 శాతం పదవులను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలు, మైనారిటీలు, యువతకు కేటాయించినట్టు తెలిపారు. స్టీరింగ్ కమిటీ తీసుకున్న ఈ ఏకగ్రీవ నిర్ణయాన్ని ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులంతా మద్దతిస్తారనే సంపూర్ణ విశ్వాసం తమకు ఉన్నదని చెప్పారు.

స్టీరింగ్ కమిటీ సమావేశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ హాజరయ్యారు. అంతకుముందు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, "మీరు మీ భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించండి, సమిష్టి నిర్ణయం తీసుకోండి అని నేను కాంగ్రెస్ అధ్యక్షుడిగా కోరుతున్నాను. మీరు ఏ నిర్ణయం తీసుకున్నా అది నా నిర్ణయం, ప్రతి ఒక్కరి నిర్ణయం అవుతుంది" అని తెలిపారు.

లైఫ్ సైన్స్‌లో హైదరాబాద్ టాప్

(మొదటిపేజీ తరువాయి)

కంపెనీలు ఉన్నాయని తెలిపారు. ప్రపంచంలోనే మూడింట ఒక వంతు వ్యాక్సిన్ల ఉత్పత్తి తెలంగాణలోనే జరుగుతున్నదని వెల్లడించారు. దేశీయ ఔషధ ఎగుమతుల్లో 30శాతం, ఏపీఐ ఉత్పత్తిలో 40శాతం, ఏపీఐ ఎగుమతుల్లో 50శాతం తెలంగాణ నుంచే జరుగుతుందన్నారు. లైఫ్‌సైన్స్ రంగంలో ప్రపంచ హబ్‌గా హైదరాబాద్ అవతరించిందని చెప్పారు. హైదరాబాద్ ఫార్మాసిటీ వరల్డ్ లార్జెస్ట్ హబ్‌గా నిర్మాణం జరుగుతున్నదని తెలిపారు. ఏడేండ్లలోనే మూడు బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు వచ్చాయని వివరించారు. నగరంలో 20కిపైగా లైఫ్‌సైన్సెస్, మెడ్‌టెక్ ఇంక్యుబేటర్లు ఉన్నాయని తెలిపారు. లైఫ్‌సైన్సెస్ రంగం బలోపేతానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలో అనేక చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. శాస్త్రవేత్తలు, మేధావులు ఏకమై వైద్య సేవలందించేందుకు కృషి చేయాలని సూచించారు. 2023కుగాను 'జీనోమ్ వ్యాలీ' ఎక్సలెన్స్ అవార్డును ప్రొఫెసర్ రాబర్ట్ లాంగర్‌కు అందజేయనున్నామని మంత్రి తెలిపారు.

టీఎస్ సెట్ పరీక్ష తేదీని మార్చండి

- ఓయూ వీసీకి సంతోష్‌కుమార్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించే మార్చి 13న టీఎస్ సెట్ కూడా జరుగుతున్నందున ఆ పరీక్ష తేదీని మార్చాలని టీఎస్‌టీసీఈఏ అధ్యక్షులు, ఎమ్మెల్సీ అభ్యర్థి అయినేని సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సెట్ చైర్మెన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) వీసీ డి రవీందర్, రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణను శుక్రవారం ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు. టీఎస్ సెట్‌ను మార్చి 13,14,15 తేదీల్లో నిర్వహించనున్నట్టు షెడ్యూల్‌ను ప్రకటించారని గుర్తు చేశారు. అయితే టీఎస్ సెట్‌కు కొంత మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా హాజరవుతారని తెలిపారు. ఒకేరోజు ఎమ్మెల్సీ ఎన్నికలు, ఆ పరీక్ష ఉండడం వల్ల వారు ఇబ్బందులు పడే అవకాశముందని పేర్కొన్నారు. అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్ష తేదీని మార్చాలని కోరారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి

(మొదటిపేజీ తరువాయి)



నాటి ప్రభుత్వ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎస్,జేకేకేటీ ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. బుల్‌డోజర్‌లతో కూడిన బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్‌లో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ఏఐకేఎస్, జమ్మూ కాశ్మీర్ కిసాన్ తెహ్రీక్ (జేకేకేటీ) ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. ఈ ఆందోళనకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు యూసఫ్ తరిగామి, ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, ఐద్వా ఢిల్లీ అధ్యక్షురాలు మైమూనా మొల్లా, ఎస్‌ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిస్వాస్, జేఎన్‌యూఎస్ యూ అధ్యక్షురాలు ఐషీ ఘోష్ సంఘీభావం తెలిపారు.

సీతారాం ఏచూరి మాట్లాడుతూ... ఎన్నో తరాలు అలాంటి భూముల్లోనే ఉంటూ వాటిని సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాయని అన్నారు. ఈ నివాసాలను క్రమబద్ధీకరించాలనీ, రైతుల భూమి హక్కులను పరిపాలన విభాగం రక్షించాలని డిమాండ్ చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ బుల్డోజర్లను ఉపయోగించి పేద ప్రజలకు ఎలాంటి పరిహారం చెల్లించకుండా భూమి నుంచి ఖాళీ చేయిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూమిపై 30 ఏండ్లకు పైగా నిరంతరాయంగా ఆధీనంలో ఉన్నవారు క్రమబద్ధీకరణకు హక్కులు పొందవచ్చని సుప్రీం కోర్టు ఆదేశాలున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ భూమిలో నివాసితుల హక్కులను గుర్తిస్తూ 1924 నుంచి ఇప్పటి వరకు అనేక ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్‌లు ఉన్నాయని తెలిపారు.

ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్, జేకేకేటీ ప్రధాన కార్యదర్శి జహూర్ అహ్మద్ మాట్లాడుతూ ముందున్న అన్ని భూ చట్టాలను రద్దు చేసి, జమ్మూ కాశ్మీర్ వెలుపల ఉన్నవారికి భూమిని కొనుగోలు చేయడం సులభతరం చేశారని విమర్శించారు. జమ్మూ, కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఎల్జీ పరిపాలనా అధికారులు వివిధ జిల్లాల్లో వందలాది మంది పేద రైతులు, చిన్న ఉత్పత్తిదారులపై బుల్డోజర్లను ఉపయోగించి బహిష్కరించి వేధిస్తున్నారని దుయ్యబట్టారు. ఇండ్ల నుంచి బలవంతంగా తొలగించి, భూమిని గుంజుకుంటున్నారని విమర్శించారు. దశాబ్దాలుగా సాగు చేస్తున్న ప్రభుత్వ భూమిపై ఆధారపడిన గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులకు, భూనిర్వాసితులకు నష్టం కలిగించే ఇలాంటి చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఆధ్వర్యంలోని ప్రస్తుత పరిపాలన (నిర్వాసితులను భూ కబ్జాదారులుగా ముద్రవేయడం అన్యాయమే కాకుండా పూర్తిగా తప్పుదారి పట్టించేదని విమర్శించారు. ఇలాంటి చట్టవ్యతిరేక చర్యలను రైతులు, ప్రజలు సాధారణంగా సహించలేరని, రానున్న రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని రైతుల భూమి, జీవనోపాధిపై వారి హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏఐకేఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు. అటవీ హక్కుల చట్టం అమలును నిర్ధారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్ అంతటా రైతులు నిరసనలు చేస్తున్నారని, ఈ నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీలు కూడా రంగంలోకి దిగాయని పేర్కొన్నారు. ధర్నాలో ఏఐకేఎస్ కోశాధికారి పి.కృష్ణ ప్రసాద్, ఏఐకేఎస్ ఉపాధ్యక్షుడు ఇంద్రజిత్ సింగ్, జేకేకేటీ ప్రాంతీయ కార్యదర్శి కిషోర్ కుమార్, ఏఐకేఎస్ హర్యానా రాష్ట్ర కార్యదర్శి సుమిత్ దలాల్, జమ్మూ కాశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్ కి చెందిన రైతులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మోడీ సర్కార్ విధానాల రూపకల్పన చేసిందని ధ్వజమెత్తారు. నూతన పెన్షన్ విధానానికి భూమికగా ఉన్న పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని తక్షణ ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అలాగే నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా వచ్చిన పెన్షన్ లేని నూతన పెన్షన్ విధానం భవిష్యత్తులో ఉద్యోగులకి ఆర్థిక నష్టాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎన్ఎస్డీఎల్ లో మదుపు చేసిన సొమ్మును తిరిగి రాష్ట్రాలకు చెల్లించలేమని చెప్పటంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భవిష్యత్‌లో సీపీఎస్ ను రద్దు చేయకుండా రాష్ట్రాలను నియంత్రించే విధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని విమర్శించారు. రాజ్యాంగ విలువలను, జాతీయ సమైక్యత భావాలను నేర్పాల్సిన విద్యకు భిన్నంగా, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్య వ్యాపారం చేయటం తగదన్నారు. విద్యను ప్రోత్సహించకుండా.. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలనుకోవటం సరికాదనీ, దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయకుండా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వ విధానాలను విమర్శించారు. వెంటనే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్టీఎఫ్ఐ జాయింట్ జనరల్ సెక్రెటరీ సుకుమార్ పైన్, కోశాధికారి ప్రకాష్ చంద్ర మొహంతి మాట్లాడుతూ డిమాండ్లు నెరవేర్చకుంటే రాష్ట్రపతికి లక్షలాది మంది ఉపాధ్యాయుల సంతకాలతో కూడిన మెమోరాండం అందజేస్తామని స్పష్టం చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చే వరకు ఉపాధ్యాయుల దేశవ్యాప్త ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఎస్టీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.టి.శివరాజన్, మోహన్‌దాస్ పండిట్, ఎస్. మయిల్, మహవీర్ సిహాగ్, బినోద్ బిహారీ పాణిగ్రాహి, చారులత మహాపాత్ర , జాతీయ కార్యదర్శి బద్రున్నిసా, మహ్మద్ అల్లావుద్దీన్, కృష్ణ ప్రసన్న భట్టాచార్య, నాగేంద్ర సింగ్, సాయిబల్ రాయ్, ధర్మేంద్ర సింగ్ ఎ. శంకర్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు యూసఫ్ తరిగామి, జేఎన్‌యూ ఎస్‌యూ అధ్యక్షురాలు ఐషీఘోష్ సంఘీభావం తెలిపారు.

తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా హాజరు

ఎస్టీఎఫ్ఐ పిలుపు మేరకు పార్లమెంట్ మార్చ్‌కు మద్దతు తెలుపుతూ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి వందలాది మంది ఉపాధ్యాయులు హాజరు అయ్యారు. తెలంగాణ నుంచి టి.యూటీఎఫ్ నేతలు బి.కోటేశ్వరరావు, బి.కళ్యాణి, ఎం. విజయలక్ష్మి, కె.రమేష్, వి.కొండలరావు, ఎ.చక్రవర్తి, బి.ప్రామాణిక్, బి.సైదులు, డి.భీమ్ శంకర్ , ఆంధ్రప్రదేశ్ నుంచి యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎస్ కుసుమకుమారి, రాష్ట్ర కోశాధికారి బి. గోపి మూర్తి, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు పిఎస్ విజయరామరాజు, డి అపర్ణ, ఎం శ్రీలక్ష్మి సి హెచ్ పట్టాభి రామయ్య, కె. కమల కుమార్, ఎస్. రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు ఇవే..

- నూతన విద్యా విధానం (ఎన్ఈపీ)-2020ని రద్దు చేయాలి. అందరికీ ఉచిత, నిర్బంధ, నాణ్యమైన విద్యను అందించాలి.
- నూతన పెన్షన్ పథకం(ఎన్పీఎస్), పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) రద్దు, పాత పెన్షన్ పథకం (ఓపీఎస్) అమలు చేయాలి.
- అన్ని తాత్కాలిక, అడ్‌హాక్, కాంట్రాక్ట్, టర్మ్ బేసిస్ టీచర్లు, ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలి.
- విద్యా హక్కు చట్టాన్ని 12వ తరగతి వరకు పొడిగించాలి. ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయాలి.
- రూ. 7.50 లక్షలు ఆదాయం వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలి. రూ.2.5 లక్షలు వరకు స్టాండర్డ్ డిటెక్షన్ ఉండాలి. 80 సిసి మినహాయింపు రూ. 3 లక్షల వరకు ఉండాలి.

ఉక్రెయిన్ తీర్మానానికి భారత్ దూరం

ఐక్యరాజ్యసమితి : రష్యా సైనిక చర్యను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితిలో ఉక్రెయిన్ ప్రవేశపెట్టిన తీర్మానానికి భారత్ మరోసారి దూరం పాటించింది. ప్రస్తుత ఓటింగ్‌లో మరో 31 దేశాలు ఇదే వైఖరిని పాటించాయి. తమ దేశంలో శాంతిని నెలకొల్పే ముసాయిదా తీర్మానం విషయంలో సహకారం అందించాలని ఉక్రెయిన్ చేసిన విజ్ఞప్తికి భారత్ నుంచి సానుకూలత లభించలేదు. ఐక్యరాజ్యసమితిలో గురువారం ఉక్రెయిన్ ప్రవేశపెట్టిన శాంతి ప్రణాళిక ముసాయిదాపై జరిగిన ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించడంలో, శాంతి నెలకొల్పడంలో భారత్ కీలక పాత్ర పోషించాలని ఇదివరకు ఫ్రాన్స్ కోరింది. ఈమేరకు ఫ్రాన్స్ దౌత్య బృందం గట్టిగానే ప్రయత్నించింది. కానీ భారత్ ఇప్పటివరకూ రష్యా అనుకూల వైఖరినే కొనసాగిస్తోంది. ఐరాస ఛార్టర్‌లోని సూత్రాలకు అనుగుణంగా శాశ్వత శాంతి స్థాపన నిమిత్తం శాంతి ప్రణాళికను ఉక్రెయిన్ సిద్ధం చేసింది. ఈ దేశంపై రష్యా సైనిక చర్య చేపట్టి ఏడాది గడిచిన నేపథ్యంలో దానిని గురువారం 193 సభ్యుల జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ ముసాయిదా తీర్మానానికి 141 మంది అనుకూలం గా ఓటేయగా..7 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. 32 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. అందులో భారత్ ఒకటి. ఈ శాంతి ప్రణాళికను ప్రవేశపెట్టడానికి ముందు ఉక్రెయిన్ నుంచి భారత్‌కు ఫోన్ వచ్చింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయ అధిపతి యాండ్రీ యెర్మాక్ బుధవారం ఫోన్లో మాట్లాడారు. తీర్మానం విషయంలో అనుకూలంగా ఓటు వేయాలని కోరారు.

అధ్యాపకుల్లేని పీజీ కళాశాలలు

(మొదటిపేజీ తరువాయి)

స్థానికంగా ఎయిడెడ్ కాలేజ్‌లో నడిచింది. తరువాత సొంత భవనం నిర్మాణం చేపట్టారు. ఇక్కడ ఎంబీఏ కోర్సు మాత్రమే నడుస్తోంది. ఇది సెల్ఫ్ ఫైనాన్స్. గతంలో ఉన్న ఎంసీఏ కోర్సును ఎత్తేశారు. ఇద్దరు కాంట్రాక్టు అధ్యాపకులు, ఇద్దరు పార్ట్ టైమ్ అధ్యాపకులు పనిచేస్తున్నారు. ఐదుగురు నాన్ టీచింగ్ సిబ్బంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. కొత్త కోర్సులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఓయూ పీజీ కాలేజీ, మిర్జాపూర్..

మెదక్ జిల్లా మిర్జాపూర్‌లో 1980లో 2 కోర్సులతో పీజీ కాళాశాల ప్రారంభమైంది. ఈ సంవత్సరం మరొక కోర్సు ప్రారంభమైంది. 43 ఎకరాల భూమితోపాటు సొంత భవనాలు, విద్యార్థులకు వసతి గృహం, ఉద్యోగుల క్వార్టర్స్, గెస్ట్ హౌస్ ఉంది. కో ఎడ్యుకేషన్ కావాలని స్థానికులు కోరుతున్నారు. ఈ క్రమంలో ఓయూ అధికారులు తాజాగా కో ఎడ్యుకేషన్‌గా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ఐదుగురు కాంట్రాక్టు అధ్యాపకులు, మిగతా వార పార్ట్ టైమ్‌లో పనిచేస్తున్నారు. నాన్ టీచింగ్‌లో మొత్తం 14 మంది పనిచేస్తుండగా, వారిలో ఐదుగురు రెగ్యులర్, ఇద్దరు టైం స్కేల్, ఏడుగురు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్సే దిక్కు..

గతంలో పీజీ కాలేజీలు ప్రారంభమయ్యాక రెగ్యులర్ అధ్యాపకులు ప్రిన్సిపాల్‌గా ఉంటే ప్రిన్సిపాల్‌గానే వ్యవహరించేవారు. కాంట్రాక్టు అధ్యాపకులు ప్రిన్సిపాల్‌గా ఉంటే వారిని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా అని సంభోదించే వారు. వీరికి పనిలో కొంత వెసులుబాటు, నెలకు రూ.500 ప్రిన్సిపాల్ అలవెన్స్ ఉండేది. 2022 జనవరి నుంచి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హోదాను కో ఆర్డినేటర్‌గా మార్పు చేసి, రూ.500 అలవెన్స్ తొలగించారు. కానీ స్కాలర్‌షిప్, బస్‌పాస్‌లు, టీసీలు, బోనఫైడ్ సర్టిఫికేట్స్ జారీ చేసే విషయంలో మాత్రం ప్రిన్సిపాల్‌గా సంతకం చేసి స్టాంప్ వేయాల్సి ఉంది. కో ఆర్డినేటర్ స్టాంప్ వేయడం వల్ల విద్యార్థులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. బస్ పాస్, స్కాలర్ షిప్ తిరస్కరణకు గురైనట్టు సమాచారం.

పీజీ కళాశాలల అభివృద్ధికి కృషి

ఓయూ జిల్లా పీజీ కాలేజీల డైరెక్టర్ ప్రొ. వై.జయప్రకాష్ రావు

ఓయూ పరిధిలోని పీజీ కళాశాలల అభివృద్ధి కోసం వీసీ కృషి చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుని వాటిని మరింత అభివృద్ధి చేస్తాం. అతి త్వరలోనే సిద్దిపేట వసతి గృహాలను ప్రారంభిస్తాం. జోగిపేట్‌లో సొంత భవనం నిర్మాణం కోసం, తక్కువగా అడ్మిషన్స్ ఉన్న కోర్సులను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటాం. నర్సాపూర్ పీజీ కళాశాలకు సొంత భవనం నిర్మాణం కోసం కృషి చేస్తున్నాం. కొత్త కోర్సులు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. వికారాబాద్‌లో ఎంసీఏ కోర్సు ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పీజీ కళాశాలల వెబ్‌సైట్‌ను త్వరలోనే ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

ఆశా వర్కర్స్ యూనియన్ మీర్‌పేట్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మీర్‌పేట్

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పిహెచ్సి నూతన కమిటీని సీఐటీయూ బాధ్యులు పెంటయ్య ఆధ్వర్యంలో బాలాపూర్ పీహెచ్‌సీ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలుగా లీలావతి, ప్రధాన కార్య దర్శిగా టీ భాగ్యలక్ష్మి, కోశాధికారిగా బి సుజాత, కమిటీ సభ్యులుగా ఎం సుజాత, డి బాలమని, డి సుమలత, వరలక్ష్మి, హేమ లత, అనిత, రజినిలు ఎన్నికయ్యారు. ప్రజా సంఘాల బాధ్యులు యాదయ్య పాల్గొన్నారు.

కిరాణా దుకాణంలో చోరీ

- సిగరెట్ కోసం వచ్చి నగదు, పుస్తెలతాడు అపహరణ

నవతెలంగాణ-హయత్ నగర్

ఒంటరి మహిళను అదును చూసుకుని ఆమె మెడలో ఉన్న గొలుసు,దుకాణంలో ఉన్న నగదు ను ఇద్దరు గుర్తు తెలియని యువకులు అపహరించిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి కాలనీ ఫేస్1 లో నివాసం ఉంటున్న పసుల స్వర్ణలత, శివ సాయి కిరాణా దుకాణంలోఉన్న సమయంలో ఇద్దరు యువకులు ద్వీ చక్ర వాహనంపై మాస్క్ లు ధరించి వచ్చి దుకాణం వద్ద ఆగారు. ఒక వ్యక్తి దుకాణంలోకి వెళ్లి సిగరెట్ తీసుకుంటుండగా మరో వ్యక్తి దుకాణంలోకి దూరి కౌంటర్ లో ఉన్న 5వేల నగదు తో పాటుగా ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును తీసుకుని తెంపుకొని పారిపోయాడు. ఈ క్రమంలో కొంత దూరం వెళ్ళాక అది నకిలీ అని తెలిశాక దానిని వదిలేసి అక్కడికి నుండి పరారయ్యారు. పోలీసులు ఫిర్యాదు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

'మత్తు'పై ఉక్కుపాదం

- స్థానికంగా సింథెటిక్ డ్రగ్స్ తయారీ
- పాడుబడ్డ కర్మాగారాల్లో దందా
- చెక్ పెడుతున్న హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్సుమెంట్ వింగ్



ఫైల్ ఫోటో

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశవ్యాప్తంగా మత్తు పదార్థాల వాడకం.. డ్రగ్స్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోనూ మత్తు పదార్థాల రవాణాపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎక్కువగా ఆర్థికంగా ఉన్నత వర్గాలు.. సెలబ్రిటీల పిల్లలు మత్తు పదార్థాలకు ఎక్కువగా బానిసలుగా మారుతున్నారు. దాంతో మత్తు పదార్థాల వాడకం, యువత తప్పుదోవ పడుతున్న వైనంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ కు అలవాటుపడిన యువత తరచూ నేరాలకు పాల్పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. డ్రగ్స్, గంజాయి వినియోగం పెరుగుతున్నట్టు పోలీసులు గుర్తించారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్సుమెంట్ వింగ్ వీటికి చెక్‌పెడుతున్నారు. అయితే నగరంలో డ్రగ్స్ విక్రయదారులు, సరఫరా దారులు, డీలర్లపై ప్రత్యేక నిఘాపెట్టడంతో స్మగ్లర్లు రూటు మార్చారు. పాడుపబడ్డ కార్మాగారాలు, జనసంచారం లేని ప్రాంతాలు, ల్యాబ్‌లో మెటమైసిన్ సింథెటిక్ డ్రగ్స్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను తయారు చేస్తూ సరఫరా చేస్తున్నారు. ఇదే తరహాలో ఇటీవల ముంబయి నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తరలిస్తున్న మూడు ముఠాలను పోలీసులు అరెస్టు చేశారు. దాంతో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూశాయి. మత్తులో ఉంచి అమ్మాయిలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నట్టు తెలిసింది.

ముంబయి నుంచి హైదరాబాద్

మహారాష్ట్రాకు చెందిన డ్రగ్స్ సప్లయర్ వికాస్ మోహన్ కోడ్మూర్ అలియాజ్ విక్కీ, జునైద్ షేక్‌న షంషుద్దీన్, జతిన్ బాలచంద్ర భలేరావు, జావేద్ షంషైర్ అలి సిద్దిక్‌లు ఒక ముఠాగా ఏర్పాడ్డారు. ఇదిలావుండగా బిల్కిస్ మొహ్మద్ సులేమాన్ షేక్, అలీయాస్గర్ సపుద్దిన్ రాంపురవాలా, ముర్తుజా షేక్ అలియాజ్, మెహ్రాజ్, షైబాజ్‌తోపాటు మరో ముఠా సభ్యులు దేశవ్యాప్తంగా డ్రగ్స్ దందాను కొనసాగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఏజెంట్లను, కంజూమర్లను ఏర్పాటు చేసుకుని అధిక ధరలకు గంజాయి, డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారు. అయితే నగరంలో పోలీసుల నిఘా అధికం కావడంతో ఎవరూ గుర్తించకుండా స్థానికంగా ఉన్న కర్మాగారాలు, మూతపడ్డ ల్యాబ్‌ల్లో అల్ప్రాజోలం, ఎండీఎ, మెటమైన్ తదితర డ్రగ్స్‌ను తయారు చేస్తున్నారు. వాటిని గుట్టుచప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో నగరంలో మూడుముఠాలను అరెస్టు చేశారు. వారి నుంచి నుంచి 110 కిలో గంజాయితోపాటు 244 గ్రాముల ఎండీఎఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

16గంటల వరకు మత్తు... లైంగికదాడులు

సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో స్మగ్లర్లు మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్నారు. ముఖ్యంగా గోవా, ముంబయి తదితర రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు గుట్టుచప్పుడు కాకుండా సరఫరా చేసి యువతీయువకులకు మాదక ద్రవ్యాలను అలవాటు చేస్తున్నారు. కొన్ని డ్రగ్స్ 12 నుంచి 16 గంటల వరకు మత్తులో ఉంచుతున్నాయి. ఈ క్రమంలో కొన్ని ముఠాలు యువతులను డ్రగ్స్‌కు, గంజాయికి బానిసలుగా చేసి మత్తులో ఉన్న సమయంలో వారిపై లైంగిక దాడికి పాల్పడుతున్నారు.

ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదు...

నగరంలో డ్రగ్స్ నివారణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. డ్రగ్స్ మూలాలపై ఆరా తీస్తున్నామని, ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్సుమెంట్ వింగ్ (హెచ్‌న్యూ) ఏర్పాటు చేశామన్నారు. ఈ వింగ్ ఏడాది కాలంలోనే 105కేసులు నమోదు చేశాయన్నారు. అందులో 15 మంది వరకు విదేశీ స్మగ్లర్లు, 200లకుపైగా సప్లయ్‌దారులతోపాటు 1100 మంది వినియోగ దారులను అరెస్టు చేశామన్నారు. ఐవరీకోస్టు, నైజీరియా, సుడాన్ దేశాలకు చెందిన వారిని సైతం అరెస్టు చేశారు. ముంబయిలో డ్రగ్స్ డాన్లతోపాటు డ్రగ్స్ కొనుగోలు దారులు, సరఫరా దారులే కాకుండా వినియోగ దారులను గుర్తించామని తెలిపారు. త్వరలో వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు. ముంబయి పోలీసులు పూర్తిగా సహకరిస్తున్నారని వారి సహకారంతో డ్రగ్స్ సరఫరాను అడ్డుకుంటామని సీపీ తెలిపారు.

గ్రామకంఠం భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలి

- ఇంజాపూర్ గ్రామస్తులు
- భూమిని స్వాధీనం చేసుకోవాలని ధర్నా



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాల్టీ ఇంజపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 7 గ్రామ కంఠం లో 66 గుంటల స్థలంలో 36 గుంటల భూమి కాంగ్రెస్ నాయకులు గుండ్ల పల్లి ధన్ రాజ్ గౌడ్‌కు చెందిందని, మిగిలిన 30 గుంట ల స్థలం భూమిని అధికారాన్ని అడ్డం పెట్టుకొని ధనరాజ్ కబ్జాకు పాల్పడుతున్నాడని, కబ్జాకు గురైన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ శుక్రవారం ఇంజాపూర్ గ్రామస్తులు ఇంజాపూర్ హయత్ నగర్ రహదారిపై ధర్నా నిర్వహించారు. కమిషనర్ కు, ఎమ్మార్వోకు, కబ్జా దారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామకంఠం భూమి కబ్జాకు గురైన విషయం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి, అధికారుల దష్టికి తీసుకెళ్లి నప్పటికీ అట్టి స్థలాన్ని స్వాధీనం చేసుకోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇట్టి స్థలంలో సిరీస్ కెమికల్ ఫ్యాక్టరీ మట్టి పోయడంతో గ్రామంలోని చిన్న పిల్లలు, పెద్దలు అనారోగ్యం పాలవుతున్నారని తెలియజేశారు. కబ్జా చేసిన 30 గుంటల భూమి చుట్టూ హద్దు ఏర్పాటు చేసి నూతన ప్రైమరీ స్కూల్ నిర్మించడానికి ఉపయోగించాలని వారు డిమాండ్ చేశారు. కబ్జాకు పాల్పడిన వారిని నుంచి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని సీపీఐ (ఎం) జిల్లా నాయకులు బి.సామెల్ డిమాండ్ చేశారు. గ్రామస్థులు చేసిన ధర్నాకు సీపీఐ(ఎం) తరుపున మద్దతు తెలిపారు. అధికారులు వచ్చి సమాధానం చెప్పే వరకు ధర్నా ను విరమించేదిలేదని, గత మూడు రోజుల క్రితం కమిషనర్ దృష్టి కి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే సిరీస్ కంపెనీ నుండి తెచ్చి పోసిన మట్టిన తొలగింప చేస్తామని, దీనిపై కాలుష్య నియంత్రణ మండలికి తెలియజేశామని కమిషనర్ సాబేర్ అలీ తెలిపారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తే ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదిలా ఏండగా గ్రామ కంఠ భూమిని కబ్జా చేయలేదని అది తమ తాత ముత్తాతల నుంచి తమ ఆధీనంలో ఉన్నదని, కావాలనే కొంత మంది తమపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని, వైస్ చైర్ పర్సన్ హరిత ధన్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నోముల కష్ణ గౌడ్, కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, నాయకులు పిట్టా సుదర్శన్ రెడ్డి, బొక్క గౌతమ్ రెడ్డి, బొక్క మురళీ ధర రెడ్డి, కమలాకర్ రెడ్డి, నోముల కార్తిక్ గౌడ్, నర్సింహ చారి, కృష్ణ చారి, సందీప్ చారి తదితరులు పాల్గొన్నారు.

ముందుకొచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

- లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమంలో అదనపు డీసీపీ నర్మద



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలు, అమ్మాయిలు లైంగిక వేధింపులకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అదనపు డీసీపీ నర్మద తెలిపారు. మహిళలను మాటల ద్వారా, చేతల ద్వారా, మరే ఇతర మార్గాల ద్వారా అయినా లైంగికంగా వేధించే వారి పట్ల చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నుంచి రక్షణ, వాటిని ఎలా నివారించాలో అవుట్ సోర్సింగ్ మహిళా సిబ్బందికి శుక్రవారం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ విమెన్స్ ఫోరమ్, ఇన్ఫోసిస్ సంయుక్త కార్యదర్శి లతా రామ్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పని ప్రదేశాల్లో మహిళలకు ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల మీద ఫిర్యాదు చేసే విధానాన్ని వక్తలు వివరించారు. వేధింపులు జరిగిన మూడు నెలల లోపు వరకూ బాధితురాలు ఫిర్యాదు చేసే వీలుందన్నారు. బాధితురాలు ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలని అదనపు డీసీపీ తెలిపారు. ఒక వేళ స్వయంగా ఫిర్యాదు చేయలేని స్థితిలో వారి కుటుంబ సభ్యులు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూమిక కలెక్టివ్ స్థాపకురాలు కే.సత్యవతి, ఆర్‌కేఎస్‌సీ చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రితోపాటు సీసీఎంబీ, సీఐపీఈటీ, ఐఐసీటీ, బీపీసీఎల్, రామోజీగ్రూప్స్, ఇన్‌ఫోసిస్, జెన్‌ప్యాక్, అమెజాన్‌తోపాటు తదితర కంపెనీల నుంచి దాదాపు వెయ్యి మంది పాల్గొన్నారు.



నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- బీఆర్ఎస్ నాయకులు ఎండీ సలీం

నవతెలంగాణ-సరూర్‌నగర్

శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారన్ని అందిస్తే ప్రజలు తప్పక ఆదరిస్తారని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ మైనార్టీ నాయకులు ఎండి సలీం అన్నారు. సరూర్ నగర్ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీ -రోడ్ నెం 8 లో ఎండి వసీమ్ ఖాన్ నూతన స్పైసి ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ముఖ్య అతిథులుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఉద్యోగం అని ఆలోచించకుండా సొంత కాళ్లపై నిలబడే విధంగా వ్యాపారం చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ సుదర్శన్ ముదిరాజ్ , యశ్వంత్ రెడ్డి , ఆరుట్ల కిరణ్, సుధాకర్, సోషల్ మీడియా మొగిళ్ళ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌పై పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ-బోడుప్పల్

అధికార బలంతో ఓ కార్పొరేటర్ బెదిరింపులకు పాల్పడుతూ, చంపుతానని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడంటూ ఓ ఎస్టీ నాయకుడు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడం హాట్ టాపిక్ గా మారింది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లిలో నివాసముంటున్న శ్రీను నాయక్ వ్యాపారం చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ విభాగంలో ప్రదానకార్యదర్శిగా కొనసాగుతూ పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఈ క్రమంలోనే ఇటీవల నిర్వహించిన సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు విజయవంతంలో తనదైన పాత్ర పోషించాడు. అయితే తాను సంఘం కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించడం, పలువురి మెప్పు పొందడం, కాకతీయనగర్ కాలనీ కమాన్ వ్యవహారం వివాదాస్పదం కావడం జీర్ణించుకోలేని 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ తనను ఇష్టానుసారంగా బూతులు తిడుతూ, చంపేస్తానని బెదిరింపులకు పాల్పడి భయభ్రాంతులకు గురి చేశాడని శ్రీను నాయక్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన డివిజన్‌లో కలగజేసుకోవద్దని,కాలనీలలో తిరిగితే అంతు చూస్తానంటూ ఫోన్ లో బెదిరింపులకు గురి చేశాడని విలేకరులకు వివరించాడు. ప్రజల ఓట్లతో గెలిచి పదవులు అనుభవిస్తూ ప్రజలపైకి బెదిరింపులకు పాల్పడటం ఏందని ప్రశ్నించాడు. గుండాలాగ ప్రవర్తిస్తున్న కార్పొరేటర్ తో తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మమ్మల్ని ఆదుకోవాలని కోరాడు..

ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని జెడ్పీ రోడ్డులో గల వై జంక్షన్ వద్ద గత ఎనిమిది సంవత్సరాలుగా వీర శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి ఉత్సవాలను డివిజన్ ప్రజల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తున్నామని బీజేపీ డివిజన్ అధ్యక్షులు పి నరేష్ యాదవ్ అన్నారు. గత కొంతకాలంగా ఫ్లెక్సీలతో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, కొన్ని రోజుల క్రితమే శివాజీ జయంతి వేడుకల సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే రాత్రికి రాత్రే జీహెచ్ఎంసి అధికారులు విగ్రహాన్ని తొలగించారని ఆరోపించారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు ఇలా చేయడం దుర్మార్గమని నరేష్ యాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు. అదే ప్రదేశంలో తిరిగి శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వారు జీహెచ్ఎంసి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నర్సింగ్ రావును వారి కార్యాలయం లో కలిసి వినతిపత్రం అందజేశామని వారు తెలిపారు. చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి,మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ మహేశ్వర్ రెడ్డి సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, ఆరుట్ల సురేష్, బీరం అమరేందర్ రెడ్డి, రాధాకృష్ణ సురేష్, మహేందర్, జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరుపై ఎంపీకి ధన్యవాదాలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

జల్‌పల్లి మున్సిపల్ అభివద్ధికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు జీ.రంజిత్ రెడ్డి రూ. 2.87 కోట్ల నిధులు మంజూరు చేయటం పట్ల పహడి షరీఫ్ 13వ వార్డు కౌన్సిలర్ పుష్పమ్మ కొండల్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో కౌన్సిలర్ మాట్లాడుతూ అభివృద్ధిలో జల్ పల్లి మున్సిపల్ వెనుక బడ ఉందని అందుకోసం ఎం.పి.రంజిత్ రెడ్డి ప్రత్యేక నిధులు మంజూరు చేయించారన్నారు. పహాడీషరీఫ్ వాసులు తరపున చేవెళ్ల ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు. రూ. 2.87 కోట్లతో పాటు మరో రూ. 35 లక్షల నిధులు 13వ వారు (పహాడీషరీఫ్)లో సీసీ రోడ్డుకు కేటాయించినందుకు స్థానిక కౌన్సిలర్ పందెం కొండల్ యాదవ్, మహ్మదీయ కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హమీద్ ఖాన్, మాజీ వార్డు మెంబర్లు ఖదీర్, సూర్యకుమార్ గౌడ్, నాయకులు విక్రాంత్ గౌడ్, విశాల్ గౌడ్, మినాజ్, ఇస్మాయిల్, ఆమెర్, అవేజ్ లు ఎంపీ రంజిత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి పూలబొకేను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

'నియోజకవర్గ నిధులను వినియోగించడంలో ఎమ్మెల్యే విఫలం'



నవతెలంగాణ -ఎల్బీనగర్

నియోజకవర్గ నిధులను వినియోగించడంలో ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విఫలమయ్యాడని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అన్నారు. ఓంకార్, నిర్మల దేవి శక్తి కేంద్రాల ఇన్‌చార్జి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శక్తి కేంద్ర కార్నర్ సమావేశానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, సామ రంగారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ బీజేపీ కార్పొరేటర్ల విషయంలో ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలకు పోతున్నారన్నారు. జీహెచ్ఎంసీని దివాళా తీయించిన దగాకోరు ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమన్నారు. రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారం కోసమే అధికార పార్టీలోకి పోతున్నట్టు చెప్పిన ఎమ్మెల్యే ఈ విషయంలో అడుగడుగునా అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు. సమస్య పరిష్కరించకుంటే పదవికి రాజీనామా చేస్తానన్న ఎమ్మెల్యే ఇప్పుడు మునుగోడు ఉప ఎన్నిక సమయంలో మోసం చేయడం కోసమే తప్పుడు 118 జీవోను తీసుకొచ్చారన్నారు. ఆ తప్పుడు జీవోను తీసుకొచ్చినందుకే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సన్మానాలు, అభిషేకాలు చేయించుకున్నాడని ఎద్దేవా చేశారు. ఇపుడు మళ్లీ సవరణలతో కూడిన 118 జీవోను తీసుకొస్తున్నామని మరో నాటకానికి ఎమ్మెల్యే తెర తీశాడన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని రాష్ట్ర ప్రజలకు అందకుండా చేసిన దుర్మార్గపు చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. కేసీఆర్ ప్రభుత్వ తీరు పన్నులు ఫుల్ అభివృద్ధి పనులు నిల్ అన్న చందంగా ఉందన్నారు. 58, 59 జీవోల ద్వారా పేదల నుంచి ముక్కు పిండి మరీ డబ్బులు వసూలు చేసి ఖజానా నింపు కోవాలనే దుర్మార్గపు ఆలోచనలో కేసీఆర్ ప్రభుత్వం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పేదలు రూ.5 లక్షల వరకు ప్రభుత్వ ప్రయివేట్ హాస్పిటళ్లలో ఉచిత వైద్యాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జయ ప్రకాష్, ఆనంద్ కుమార్, రామ్ రెడ్డి, లక్ష్మి ప్రసాద్, శ్రీధర్ రెడ్డి , శరత్, శివ రామ్ , సాయి వివేక్ , తమ్మిశెట్టి వివేక్ ,పళ్ళ శ్రీ లక్ష్మి, జయ, లక్ష్మి పాల్గొన్నారు.

అసంపూర్తిగా నిలిచిపోయిన వరద కాలువ నిర్మాణ పనులు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

గతేడాది రాష్ట్ర పురపాలక,ఐటి శాఖ మంత్రి కేటీఆర్ చే శంకుస్థాపన జరిగిన అభివృద్ధి పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిడి శూరకర్ణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో అన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నదని, వరద కాలువ నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. మంత్రి చేసిన శంకుస్థాపనకే దిక్కు లేదని బడంగ్ పేట మూడో డివిజన్ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. రూ. 24 కోట్ల నిధులతో నిర్మించనున్న డ్రయినేజీ నాలా పనులు ఎందుకు ఆగిపోయాయో సమాధానం చెప్పాలని శూర కర్ణ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి దూసుకుపోతుందని చెప్పే పాలకుల మాటలకు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు పొంతన లేకుండా పోతుందని కాలనీవాసులు గుసగుస లాడుకుంటున్నారని తెలిపారు. డ్రయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినప్పుడు 9నెలల్లో పూర్తి చేయాలని అధకారులను మంత్రి ఆదేశించినా నేటికీ పనులు పూర్తి కాలేదన్నారు. రానున్న వర్షాకాలాన్ని దష్టిలో పెట్టుకొని ఈ పనులు తక్షణమే పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నా రన్నారు. సి.ఎం.ఆర్ కాలనీ, సి.వై.ఆర్ కాలనీ, బోయపల్లి ఎన్క్లేవ్, బీ ఎస్ ఆర్, న్యూ మధురాపురి కాలని, నవార్ జంగారెడ్డి కాలనీ, రామిడి మల్లారెడ్డి నగర్ కాలనీ వాసులు డ్రయినేజీ పనులు పూర్తి కాక తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నట్టు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వానాకాలం రాకముందే నాలా పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

పెరుమాల్ దేవస్థానానికి ఫుడ్ లైసెన్స్ అందించిన అధికారులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

దేవాలయాల్లో భక్తులకు నాణ్యమైన ప్రసాదాలు అందించేందుకు చర్యలు మరింత ముమ్మరం చేసినట్టు జీహెచ్ఎంసీ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కే. బాలాజీ రాజు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారి సుదర్శన్ రెడ్డి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వాతి తో కలిసి వారు శుక్రవారం శివాజీ నగర్ శ్రీ వెంకటేశ్వర పెరుమాల్ దేవస్థానాన్ని సందర్శించారు. ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం దేవాలయాలకు జీహెచ్ఎంసి జారీ చేస్తున్న ఫుడ్ లైసెన్స్‌ను ఆలయ ఈవో కే. పి. సత్యమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ రాజు మాట్లాడుతూ.. నగరంలోని ఆలయాల్లో భక్తులకు శుభ్రమైన ప్రసాదాలు అందించే లక్ష్యంతో ప్రసాదల నాణ్యతకు సంబంధించి ఐదు అంశాలను పరిగణలోకి తీసుకొని లైసెన్సులు ఇస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏఎఫ్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా) ప్రవేశపెట్టిన భోగ్ (బ్లిస్ ఫుల్ హైజెనిక్ ఆఫరింగ్ టు గాడ్) పథకంలో భాగంగా దేవాలయాలకు లైసెన్స్‌ల జారీ చేపట్టామని తెలిపారు. ఇప్పటికే నగరంలో సుమారు 10 దేవాలయాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇటీవల బల్కంపేట శ్రీ పోచమ్మ దేవాలయానికి అందజేశామని, శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానానికి, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానానికి లైసెన్స్ అందజేశామని అన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సారథి, మనివనన్, ఆలయ సిబ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి బీఆర్ఎస్ నేత విరాళం అందజేత



నవతెలంగాణ-కాప్రా

ఆలయాల అభ్యున్నతికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీలో గల పురాతన శ్రీ విజయ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి ఆయన నగదు విరాళాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుషాయిగూడ, కాప్రా, ఎల్లారెడ్డి గూడా దమ్మా యిగూడ ప్రాంతాల ప్రజలకు ఆరాధ్య పురాతన దైవమైన శ్రీ విజయ దుర్గ అమ్మవారి కైంకర్యం ఎంతో అద్భుతమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చీఫ్ అడ్వైజర్ వడ్లోజు జ్యోతిర్మయా చారి, కమిటీ ప్రధాన కార్యదర్శి పత్రి శ్రీనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి ఉద్యమించిన ధీరోదత్త నారి ఈశ్వరీబాయి



నవతెలంగాణ-కల్చరల్

మహిళా అభ్యున్నతికి ఉద్యమించిన ధీరోదత్త నారి ఈశ్వరీబాయి అని సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ కొనియాడారు. రవీంద్రభారతి ప్రధాన వేదిక పై రాష్ట్ర భాషా సాంస్కృ తిక శాఖ జె. ఈశ్వరీ బాయి ట్రస్ట్ నిర్వహణ లో ఈశ్వరీబాయి 32 వ వర్ధంతి సందర్భం గా ఆమె పేరిట ఏర్పరచిన స్మారక పురస్కారాలను శుక్రవారం గాంధీ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు,సామజిక వ్యాపారవేత్త వనజాక్షి నర్రా,ప్రొఫెసర్ వెంకట రత్నం, డాక్టర్ కరుణ దేవి లకు వారు బహు కరించి మాట్లాడారు ఈశ్వరీబాయి స్వయంకృషితో రాజకీయ రంగంలో ఉన్నత స్థానానికి ఎదిగిన నేత అన్నారు సామజిక వివక్షత,తెలంగాణ ప్రాంతం పట్ల నాటి పాలకుల నిర్లక్ష్యం, మహిళ లపట్ల చిన్న చూపునకు వ్యతిరేకంగా ఉద్యమించిన ప్రగతి శీలి ఈశ్వరిబాయి అన్నారు. ప్రొఫెసర్ సుధారాణి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు

ఒంటరి మహిళకు నిత్యావసర సరుకులు అందజేత



నవతెలంగాణ-కాప్రా

వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో కుషాయిగూడలో 63 సంవత్సరాల వృద్ధురాలు మాలే వరమ్మ భర్త ఈశ్వయ్య గుప్త కన్నుమూసి 25 సంవత్సరాలు అయింది. ఆమె ఒంటరి మహిళ.. పిల్లలు లేరు కావున సభ్యుల సహకారం తో పెద్ది నాగరాజు గుప్త అధ్యక్షతన 2 నెలల నిత్యావసర సరుకులు శుక్రవారం అందజేశారు. అలాగే ప్రతి నెలా రూ. 1000 రూపాయలు పింఛను ఇవ్వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశా ధికారి రామిని తిరుమలేష్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కష్ణ గుప్త, ఉపాధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త, కార్యదర్శులు చందా సంతోష్ గుప్త, బెల్దె భగవాన్ గుప్త, సభ్యులు బాచెల్లి నవీన్ గుప్త, నీలా కిషోర్ గుప్త, పరిటాల సురేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఎం.హనుమంత్ రావు శుక్రవారం సందర్శించారు. ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ , ధర్మకర్త శ్రీ హరి వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో కమిషనర్‌కు స్వాగతం పలికారు. లక్ష్మీ నృసింహ స్వామిని కమిషనర్ దర్శించుకోగా అనంతరం స్వామి వారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు స్వామి వారి చిత్రపటంతో ఆలయ ఫౌండర్ చైర్మెన్, ధర్మకర్త వేదపండితులతో ఘనంగా ఆయనకు ఆశీర్వచనం అందజేశారు.

శంకర మఠంలో నృత్య ప్రదర్శన



నవతెలంగాణ-కల్చరల్

శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో శృంగేరి శంకర మఠం ప్రాంగ ణంలో వశిష్ఠ నృత్య కళా భారతి అకాడమీ బాలల కూచిపూడి నృత్య ప్రదర్శన కన్నుల పండువగా జరిగింది. వినాయక కౌతం, జనుతు శబ్దం, రాజశ్రీ శబ్దం, అంశాలను నర్తించగా, గీతిక, శుభకరిలు బ్రహ్మాంజలి అంశాన్ని మనోహరంగా నర్తించారు. ప్రముఖ దంత వైద్యులు ఎమ్.ఎస్.గౌడ్, విజయ లక్ష్మి దంపతులు పాల్గొని బాలలకు జ్ఞాపికలు బహుకరించారు. సాహితీవేత్త డాక్టర్ ఆత్మీయ నిర్మల, కవి రఘుశ్రీ, మిమిక్రి కళాకారుడు మోహన్ కృష్ణ పాల్గొన్న సభకు సంధ్య రాణి స్వాగతం పలికారు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేసిన కార్పొరేటర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ముగ్గురు లబ్దిదారులకు శుక్రవారం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సీఎం రిలీఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మల్కాజిగిరి
శనివారం 25 ఫిబ్రవరి 2023

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం




నవతెలంగాణ-జవహర్‌నగర్

ఇంటి నుంచి బయటకు వెళ్లిన మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోచోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... మహ్మద్ జాహెదా బేగం బాలాజీనగర్ లోని వెంకటేశ్వర కాలనీలో ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలతో కలిసి నివాసముంటున్నారు. మూడో కుమారుడైన 25 ఏండ్ల మహ్మద్ అబిద్ మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో ఇంటి పరిసరాలలోనే ఉండేవాడు. ఈ నెల 16న అతను ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకి కోసం చుట్టుపక్కల, బంధువుల ఇండ్లల్లో వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడా మున్సిపాల్టీ 5వ వార్డులోని నర్సమ్మ సీఎం రిలీఫ్ పండ్ కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 1 లక్ష చెక్కును మంత్రి శుక్రవారం లబ్దిదారుని కుటుంబానికి అంద జేశారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్, ఒకటో వార్డు కౌన్సిలర్ నాను నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త భాస్కర్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదేశాలు తప్పక పాటిస్తాం

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్
- సీఎస్‌తో వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రభుత్వ ఆదేశాలు, సూచనలు తప్పకుండా పాటిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయాల్సిన క్రమబద్దీకరణ, పోడు భూములు, ఆయిల్ పామ్ సాగుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ అంశాలపై మాట్లాడారు.



అనంతరం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం సూచించిన మేరకు అన్ని రకాల కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభు త్వ ఉత్తర్వులు (జీవో) 59, 118కి సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 59 జీవోకు సంబం ధించి మార్చి నెలాఖరు వరకు పూర్తిగా క్లియర్ చేస్తామని కలెక్టర్ అన్నారు. అలాగే 118 జీవోకు సంబంధించి మార్చి 10వ తేదీ వరకు పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ కార్యక్ర మాలు విజయవంతమయ్యేలా ఆయా శాఖల జిల్లా అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల షెడ్యూల్ ఖరారు

- ఏప్రిల్ 30న ఎన్నికలు,
- మార్చి 28, 29 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల షెడ్యూల్ ఖరారైంది. ఏప్రిల్ 30న ఎన్నికలు నిర్వహించనున్నారు. మార్చి 28, 29 తేదీల్లో నామినేషన్లు స్వీకరించానున్నారు.. శుక్రవారం బ్రిగేడియర్ సోమా శంకర్, బోర్డు సీఈఓ మధు కర్ నాయక్ ఆధ్వర్యంలో నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణలు ప్రత్యేకంగా సమావేశమై ఎన్నికల అంశంపై చర్చించారు. బోర్డు సీఈవో మాట్లాడుతూ..అర్హులైన కంటోన్మెంట్ నివాసులందరూ ఎలక్షన్‌లో పాల్గొనాలని కోరారు. ఓటరు లిస్ట్‌లో పేరు లేని వారు మార్చి 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు సంబంధిత పత్రాలతో బోర్డు కార్యాలయంలో తమ ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్చి 23న ఫైనల్ ఓటర్ లిస్టును అధికారులు విడుదల చేయనున్నారు.

మార్చి 28, 29 తేదీల్లో నామినేషన్లు స్వీకరిస్తారని, ఏప్రిల్ 6 వరకు నామినేషన్‌లు విత్ డ్రా చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు. ఏప్రిల్ 10న పోటీదారుల లిస్టును ఖరారు చేయనున్నారు. ఏప్రిల్ 30న ఎన్నికలు జరుగుతాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో మొత్తం 8 వార్డులున్నాయి. రిజర్వేషన్ల ప్రకారం 1,3,4,7 వార్డులు జనరల్ కేటగిరీ కాగా 2,5,6 వార్డులు మహిళలకు, 8వ వార్డు షెడ్యూల్ క్యాస్ట్‌కు కేటాయించారు.

పరీక్షల్లో ఫెయిలయ్యానని యువకుడి ఆత్మహత్య

- బీఆర్ఎస్ ఏఎస్ రావునగర్ మహిళా అధ్యక్షురాలికి పుత్రశోకం



నవతెలంగాణ-జవహర్‌నగర్

పరీక్షల్లో ఫెయిలయ్యానని జీవితాన్నే కోల్పోయాడు ఓ యువకుడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మిగడ్డలోని మారుతిన గర్‌లో కైపా శ్రీనివాస్ రెడ్డి, భార్య శిరీషారెడ్డి, కుమారుడు ప్రణీత్ రెడ్డితో కలిసి నివాసముం టున్నాడు. శ్రీనివాస్ రెడ్డి ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లి శిరీషారెడ్డి బీఆర్ఎస్ ఏఎస్ రావునగర్ మహిళా అధ్యక్షు రాలిగా కొనసాగుతోంది. ప్రణీత్ రెడ్డి దూలపల్లిలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో ఇటీవలే ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. కానీ ఇంకా 10 వరకు బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. శుక్రవారం శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగానికి వెళ్లగా అతని భార్య వివాహానికి వెళ్లింది. కొడుకుని కూడా వివాహానికి రావాలని కోరగా నిరాకరించాడు. అనంతరం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పడకగదిలోకి వెళ్లిన ప్రణీత్ టవల్‌తో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన తండ్రి తలుపులు తట్టినా స్పందన లేకపోవడంతో కిటికి నుంచి చూడగా కుమారుడు ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే తలుపులు పగులకొట్టి అతడిని సమీపంలో ప్రయివేటు దవాఖానాకు తరలించారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. ఏకైక కుమారుడు చనిపోవడంతో కుటుంబంలో విషాదా ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సాయన్న స్మృతిగా స్మారక చిహ్నాన్ని నిర్మించాలి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న స్మృతిగా స్మారక చిహ్నాన్ని నిర్మించాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం అల్వాల్ జేఏసీ ప్రాంగణంలో అఖిల పక్ష నాయకులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు అధికార పరంగా నిర్వహించకపోవటానికి నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మొదటి నుంచి దళితుల పట్ల వివక్ష చూపడంలో కేసీఆర్ ముందు వరుసలో ఉన్నారని విమర్శించారు. ఇప్పటికైనా మించి పోయింది ఏం లేదని, ఆయన జ్ఞాపకార్థం కంటోన్మెంట్‌లో స్మృతి స్మారక చిహ్నాన్ని నిర్మించాలని సూచించారు. సాయన్న ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి , బడుగు బలహీన వర్గాలకు ఎంతో బాసటగా నిలిచారని తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన సేవలను స్మరించుకుని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గడ్డం శ్రీనివాస్, శ్రీరాములు, కేడి రమేష్, ప్రజా గాయకుడు అశోక్, అఖిలపక్ష నాయకులు సురేందర్ రెడ్డి ,దయాకర్, దండుగుల వెంకటేష్, భాస్కర్ జాజుల, బచ్చల కూర స్వామి కె రాంబాబు, మధుసూదన్, ఆనంద్, డోలక్ విజయ్, శంకర్, సంతోష్ యాదవ్, పవన్ విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు నష్టపోకుండా పరీక్ష ఫీజులు కట్టించుకోవాలి'

నవతెలంగాణ-కాప్రా



ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల నష్టపోకుండా పరీక్ష ఫీజులు కట్టించుకోవాలని సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం డి మాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ. జెఎన్‌టీయూ హెచ్ పరిధి లోని విద్యార్థుల పరీక్షల ఫీజులు కళాశాల బకాయిలతో సంబంధం లేకుండా కట్టిం చుకోవాలని కోరారు. స్టూడెంట్స్ రిజిస్ట్రేషన్ ఫీజు విషయంలో యూనివర్సిటీకి 40 కళాశాలలు పెండింగ్ ఉన్నాయనే పేరుతో ఆయా కళాశాలల విద్యార్థుల పరీక్ష ఫీజులు కట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. లక్షల రూపాయలు ఫీజులు ఇన్ని సంవత్సరాలు నుంచి పెండింగ్ ఉంచి ఇప్పుడు ఒకే సారి ఫీజులు చెలిస్తేనే పరీక్ష ఫీజులు కట్టిస్తామని అనడం అంటే పేద, బడుగు, బలహీన విద్యార్థులకు చదువులు నష్టం చేయడమేనన్నారు. తక్షణమే ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థుల ఫీజులు కట్టించుకోవాలని డిమాండ్ చేశారు.

కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా



ఐ జీ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ శుక్రవారం సందర్శించారు. రాబోయే వారం రోజులు ఈ కేంద్రంలో కంటి పరీక్షలు నిర్వహిస్తారు కాబట్టి స్థానిక కాలనీ వాసులు , చుట్టూ ఉన్న కాలనీల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నా డివిజన్ నాయకులను సంప్రదించి కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



కాంట్రాక్టు వలస కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్న కాంట్రాక్టు వలస కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్న కాంట్రాక్టు వలస కార్మికుల సమస్యలపై శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో కాంట్రాక్టు వలస కార్మికులు అనేక రకాలైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని నాయకుల దృష్టికి తీసుకొని వచ్చారు. కార్మికులతో కొంతమంది యజమానులు వెట్టిచాకిరి చేయిస్తున్నారని, కంపెనీలలో షెడ్లు నిర్మించి అందులో పశువుల మాదిరిగా ఒక్కో రూములో 10 నుండి 15 మందిని ఉంచుతున్నారని తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఈఎస్ఐ, పీఎఫ్ ,బోనస్, లీవ్స్ లాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. అదేవిధంగా ప్రమాదాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా నామమాత్రపు ప్రథమ చికిత్స చేయించి వదిలించుకుంటున్నారని వలస కార్మికులు తెలియజేశారు. అదే విధంగా రాత్రిపూట షిఫ్ట్ ముగించుకుని ఇంటికి వస్తున్నప్పుడు పోలీసుల నుంచి ఇతరుల నుండి అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. ఎలాంటి గుర్తింపు కార్డులు ఇవ్వకుండా పనిచేయించుకుంటున్నందున మమ్ములను దొంగలుగాను ఇతర అరాచకవాదులుగా చూస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. కంపెనీ యజమానులు పని చేయించుకుని సక్రమంగా వేతనాలు ఇవ్వకుండా దిక్కున చోట చెప్పుకోమని వెళ్లగొడుతున్న పరిస్థితి కొంతమంది యజమానుల దగ్గర ఉందని తెలిపారు. బీహార్ ,ఉత్తరప్రదేశ్, ఝార్ఖండ్, ఒరిస్సా ,ఛత్తీస్‌గఢ్, బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం కుటుంబాలను వదులుకొని ఇక్కడికి వచ్చి పని చేస్తూ జీవిస్తున్నామని తమకు ఎలాంటి సౌకర్యాలు ఎవరూ కల్పించడం లేదని చెప్పారు.

ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి జే. చంద్రశేఖర్ సహాయ కార్యదర్శి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ 1979 అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆ విధంగా అమలు చేయని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈఎస్, పీఎఫ్, బోనస్, లీవ్స్ లాంటి కనీస సౌకర్యాలు కాంట్రాక్టు వలస కార్మికులకు కూడా ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఆయా కంపెనీలు కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కావున పై సమస్యల పరిష్కారం కోసం మార్చి ఒకటో తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద కాంట్రాక్టు వలస కార్మికులతో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-బేగంపేట్

మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రింటర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రింటింగ్ యంత్ర పితామహులు జోహన్నెస్ గూటెన్ బర్గ్ జయంతి సందర్భంగా శుక్రవారం సికింద్రాబాద్ సోమ సుందరం వీధిలోని ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మక్తాల జలంధర్ గౌడ్ మాట్లాడుతూ.... చరిత్రను భావి తరాలకు అందించే ప్రింటింగ్ రంగ కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలను రూపొందించాలని కోరారు. కాలగర్భంలో కలిసిపోయే ఎన్నో తాళ పత్ర గ్రంథాలను, పురాణ, ఇతిహాస గ్రంథాలను అక్షర రూపంలో ముద్రించి భావితరాలకు అందించేందుకు ప్రింటింగ్ యంత్రం ఉపయో గపడుతుందని, అలాంటి ప్రింటింగ్ రంగంలో ఎన్నో ఆవిష్కరణలు జరుగు తున్నాయని అందుకు అనుగుణంగా ప్రింటింగ్ కార్మికులు తమ నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. మూర్తి, ప్రకాష్, శ్రావణ్, అశోక్, సతీష్, శ్రీనివాస్, రామ్మోహన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI.
E.P NO. 380 OF 2023
IN
O.S. No. 94 OF 2021

Between:
Smt. P. Venkata Lakshmi, Rep. by her GPA Holder P. Sitaram Reddy ..... DHR/Plaintiff
AND
M/S. Greenwell Enterprises, Rep by its Prop Smt. P. Uma Devi ... .. JDR/Defendant

To, M/S. Greenwell Enterprises, Rep by its Prop Smt. P. Uma Devi, W/o. Late. P. Sadguru Rao,Aged about 45 Yrs, Occ: Business,R/o.12-13/1, Annapurna nagar colony,Near mande market, Uppal, Medchal-Malkajgiri District.

Please take notice that the DHR/Plaintiff has filed the above Execution Petition for deliver the vacant and peaceful possession of the schedule premises, before the Hon'ble Principal District Judge, Medchal-Malkajgiri District, at Malkajgiri for scheduled premises i.e., Commercial road facing 2nd floor portion of commercial complex known as PSR Lakshmi heights, bearing premises on Plot No.A-9 and A9/P, in Survey No.500 situated at Rukminipuri Housing colony, (Rukminipuri) Dr. A.S. Rao Nagar Main Road, Within the limits of GHMC Kapra circle, Kapra Mandal, Medchal-Malkojgiri District admeasuring 2000Sft along with an divided share of land in total area along with slots of car parking and slots of two wheeler parking, bounded by: NORTH: Rear side Neighbor Apartment, SOUTH: 100' wide Road, EAST: Neighbor land Plot no.A. 10, WEST: Plot No.A8 Commercial Complex.

Therefore., you are hereby informed that if you have got any objection or interest, should appear and file the same before the above said Hon' ble Court on 13-03-2023 at 10:30 AM through counsel or in person failing which the matter will decided on merits.

(BY ORDER OF THE COURT)
KOTA RAMCHANDNA REDDY
ADVOCATE MA.LLM
KOTA LAW ASSOCIATES
Off: H.No: 40-254/1, Raghav Moula-Ali, Hyderabad-500040.
Cell:989325055

IN THE COURT OF THE HON'BLE XIV M.M CUM Addl. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: HAYTH NAGAR.
O.S.No.937 of 2022

Between:
Mallapa Sagar Kalavathi,W/ o Late.Mallapa Sagar Joseph Age: 52 Yrs, Occ: House Wife, resident of H.No.14-80/2, Kond andaram Nagar,P&T colony, Dilsukhnagar, Saroor Nagar Ranga Reddy Dist
2 J Christina Sagar, D/o Late.Mallapa Sagar Joseph Age: 20Yrs, Occ: Student, resident of HN.o 14-80/2 Kondandaram Nagar,P&T Colony Dilsukhnagar Saroor Nagar, Ranga Reddy District ...Plaintiffs
AND
1. S.M Robert, Son of Mallapa aged about 68 years OCC;Business, resident of H.No 14-80/2, Kondandaram nagar P&T Colony Dilsukhnagar Saroor nagar Rangareddy District.
2. The Thahsildar, HAYATH NAGAR,
3. All Concerned ...Defendants
To, All Concerned

SCHEDULE PROPERTY

All that half share of building bearing H.N.o 4-9-320/4/NR constructed in Eastern part and wesetern part of Plot No 2 in Sy No 306 and 322(part) situated at Bagh Hayath Nagar HayathNagar cricle, GHMC, Hayath Nagar Mandal, Rangareddy Dist., and bounded by : North : PLOT No 9, South: National Highway Hyderabad to Vijaywada East: Plot No 1, West: PLOT No 3.

Please take notice that the above suit is filed by the Plaintiff against All Concerned for SUIT FOR declaration of legal heirs. The above suit is posted to 03-03 -2023 at 10:30 A.M for appearance from any concerned persons. Kindly appear before the Hon'ble court, either in person or through an Advocate on the above mentioned date, if any have objections appear on the above mentioned date without fail, the matter will be decided on merits in your absence.

BY ORDER OF THE HON'BLE COURT.
K VENKAREDDY
P.BUTCHI BABU
Advocate
Plot.No. 202, 2 nd Floor, Ranjeet Towers, Dilshuknagar,

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AND ADDITIONAL MACT, AT: BIDAR
M.V.C. NO. 425/2022

1.Premlata w/o late Santosh, aged 28 years
2.Aruti d/o late Santosh, aged 08 years, minor
3.Kalavati d/o late Santosh aged 11 years, minor, both u/g of their mother Claimant No. 1 Premlata
4.Siddamma wo late Kashinath aged 54 years, all rfo Chambot tq. Bidar ....CLAIMANTS

-VERSUS-

1.Nagesh Mekale s/o M. Mallaiah aged major occupation business R/o H. No. 2-6 Dhundu Mailaram Ibrahimpatnam, Rangareddy district(Owner of DCM bearing No. AP 12 V 4543)
2.Goli Narsimha Reddy s/o Kashinath, aged 34 years occupation driver of DCM vehicle bearing No. AP 12 V 4543 R/o Sai Nagar Colony, Bairamalguda, Hyderabad ....RESPONDENTS

Sub:- Claim Petition under section 166 of the M.V. Act.

To,
1.Nagesh Mekale s/o M. Mallaiah aged major occupation business R/o H. No. 2-6 Dhundu Mailaram Ibrahimpatnam, Rangareddy district (Owner of DCM bearing No AP 12 V 4543)
2.Goli Narsimha Reddy s/o Kashinath, aged 34 years occupation driver of DCM vehicle bearing No. AP 12 V 4543 R/o Sai Nagar ColonyBairamalguda, Hyderabad

Take notice that the above named Claimants have filed the above Claim Petition claiming compensation of Rs 23,50,000/-, for the death of Santosh s/o late Kashinath in the accident, which took place Durga Nagar Amberpet Hyderabad on 11-08-2018 at about 1215 hours in the limits of Amberpet Police Station, involving DCM bearing Regn. No. AP 12 V 4543 owned by 1 of you. This court had issued notices to both of you for your appearance, but they are returned unserved. This court is satisfied with the submission of the Claimants that you are intentionally avoiding the service of notice in the ordinary process. Hence this proclamation is being published.

Therefore, you are hereby called upon to appear in person or through pleader, duly authorized, to answer the claim in this court at 11.00 A.M. on 28-3-2023 failing which matter will be determined in your absence as per law

Issued by me under my signature and seal of this court on this the of Feb- 2023

// BY ORDER OF THE COURT//
Chief Administrative officer
Principal senior civil Judge & Additional BIDAR (Karnataka)

IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : SECUNDERABAD
O.S. No. 278 of 2019

BETWEEN:
Bank of Baroda Bowenpally Branch Rep by Chief Manager ... Plaintiff
AND
Mr. Yerra Ramesh and another ....Defendants

To
1. Mr.Yerra Ramesh s/o.Mr.Rama Lingam, 3-18-43, Pedda Kamela, Tirumalgiri, Secunderabad Telangana- 500 009

NOTICE

Please take notice that the above O.S. is filed against you for recovery of money and the same is posted to 01.03.2023 for your appearance. You may appear either in person or through an advocate before the said court on the said date at 10.30 A.M, failing which, the matter will be decided ex-parte.

(by court order)
SRINIVAS CHITTURU
ADVOCATE
3-4-533, BARKAT PURA
HYDERABAD- 500 027.
COUNSEL FOR PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE. CITY CIVIL-COURT: AT : SECUNDERABAD.
O.P.NO. 3 of 2021

Between:
1.G.Radha Raju d/o late G.Venkata Ram Raju Aged about 54 yrs, occ: SCR employee
2.G.Mira Raju d/o late G.Venkat Ram Raju aged 59 yrs,occ: Rtd Govt servive
3.G.Murali Krishna Raju s/o late G.Venkata Ram Raju, aged about 63 yrs, occ: Advocate.all are r/o H.No.182, Ravi colony, Near Saibaba Temple, 4th cross, Mahendra Hills, Secunderabad. ...... Plaintiffs
And
The Branch Manager, Syndicate Bank now merged with Canara Bank, Rail Nilayam branch and others. ..Defendants.

TO:
Shri Ram Fibres Limited, Express Building,No.9-10, Bahadur Shah Zafar Marg,New Delhi. .....2nd Defendant.

Please take notice that the plaintiffs above named filed the above suit against you and others U/s 376 of Indian Succession Act, for grant Succession Certificate in respect of the Assets of the deceased Satyavathi G. The said case stands posted to 09.03.2023 for your appearence before thesaid court either inperson or through your Advocate at 10.30 a.m. If you fail to appear before the said court on the date and time mentioned above, the matter will be heard and decided exparte.

(By order of the court).
S.Phakar
Advocate.
H.No.1-3-10257/9.Kavadigud.
Hyderabad- 500 080
Counselfor Pltffs.
Cell No. 99484 61760

PUBLIC NOTICE

Notice hereby given to the public that the house bearing the number 3-62 in the name of K Rajayya in the Goudavalli Gram Panchayat records with a plot area admeasuring 140.44 square meters and a construction area admeasuring 83.6 square meters has been purchased by ChirlaSimhuluYadav by virtue of Sale Deed No: 6214/2017 registered in S.R.O,Medchaland ChirlaSimhalu Yadav has applied for change of record (mutation) in the Gram Panchayat office. It is hereby notified to all the public that any person or persons having objections of ownership rights/or disputes regarding the above said property may approach the Goudavalli Gram Panchayat Office with appropriate documents within seven (7) days of the publication of this public notice No documents/objections regarding the respective ownership rights shall be entertained within 7 days thereafter CheerlaSimhalu Yadav Gari Property will be exchanged as per application.

PANCHAYAT SECRETARY
GOWDAVELLY GRAM PANCHAYAT

LEGAL NOTICE
IN COURT OF THE HON'BLE JFCM CUM SPL MOBILE PCR ACT CUM IV MM/IV JR. CIVIL JUDGE RR DISTRICT AT LB NAGAR
O.S.203/2020

Between:-
Dr Y Adinarayana s/o Late Y V Krishna Rao, aged about 75yrs, Occ;Retd, r/o Flat No.507, Sri Krishna Towers, Cheruku Thota Colony, Saroornagar, RR District, Telengana State. ....Plaintiff
And
1 D SeshagiriRao s/o D Ramamohana Rao, Aged about 64yrs, Occ;Business, r/o R.T.C.Colony, Gudivada, Krishna District.
2 Smt P Sri Dhana Lakshmi w/o P Sham Sunder, Aged about 61 yrs,Occ; Housewife, R/o 33-16-2, Kadiyalavari Street, Seetharamapuram, Vijayawada, Andhra Pradesh-4.
3 Smt D Anjani w/o D Satyendranath, Aged about 62 yrs, Occ;Housewife,
4 YaminiSakku d/o D Satyendranath, Aged about 42 yrs, Occ;Housewife,
5 LaxmiSakku d/o D Satyendranath, Aged about 40 yrs,Occ;Housewife, Defendants 3 to 5 c/o Flat No. 101, Abhyudaya Apartments, near Aayush Hospital, Vijayawada.Andhra Pradesh. .....Defendant

Take notice that the Plaintiff has filed suit for specific performance in respect of immovable property situated in Saroornagar, RR District. The Hon'ble Court has directed substituted service to Defendants 2 to 5 above and has posted for the appearance of Defendants 2 to 5 on 15-3-2023 at 10-30 a.m. for your appearance in person or through a counsel failing which the suit will be decided ex parte on merits.

(By order of the Hon'ble Court in I.A. / 2023 in O.S.203/2020 dated 13-2-2023)
Vijay Ashrit,
advocate
(7337055507)

IN THE COURT OF THE HON'BLE 1ST ADDITIONALJUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJIGIRI DIST AT L B NAGAR
O.S. NO.1494 OF 2022

Between:
M/s Indian Bank
Branch Habsiguda
Uppal Mandal, Medchal - Malkajgiri Dist
Represented by it's Branch Manager ...PLAINTIFF
AND
Chintala Rama Devi .....DEFENDANTS

NOTICE TO DEFENDANT

Chintala Rama Devi W/o ChintalaMahipal Reddy, age 43 years Occ: Business, H.NO. 7-96, J S N Colony, Street No. 8, Habsiguda village & Uppal Mandal, Medchal _Malkjgiri dist (Previously under RR Dist)

You, the Defendant of the above case is hereby informed that, the plaintiff bank has filed a suit against you to recover a loan of Rs.56,930/- The case is posted to 03-03-2023 for your appearance. There fore, you are hereby asked to appear on the said date at 10-30 AM before the aforesaid court either in person or through counsel and submit your reply. Failing which the matter will be heard and exparte orders will be passed.

//BY ORDER OF THE COURT//
P. VENKATESHWAR RAO
Advocate,
H.NO. 13-23-134
Flat No. 401, Sony Sai Residency,
T.Nagar, Kothapet, Hyderabad- 35

Notice to Show Cause Why Execution should not Issue (Order XXI Rule 22 & 16 of Code of Civil Procedure)
IN THE COURT OF I ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURTS; AT: SECUNDERABAD
E.P.No. 420 OF 2022
IN
O.S.No. 212 OF 2018

Between:
M.Sunitha and two others ...Decree Holders
AND
Gujjar Sailesh Kumar ....Judgement debtor

To
Gujjar Sailesh Kumar, S/o Late G.Nagender Rao, aged 57 years, Occ: Business,R/o H.No.4-1-42, Old Bhoiguda, Secunderabad-500 003. ...Judgment Debtor

Whereas the above-named Decree Holders have made Application to this Court for Execution of Decree in Suit No.212 of 2018 on the allegation that the said Decree has been transferred to him by assignment or without assignment this is to give you Notice that you are to appear before this Court on the **14th day of MARCH 2023** to Show Cause why Execution should not be granted. Given under Order of the Court on the 14th of February 2023

By Order of the Court
SRIDHAR LENDALAY
& P.MANJULA
ADVOCATES
Chambers at 6-3-74,
Balanagar, HYD - 42

IN THE COURT OF THE MACT CUM XI ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT :AT : HYDERABAD,
O.P.NO.2530 OF 2018

Between:
P. YADAMMA AND OTHERS .. Petitioner
AND
Syed Hussain & others .....Respondents

To
1. Syed Hussain S/o: Syed Katboodin, age: Major, Occ: Tipper Lorry Driver, R/o: Backside of ICICI Bank, Manikonda, R/R/ Dist.R/o: Tatikonda, Boothpur (M) Mahaboobnagar Dist .....R1.

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M.V. Act.

Please take notice that the above O.P. stands posted to 20-03-2023 for your appearance you are required to appear before Hon'ble Court at 10:30 am on the above date either in person or through and advocate failing which the matter will be decided exparte.

//BY ORDER OF THE COURT//
C.SATISH KUMAR REDDY,
ADVOCATE,
Plot No:36/ 1 #3-125/36, Shanthinagar Colony, Uppal,Hyderabad-39

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.No.565 OF 2022
IN
O.S.No.2844 OF 2021

BETWEEN
CANARA BANK, JUBILEE HILLS BRANCH, HYDERABAD .....PETITIONER/PLAINTIFF
AND
BOYA SRIHARI ...RESPONDENT/DEFENDANT

BOYA SRIHARI, S/o.Sri Venkat Ramulu H.No.8-3-228/867/A, Rahmathnagar Yousufguda, HYDERABAD-500 018.

The Petitioner/Plaintiff above named filed the above I.A.No 565 of 2022 to set-a-side the order dated 22.06.2022 by setting aside the dismissal order and restore the suit in original place against the Respondent/Defendant and the matter now posted to 17.03.2023 for your appearance. If you fail to appear before the Honorable Court on 17.03.2023 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
M/S.T.NAGENDER
V.PRAMOD KUMAR
ADVOCATES
FLAT No.201, NIRMAN TOWER
EAST MARREDPALLY,
SECUNDERABAD - 500 026.

సంచార జాతులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

సంచార జాతులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంటిది నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 52 కులాలకు కేంద్ర ప్రభుత్వం సంచార జాతరకు ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ మాదిరిగా హెూదా కల్పించి రిజర్వేషన్ కల్పించాలన్నారు. సంచార జాతుల అభివృద్ధిని ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిపిరి శెట్టి శ్రీనివాస్, వెంకటనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, పల్లపు సమ్మయ్య యువరాజు, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ వినతి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ స్టేట్ డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఫెడరేషన్ లిమిటెడ్ వారు శుక్రవారం నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిని తార్నాకలోని తమ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యల మీద వినతిపత్రం అందజేశారు. దోమల నివారణకు జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగ ద్వారా చేపడుతున్న ఫాగింగ్ ను విజయ డెయిరీలో చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ మేయర్ స్పందిస్తూ విజయ డెయిరీ పాలు ప్రొడక్షన్ చేపడుతున్న కారణంగా ఎంతో ఆరోగ్యమైన పాలు విషపూరితం కాకుండా తక్షణమే ఎంతమాలజీ విభాగా అధికారులకు విజయ డెయిరీలో దోమల నివారణకు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వర రావు, శ్రీనివాస్ రావు, ఇతర విజయ డైరీ అధికారులు పాల్గొన్నారు.

రైల్వే ప్రయివేటీకరణను ఆపాలి

- రైల్వే కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.18,486 ఇవ్వాలి
- సికింద్రాబాద్ రైల్ నిలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-ఓయూ

రైల్వే ప్రయివేటీకరణను వెంటనే ఆపాలనీ, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.18,486 ఇవ్వాలని హైదరాబాద్ రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగాన్ని నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో అదానీ, అంబానీ వంటి స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు కారు చవుకగా అమ్ముతున్నదన్నారు. దానిలో భాగంగా భారతీయ రైల్వే లను కూడా ప్రైవేట్ పరం వస్తున్నట్టు తెలిపారు. ప్రజల సంపద అయిన రైల్వే రంగాన్ని ప్రైవేటుపరం చేయడాన్ని వెంటనే ఆపాలనీ, రైల్వే ఉద్యోగులకు నేషనల్ పెన్షన్స్ స్కీమ్ 2004 ను రద్దు చేయాలనీ, పాత పెన్షన్స్ స్కీంను అమలు చేయాలనీ, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం చట్టం ప్రకారం రూ.18,486 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రైల్వే క్యాజువల్ కాంట్రాక్ట్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) హైదరాబాద్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సంయుక్త ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్ నిలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో తెలంగాణ రైల్వే క్యాజువల్ కాంట్రాక్ట్ అండ్ ఆల్ అమాలీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. మధు, హైదరాబాద్ రైల్వే కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేష్, సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షులు జె.కుమారస్వామి మాట్లాడుతూ రైల్వేలు ప్రైవేట్ పరం చేయడం వల్ల ఉద్యోగులకే కాకుండా సామాన్య ప్రజలపై తీవ్రమైన బారాలు పడతాయన్నారు. రైల్వే చార్జీలు పెరుగుతాయనీ, ప్యాసింజర్ రైళ్లు తగ్గి వందే భారత్ లాంటి ట్రైన్లు పెంచి సామాన్య ప్రజలు రైల్వేలో ప్రయాణం చేయకుండా చేస్తున్నారన్నారు. గూడ్స్ రైళ్లను ప్రైవేటుపరం చేయడం వల్ల సిమెంటు, పెట్రోలు, డీజిల్, గ్యాస్, ఎరువులు, పప్పులు బియ్యం పండ్లు తదితర నిత్యావసర సరుకుల ధరలు కూడా ఆకాశాన్ని అంటే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సౌత్ సెంట్రల్ రైల్వే హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నదన్నారు. కార్మికులకు ప్రమాదం జరిగినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కాంట్రాక్టర్లు రైల్వే అధికారులు కార్మికులను కనీసం మనుషులుగా కూడా చూడలేని పరిస్థితి రైల్వేలో నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. 100 మంది పని చేయాల్సిన చోట 20 మంది తోటి పని చేస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని తెలిపారు. పెనాల్టీల పేరుతో కార్మికుల జీతాల్లో కోతలు విధిస్తున్నారని తెలిపారు. చట్ట ప్రకారం 7వ తేదీలోపు జీతాలు ఇవ్వాలని ఉన్నా కాంట్రాక్టర్లు రెండు, మూడు నెలలకు ఒకసారి జీతాలు ఇస్తూ కార్మికులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. రైల్వే కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం ప్రతినెలా 7వ తారీఖున జీతాలు ఇవ్వాలనీ, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలనీ, ఏడాదికి ఈఎల్ లీవులు 18, సీఎల్ లీవులు 12, పండుగ జాతీయ సెలవులు 12, ఇవ్వాలనీ, ప్రతి కార్మికునికి పే స్లిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టపర సౌకర్యాలు అమలు చేయని కాంట్రాక్టర్ల లైసెన్సులు రద్దు చేయాలనీ, వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని రైల్వే యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర నాయకులు ఎం.అజయ్ బాబు, ఏ.మోహన్ హైదరాబాద్ రైల్వే కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు శాంతులు గౌడ్, ఈదమ్మ, గీత, కవిత, పాల్గొన్నారు.

అనాథల ఆకలి తీరుస్తున్న స్కై ఫౌండేషన్

- లాభాపేక్ష లేకుండా స్వచ్ఛంద కార్యక్రమాలు
- కరోనా సమయంలోనూ ఆగని సేవలు



నవతెలంగాణ-అడిక్‌మెట్

కడుపున పుట్టిన కొడుకులే తనను నవ మాసాలు పెంచి పోషించి తనకు సపరియాలు చేసిన తల్లిదండ్రుల కు బుక్కెడు బువ్వ పెట్టడానికి బరువై నిర్దాక్షంగా రోడ్డుపై వదిలి వేస్తున్న ఈ రోజుల్లో స్కై ఫౌండేషన్ వారి ఆకలిని తీరుస్తుంది. రోడ్ల పైన దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కు మంటూ దొరికింది తింటూ తిండి దొరకని రోజుల్లో పస్తులు ఉంటూ బతుకుని ఈడుస్తున్న అనాథలు, అభాగ్యులు, మతిస్థిమితం లేనివారికి వీధి బాలలకు అన్ని తామై తల్లిదండ్రుల వలె తోడునీడగా సేవ చేస్తూ వారికి ఆహారాన్ని అందిస్తున్నారు. కట్టుకోవడానికి బట్టలు ఇస్తూ ప్రతి పండగనూ కుటుంబ సభ్యులతో జరుపుకునే మాదిరిగా వాళ్లతో కలిసి జరుపుకుంటూ ఎనలేని సేవ చేస్తున్నారు స్కై ఫౌండేషన్ సభ్యులు. ఏమీ ఆశించకుండా కేవలం అనాథలు, అభాగ్యుల నిర్మలమైన కల్మషం లేని చిరునవ్వు కోసం తపిస్తూ ఎన్నోవందల సేవా కార్యక్రమాలు చేస్తూ నేటి సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

స్కై ఫౌండేషన్ ప్రస్థానం

అనాథలు, అభాగ్యులు, ఏ అండ లేని వారికి మేమున్నామని భరోసా కల్పిస్తూ కడుపునిండా భోజనం పెట్టి రాత్రిళ్ళు చలికి వణుకుతూ వానకు తడుస్తూ రోడ్ల పైన నిద్రిస్తున్న అభాగ్యులకు దుస్తులు బ్లాంకెట్లు అందిస్తూ ఆసరాగా నిలుస్తున్న స్కై ఫౌండేషన్ అనాథల ఆర్తనాదాల నుంచి పుట్టింది. దాదాపు పదేండ్ల క్రితంసంజీవ్ కుమార్ అనే వ్యక్తి స్కై ఫౌండేషన్ స్థాపించారు. ఈ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహబూబ్‌నగర్‌కు చెందిన వై.సంజీవ్ కుమార్ 1999లో బిజినెస్ కోసం హైదరాబాద్ సిటీకి వచ్చి కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థను స్థాపించారు. బిజినెస్‌లో పార్ట్నర్లు అయిన స్నేహితులు మోసం చేయడంతో అన్నీ కోల్పోయి చివరకు ఉండటానికి నీడ, తినడానికి తిండి లేక దుర్భరమైన జీవితాన్ని అనుభవించారు. అన్నీ తెలిసిన తనకే ఇన్ని కష్టాలు వస్తే మరి ఏ ఆధారం లేని రోడ్లపైన జీవిస్తున్న అనాథలు, అభాగ్యులు, మతిస్థిమితం లేని వారికి పరిస్థితి ఏంటి అని మదనపడుతూ ఆ క్షణంలో ఆ ఆవేదన నుంచి ఉత్పన్నమైంది స్కై ఫౌండేషన్. పద్మారావు నగర్ లో కన్సల్టెన్సీ సంస్థను పెట్టి ఆ ఆదాయంతో రోడ్డు పక్కన అనాథలకు ఏదైనా సాయం చేయాలని ప్రతి నెలా రెండో, నాలుగు ఆదివారాలలో అనాథలకు అభాగ్యులకు మతిస్థిమితం లేని వారికి అన్నదానం చేయడం ప్రారంభించారు ఇప్పటివరకు దాదాపు 225కి పైగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలుపెరగకుండా కొనసాగిస్తూనే ఉన్నారు.

కేవలం ఇద్దరితో ఫౌండేషన్ ఆరంభం

స్కై ఫౌండేషన్ ప్రారంభించినప్పటి నుంచి వందల సంఖ్యలో సేవా కార్యక్రమాలు చేస్తూ అనేక అవార్డులు, సత్కారాలు పొందిన ఫౌండేషన్ ఆరంభంలో కేవలం ఇద్దరితో మొదలైంది. ఇప్పుడు వందల సంఖ్యలో వాలంటీర్లను స్వచ్ఛంద ప్రేమికులను కలుపుకుని దిగ్విజయంగా మానవ సేవ చేస్తూ ముందుకు సాగుతుంది. ఫౌండేషన్ నిర్వహణకు వైస్ ప్రెసిడెంట్ గా విధులు నిర్వహిస్తున్న పావని వృత్తిరీత్యా ప్రైవేట్ జాబ్ చేస్తూ తన శాలరీలో నుంచి 25శాతం ఫౌండేషన్ నిర్వహణకు ఇస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

కరోనా సమయంలోనూ ఆగని సేవా కార్యక్రమాలు

దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి విస్తరిస్తూ ఎంతోమందిని కరోనా కాటుకు బలి చేస్తున్న సమయంలో లాక్ డౌన్ ఉన్న సమయంలో మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు స్కై ఫౌండేషన్ రోడ్డు పక్కన జీవనం సాగిస్తున్న అనాథలకు అభాగ్యులకు వలస కార్మికులకు అన్నదాన కార్యక్రమాలు చేశారు. నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కరోనా సమయంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, జీహెచ్ఎంసీ కార్మికులకు మాస్కులు, శానిటైజర్లు, అత్యవసర కిట్లు, గ్లౌజ్ లు అందించి మహమ్మారి అంతానికి తోడుగా నిలిచారు.

బుక్కెడు బువ్వ పెట్టడంలో చెప్పలేని ఆనందం



రోడ్ల పైన దయనీయస్థితిలో దుర్భర జీవితాన్ని గడుపుతున్న అనాథలను అభాగ్యులను బుక్కెడు బువ్వ పెట్టడంలో చెప్పలేని ఆనందం కలిగిస్తుంది. వారి కోసం ప్రత్యేక అనాథ శరణాలయం నిర్మించాలన్నది నా కోరిక. రాష్ట్ర ప్రభుత్వం అనాథల అభాగ్యుల మతిస్థిమితం లేని వారికి ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి బాగోగులు చూసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. పేదవారికి సేవ చేస్తూనే ఉంటాం.

స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్

సేవ చేయడానికి ఎంతో మంది వస్తున్నారు



అనాథలకు సేవ చేయడం సంతోషకరం. ఎంతోమంది స్వచ్ఛందంగా ఫౌండేషన్ లో సేవ చేయడానికి ముందుకు వస్తున్నారు. ప్రతి పండుగనూ కుటుంబ సభ్యులతో జరుపుకునే మాదిరిగా అనాథ పిల్లలతో జరుపుకోవడం సంతోషంగా ఉంది.

స్కై ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ పావని



వామపక్ష, ప్రగతిశీల శక్తులతోనే ప్రపంచ శాంతి, అభివృద్ధి



- ఏఐఎఫ్‌బి జాతీయ మహాసభలో విదేశీ ప్రతినిధులు

నవతెలంగాణ-ముషీరాబాద్

విప్లవాత్మక పోరాటాలతో సామ్రాజ్యవాద దురాక్రమణలను అడ్డుకునే వామపక్ష, ప్రగతిశీల శక్తులతోనే ప్రపంచ శాంతి, అభివృద్ధి సాధ్యం అని వామపక్ష, సోషలిస్టు పార్టీల విదేశీ ప్రతినిధులు అన్నార. ప్రపంచంలో మానవ, రాజకీయ, ఆర్థిక, ప్రజాస్వామ్య హక్కులు సామ్రాజ్యవాదులచే కాలరాయబడుతున్నాయన్నారు. ప్రజలకు ఉపాధి, ఆరోగ్య సంరక్షణ, విద్య, చౌకైన గృహాలు దొరకడం లేదని, వీటి కోసం ప్రపంచ వ్యాప్తంగా వామపక్ష, ప్రగతిశీల శక్తులు ఏకమై బలమైన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరముందని చెప్పారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభ రెండోరోజు విదేశీ ప్రతినిధుల సందేశాలతో ప్రారంభమైంది. చైనా నుంచి చెన్ జియాన్జున్, (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా), వియత్నాం నుంచి న్గుయెన్ థాన్ హై (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ వియత్నాం), క్యూబా నుంచి రోజాస్ మేడిన మలేనా (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ క్యూబా), కొరియా నుంచి చో హుంయ్ చోల్, కిమ్ మయోంగ్ చోల్ (వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా), నేపాల్ నుంచి ఉదయ్ రాజ్ పాన్డే, యువరాజ్ బాస్కోట, (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్), బంగ్లాదేశ్ నుంచి సైఫుల్ హక్, బాహ్యనిషిక జమశి (రివొల్యూషనరీ వర్కర్స్ పార్టీ ఆఫ్ బాంగ్లాదేశ్), లావోస్ నుంచి వన్మనీ బౌంమి (లావో పీపుల్స్ రివొల్యూషనరీ పార్టీ), శ్రీలంక నుంచి బిమల్ రత్నయకే (పిపుల్స్ లిబరేషన్ ఫ్రంట్), డీబీలోక్ సింగ్, అష్రాఫుల్ ఆలం (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ బంగ్లాదేశ్) సందేశాలు ఇచ్చారు. చెన్ జియాన్జున్ మాట్లాడుతూ.. భారతదేశంలోని ఒక ముఖ్యమైన రాజకీయ శక్తి అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అని, జాతీయ పరిస్థితులకు అనువైన సోషలిస్ట్ మార్గాన్ని రూపొందించడానికి, సామాజిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ మహాసభ ఫార్వర్డ్ బ్లాక్ కొత్త అభివృద్ధికి నాంది పలుకుతుందని తాము నమ్ముతున్నామన్నారు. చైనా, భారతదేశం ముఖ్యమైన పొరుగు దేశాలు అని, రెండూ ప్రాచీన నాగరికత, ప్రధాన అభివృద్ధి చెందుతున్న దేశాలు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు అన్నారు. మంచి స్థిరమైన చైనా, భారతదేశం సంబంధం ఇరువురి ప్రజల ప్రాథమిక ప్రయోజనాలకు మాత్రమే కాకుండా ప్రాంతం, వెలుపల అభివృద్ధి, స్థిరత్వానికి దోహదం చేస్తుందని చెప్పారు. న్గుయెన్ థాన్ హై మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో శాంతి, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సామాజిక పురోగతి కోసం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మార్క్సిస్ట్ లెనినిజంను నిరంతరం అనుసరిస్తోందని గుర్తుచేశారు. రోజాస్ మేడిన మలేనా మాట్లాడుతూ.. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ క్యూబా సెంట్రల్ కమిటీ తరపున మహాసభ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా ఆర్థిక, వాణిజ్య, ఆర్థిక దిగ్బంధనానికి వ్యతిరేకంగా అనేక దశాబ్దాలుగా జరుగుతున్న పోరాటంలో క్యూబాకు శాశ్వత తోడుగా, ప్రత్యేక కాలంలో.. కష్టతరమైన క్షణాల్లో భారతదేశంలోని వామపక్ష సోషలిస్ట్ పార్టీలు ఉన్నాయని చెప్పార. భారతీయ ప్రజల మనోహరమైన, మిలిటెంట్ సంఘీభావాన్ని క్యూబా ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరన్నారు. చో హుంయ్ చోల్ మాట్లాడుతూ.. సామ్యవాద, అమెరికా వ్యతిరేక స్వతంత్ర దేశాల విప్లవాల, ప్రగతిశీల పార్టీలతో సంబంధాలను మరింత విస్తరించడం, అభివృద్ధి చేయడం ఒక ముఖ్యమైన పనిగా భావించి వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా ముందుకెళ్తుందన్నారు. భారతదేశంలో సోషలిస్టు ఉద్యమానికి సంబంధించి ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కార్యదర్శి జి.దేవరాజన్ తీర్మానం చేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి దేబబ్రత బిస్వాస్ ప్రారంభోపన్యాసం చేశారు. పి.వి. కతిరవన్ (తమిళనాడు), జి.ఆర్. శివశంకర్ (కర్ణాటక), నరేన్ ఛటర్జీ (బెంగాల్), గోబింద రాయ్ (బెంగాల్), జ్యోతి రంజన్ మహాపాత్ర (ఒడిశా), అమ్రేష్ కుమార్ (బీహార్) అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ మహాసభలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి. ప్రసాద్, ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి, మహాసభ ఆహ్వాన సంఘం సభ్యులు సుందర రామరాజు, కె. తేజదీప్ రెడ్డి, బి. రాములు యాదవ్, గవ్వ. వంశీధర్ రెడ్డి, కొమ్మూరి వెంకటేష్ యాదవ్, ఎస్కె తౌఫిక్ అలీ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షల తేదీలను ప్రకటించిన హెచ్ఐటీఎస్

నవతెలంగాణ - హైదరాబాద్

హిందుస్తాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ తమ ఆన్‌లైన్ ఇంజినీరింగ్ పరీక్ష హెచ్ఐటీఎస్ ఈఈఈ 2023, లిబరల్ ఆర్ట్స్ అండ్ అప్లయ్డ్ సైన్స్, స్కూల్ ఆఫ్ లా, ఇతర ప్రోగ్రామ్ల కోసం పరీక్ష - హెచ్ఐటీ ఎస్ సీఏటీ 2023 కోసం తేదీలను వెల్లడించింది. ఈ సందర్భంగా హెచ్ఐటీఎస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ఎన్ శ్రీధర మాట్లాడుతూ... రాబోయే విద్యా సంవత్సరం కోసం హెచ్ఐటీఎస్ ఈఈఈ 2023 పరీక్షలు మే 3 నుంచి 10వ తేదీ వరకూ జరిగితే హెచ్ఐటీ ఎస్ సీఏటీ ఆన్లైన్ పరీక్ష 2023 మే 17 నుంచి మే 18 వరకూ జరుగుతాయన్నారు. హెచ్ఐటీఎస్ ఈఈఈ 2023 పరీక్షల కోసం దరఖాస్తులను పంపడానికి ఆఖరు తేదీ ఏప్రిల్ 30 కాగా, హెచ్ఐటీఎస్ సీఏటీ 2023 కోసం ఆఖరు తేదీ 2023 మే 14 అన్నారు. పరీక్షల్లో మెరుగైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులు 100శాతం స్కాలర్షిప్లను పొందవచ్చన్నారు. హెచ్ఐటీఎస్ ఛాన్సలర్ డాక్టర్ ఆనంద్ జాకోబ్ వర్గీస్ మాట్లాడుతూ... గత కొద్ది సంవత్సరాలుగా తమ ఇండస్ట్రీ రెడీ ప్రోగ్రామ్ల పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ఇస్రో, డీఆర్డీఓలతో కలిసి శాటిలైట్ టెక్రాలజీ, అండర్ వాటర్ రోబోటిక్స్ అండ్ కమ్యూనికేషన్ పై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ సహ కారంతో ప్రోగ్రామ్లను ప్రారంభించామన్నారు.

ఐదు కొత్త రంగుల వేరియంట్లను విడుదల చేసిన కిస్సర్ లిప్ బామ్

నవతెలంగాణ - హైదరాబాద్

లేలేత రంగుల నైకా కొత్త సీరియల్ కిస్సర్ వ్యామ్తో మీపెదాలకు రంగునూ హైడ్రేషన్లను జోడించండి - ఇది సీజన్కు రంగు సంరక్షణల ఖచ్చితమైన కలయిక. " సహజమైన వెన్నలు, నూనెలతో సమృద్ధిగా ఉండే ఈ మేకప్ ప్లస్ స్కిన్కేర్ పెదవులపై హైబ్రిడ్ హైడ్రేటింగ్ కలర్కు చెందిన మంచుతో కూడిన, జ్యుసి కిసు అద్భుతుంది. నైకా సీరియల్ కిస్సర్ లేతరంగు గల లిప్ బామ్ నోరూరించే అనుభవం కోసం 5 ఆహ్లాదకరమైన, ఆకట్టుకునే రుచులలో అందుబాటులో ఉంది - స్ట్రాబెర్రీ, రాస్ప్ బెర్రీ, దానిమ్మ, చెర్రీ, చాక్లెట్. న్యూడ్స్, ఎరుపు, గులాబీ రంగుల మిశ్రమంగా దాని షేడ్ రేంజి ఉంటుంది, ఇది రోజువారీ దుస్తులకు సరైనది. ఈ సందర్భంగా నైకా బ్రాండ్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ విశాల్ గుప్తా మాట్లాడుతూ... తమ మునుపటి లిప్ బామ్లు అద్భుత విజయాన్ని అందుకున్నాయన్నారు. లేతరంగు గల లిప్ బామ్లతో, మహిళల నో మేకప్ ట్రెండ్ను పెంచడంలో సహకరించాలనుకుంటున్నామన్నారు.

5జి పవర్ కోసం వినియోగదారులను ఆహ్వానిస్తున్న ఎయిర్‌టెల్

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశం లోని ప్రముఖ టెలి కమ్యూనికేషన్స్ సర్వీస్ ప్రొవైడర్ భారతీ ఎయిర్‌టెల్ దేశంలోని అన్ని రిటైల్ స్టోర్లలో 5జి ఎక్స్‌పీరియన్స్ జోన్‌లను ఏర్పాటు చేసింది. ప్రత్యేకంగా క్యూరేట్ చేసిన ఈ జోన్‌లలో, ఎయిర్‌టెల్ తన అత్యంత వేగవంతమైన డేటా, లీనమయ్యే వర్చువల్ రియాలిటీ ఎంటర్ టైన్మెంట్, క్లౌడ్ గేమింగ్ తదితర వినియోగదారుల సందర్భాలకు జీవం పోయడం ద్వారా వారికి 5జి శక్తిని పరిచయం చేస్తోంది. ఈ సందర్భంగా భారతీ ఎయిర్టెల్ కన్స్యూమర్ వినియో బిజినెస్ డైరెక్టర్ శాశ్వత్ శర్మ మాట్లాడుతూ... వినియోగదారుని ఎయిర్‌టెల్‌లో మమ్మల్ని నడిపించే ప్రధాన సిద్ధాంతంగా కొనసాగుతోందన్నారు. నెట్‌వర్క్‌లు అందుబాటులోకి వచ్చినందున కొత్త సాంకేతికతను ఆస్వాదించాలనే వారి ఉత్సుకత, కోరికల గురించి తాము తమ వినియోగదారుల నోటి నుంచి విన్నామన్నారు. తమ స్టోర్‌లలోని డెమో జోన్లు ఎయిర్‌టెల్ 5జి ప్లస్ వేగానికి సంబంధించి ప్రత్యక్ష అనుభవాన్ని, తమ గదారుల జీవితాల్లో మార్పును తీసుకువచ్చే సామర్థ్యా న్ని అందిస్తాయన్నారు. దేశవ్యాప్తంగా తాము 'తమ నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నందున వినియోగదారులు ఇక్కడ అందుకున్న ఎక్స్‌పీరియన్స్‌ను ఇష్టపడతారని తాను విశ్వసిస్తున్నానని ధీమా వ్యక్తం చేశారు.


బీజేపీ బ్రాహ్మణీయ పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం



నవతెలంగాణ-అడిక్‌మెట్

మహిళాభివృద్ధిని దెబ్బతీస్తూ, స్త్రీ పురుష అసమానత్వాన్ని పెంచిపోషించే బీజేపీ బ్రాహ్మణీయ, పితృస్వామిక పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం అని పీఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు వి.సంధ్య పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పీఓడబ్ల్యూ జాతీయ కార్యవర్గం ఆధ్వర్యంలో విద్యానగర్ చంద్ర పుల్లారెడ్డి భవన్ లో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితి, మనువాద పాలన కొనసాగే స్థితి కనిపిస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో పోరాడి సాధించుకున్న విజయాలకు సంకేతంగా, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పోరాటాలకు, కర్తవ్యాలకు, కార్యాచరణకు ఒక దీక్షా దినంగా మార్చి 8ని జరపాలని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కార్యవర్గం పిలుపునిస్తోందని తెలిపారు. అందులో భాగంగానే 2023 లో 'మహిళాభివృద్ధిని దెబ్బతీస్తూ, స్త్రీ పురుష అసమానత్వాన్ని పెంచిపోషించే బీజేపీ బ్రాహ్మణీయ. పితృస్వామిక పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ, ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టిస్తూ, భౌతికంగా దాడులు చేసుకునే వాతావరణాన్ని కల్పిస్తున్న కారణంగా స్త్రీల హక్కులు మరింతగా దిగజారే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజ్యాధికారాన్ని ఉపయోగించుకుని ఆర్.ఎస్.ఎస్ ఎజెండాను అమలు జరిపే ఈ కార్యక్రమాన్ని మోడీ సర్కార్ వేగవంతం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సరళ, సహాయ కార్యదర్శి ఊకే పద్మ, కోశాధికారి సుగుణ, కార్యవర్గ సభ్యులు జి.అనురాధ, చిన్నం లక్ష్మి, గుజ్జు కృష్ణవేణి, కల్తి రాములమ్మ, బయ్య శారద, భారతి, మనీషా, తదితరులు పాల్గొన్నారు.

బీసీ బంధును అమలు చేయాలి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రాష్ట్రంలో వెంటనే బీసీబంధు అమలు చేసి అర్హులైన బీసీలకు రూ.10 లక్షలు ఇవ్వాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు కాలేరు నవీన్ సీఎం కేసీఆర్‌కు విన్నవించారు. దళితులకు మాత్రమే రూ.10 లక్షలు ఇస్తే, బీసీల్లో ఉన్న పేదవారు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. దళితులు మాత్రమే పేదవారు కాదనీ, బీసీల్లోనూ వేల కుటుంబాలు పేదరికంలో ఉన్నాయని తెలిపారు. బీసీల్లో పేదవారిని గుర్తించి, అర్హులైన ప్రతి కుటుంబానికీ బీసీ బంధు వెంటనే ఇవ్వాలన్నారు. ఎలక్షన్లలో బీసీలకు అన్ని రంగాల్లో 55శాతం సీట్లు కేటాయించాలనీ, ఇప్పటివరకు బీసీ కార్పొరేషన్ లో రుణాల కోసం అర్జీలు పెట్టుకున్న వారికి వెంటనే రుణాలు మంజూరు చేసి, ఉపాధి కల్పించాలని కోరారు. లేదంటే బీసీలు ఐక్యతగా పోరాడి, బీసీబందు ప్రవేశపెట్టే వరకు అన్ని వర్గాలను కలుపుకుని నిరసనలు చేస్తామన్నారు.

కేంద్రం విధానాలతోనే బీఎస్ఎన్ఎల్‌కు నష్టాలు

- బీఎస్ఎన్ఎల్ సర్కిల్ కార్యదర్శి జి.సాంబశివరావు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలతోనే బీఎస్ఎన్ఎల్ సంస్థ నష్టాల్లోకి కూరుకుపోయిందని బీఎస్ఎన్ఎల్ సర్కిల్ కార్యదర్శి జి.సాంబశివరావు అన్నారు. బీఎస్ఎన్ఎల్ 4జీ లాంచింగ్‌కు మోడీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. దేశంలో ఉన్న అన్ని ప్రైవేట్ కంపెనీలు తమ 5జీ సేవలను ప్రారంభిస్తుంటే, బీఎస్ఎన్ఎల్ సంస్థ 4జీని ప్రారంభించకపోవడానికి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. 14 చార్టర్ ఆఫ్ డిమాండ్లను ప్రచారం చేసేందుకు ఏప్రిల్ అయిదో తేదీన న్యూఢిల్లీలో మజ్దూర్ కిసాన్ ర్యాలీ జరగనుంది. దీన్ని జయప్రదం చేయాలని కోరుతూ బీఎస్ఎన్ఎల్ఈయూ, ఎబీడీపీఏ, బీఎస్ఎన్ఎల్‌సీడబ్ల్యుఎఫ్ కో-ఆర్డినేషన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం బీఎస్ఎన్ఎల్ రంగంలో తెలంగాణ సర్కిల్‌లోని అన్ని జనరల్ మేనేజర్ ఆఫీసుల ఎదుట గేట్ మీటింగ్‌లు, ప్రదర్శనలు జరిగాయి. హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, నల్లగొండ సహా మొత్తం 18 సెంటర్లలో ఈ కార్యక్రమాలు జరిగాయి. హైదరాబాద్ సర్కిల్ ఆఫీసు ఎదుట జరిగిన గేట్ మీటింగ్‌లో సాంబశివరావు మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ సంస్థ నష్టాల్లో కూరుకుపోయిందని, ఉద్యోగులకు వేతన సవరణను ప్రభుత్వం తిరస్కరించిందన్నారు. నష్టాలకు ఎవరు కారణమని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగాన్ని రక్షించడానికి, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక మరియు కార్పొరేట్ అనుకూల విధానాలను ఓడించేందుకు ఏప్రిల్ 5న జరిగే ర్యాలీలో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓంప్రకాశ్ జైస్వాల్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి వెంకట లక్ష్మి, జిల్లా అధ్యక్షులు, శేషిరెడ్డి, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్మిద్దాం



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్మిద్దాం అని భారత కార్మిక సంఘాల సమాఖ్య పిలుపునిచ్చింది. శుక్రవారం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ అధ్యక్షతన భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు గ్రేటర్ హైదరాబాద్ 9వ మహాసభ విద్యానగర్ మార్క్స్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ప్రదీప్, రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాస్, ప్రముఖ అడ్వకేట్ కెవీఎస్ రామచంద్రరావు, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను దోపిడీకి గురి చేస్తున్నాయన్నారు. కార్మికులు, కార్మిక సంఘాలు మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ లను పెద్ద ఎత్తున వ్యతిరేకించినప్పటికీ వాటికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నప్పటికీ అమలుకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. దేశ కార్పొరేట్లు విదేశీ కంపెనీలకు ఊడిగం చేయడానికి మోడీ ప్రభుత్వం కంకణం గట్టుకుందనీ, దీని ద్వారా కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతారనీ, హక్కులు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏండ్లుగా కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులు సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కును కోల్పోతారన్నారు. యాజమాన్యాలు కార్మికులను నిర్దాక్షిణంగా తొలగించినా కూడా కార్మికులు ఎలాంటి ఆందోళన చేసే హక్కు లేకుండా చేసిందన్నారు. తాత్కాలిక కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగాలను పెంచుతూ పబ్లిక్ ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలను కుదిస్తున్నారన్నారు. దేశంలో సుమారు 44 కోట్ల మంది కార్మికులు ఉంటే దానిలో 92 శాతం అసంఘటిత రంగంలోనే పని చేస్తున్నారనీ, వీరికి ఎలాంటి ఉద్యోగభద్రత లేదన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కూడా పెన్షన్లను భారీగా కోత విధించడం ద్వారా సామాజిక భద్రతను ఈ ప్రభుత్వం వదిలేస్తుందని స్పష్టమవుతుందన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు మల్లయ్య, మణెమ్మ, మంగ్లా, ఉపేందర్, మధు, లీల, మంజు, గోపి, శ్రీనివాస్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై సైబర్ నేరాలను అడ్డుకోవాలి

- ఉస్మానియా వైద్యురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి



నవతెలంగాణ-ధూల్‌పేట్

మహిళలు, అమ్మాయిలపై సైబర్ నేరాలను అడ్డుకోవాలని ఉస్మానియా వైద్యురాలు, 'వీ ఫర్ విమెన్' సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్, డబ్ల్యూఈసీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిజిటల్ టెక్నాలజీని అడ్డం పెట్టుకుని అనేకమంది ఫోటో మార్ఫింగులకు పాల్పడి మహిళలు, అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తున్నారనీ, అలాంటి ఆకతాయిలను ధైర్యంగా ఎదుర్కొని చెక్ పెట్టాలన్నారు. ఈ డిజిటల్ యుగంలో ఫోటో మార్ఫింగ్ వేధింపులు ఎక్కువయ్యాయనీ, బాధితులకు అవి మరణశాసనాలు రాస్తున్నాయని చెప్పారు. మహిళలు, అమ్మాయిలు ఇలాంటి వేధింపుల గురించి సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేయటం ద్వారా సత్వరమే న్యాయం పొందటమే కాక, అలాంటి నేరాలకు పాల్పడే వారి ఆటలకు అడ్డుకట్ట వేసి మరెవరూ వారి బారిన పడకుండా ఆపాలని అన్నారు. వీలైనంతవరకు సామాజిక మాధ్యమాల్లో తమ వ్యక్తిగత ఫోటోలను పెట్టకపోవడమే మంచిదని సూచించారు. కళాశాల విద్యార్థులంతా సైబర్ నేరాలకు, ముఖ్యంగా ఫోటో మార్ఫింగ్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలనీ, తమకు సమస్య ఎదురైతే భయపడి కుంగిపోకుండా తల్లితండ్రులతో, అధ్యాపకులతో చెప్పి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇదే కార్యక్రమంలో 'ప్రాణదాత' పేరుతో మన చుట్టుపక్కల ఎవరైనా గుండె పోటు, పాము కాటు, మూర్ఛ, విద్యుత్ షాక్, అగ్ని ప్రమాదం, రోడ్డు ప్రమాదం వంటి ఆపదలలో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు చేయాల్సిన ప్రాథమిక చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐజాజ్ సుల్తానా మాట్లాడుతూ ప్రాథమిక చికిత్స తెలుసుకుంటే 'ప్రాణదాత'లు అవుతారని చెప్పారు. కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ సుదక్షిణ మాట్లాడుతూ రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ఎన్ఎస్ఎస్ వలంటీర్లను, విద్యార్థులను అప్రమత్తంగా ఉంచటం కోసం ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.శ్రీదేవి, డాక్టర్ జయా కాగడా, డాక్టర్ కృష్ణ వేణి, డాక్టర్ కృష్ణ చంద్ర, డాక్టర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా ఐఎన్‌టీయూసీ సెక్రెటరీగా వి.భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆలిండియా ఐఎన్‌టీయూసీ సెక్రెటరీగా వి.భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు. ఆలిండియా ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యవర్గ సమావేశంలో శుక్రవారం ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆయన నియమాకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఐఎన్‌టీయూసీ యూనియన్ కార్మికుల వెన్నంటే ఉంటూ, సంస్థల యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ, సంస్థలు లాభాల బాటలో నడిపేలా, కార్మికులకు చట్టబద్ధంగా దక్కాల్సిన హక్కులను సైతం సాధిస్తూ అండగా నిలుస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వెన్నుపోటు పొడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగన్నగౌడ్, నరసింహారెడ్డి, చంద్రశేఖర్ తదితరులున్నారు.

వరంగల్ కేఎంసీలో జూనియర్ విద్యార్థినిపై ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్లను అరెస్టు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

వరంగల్ కేఎంసీలో జూనియర్ విద్యార్థిపై ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్లను అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎం చంద్రకాంత్ కోరారు. ప్రీతిని వేధింపులకు గురి చేస్తూ సీనియర్ విద్యార్థి తీవ్ర చిత్రహింసలకు పాల్పడ్డారన్నారు. తీవ్ర మనస్థాపానికి గురైన విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసిందనీ, అలాంటి చర్యలకు పదేపదే పాల్పడుతున్నా కనీసం ప్రిన్సిపాల్ ర్యాగింగ్ చట్టాలపై ఎలాంటి అవగాహన కల్పించలేదన్నారు. కనీసం హెచ్చరించే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తరఫున ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో తరచుగా ర్యాగింగ్ ఘటనలు పెరిగిపోతున్నాయన్నారు. వరుసగా రాష్ట్రంలో ఇది మూడో ఘటనని అనీ, ర్యాగింగ్ రాకాసిని ఎదుర్కొనేందుకు పక్కాగా కఠినమైన చట్టాలను అమలు చేయాలనీ, ప్రతి విద్యాసంస్థలో విద్యార్థి సంఘాలను కలుపుకుని అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

నూతన ప్రయోగాల దిశగా 'నైపర్' విద్యార్థులు ప్రయోగాలు చేయాలి

కేంద్ర రసాయన, ఎరువుల పునరుత్పాదక, ఇంధన శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖుబా



నవతెలంగాణ-బాలానగర్

నూతన ప్రయోగాల దిశగా కూకట్‌పల్లి బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ (నైపర్) 10వ స్నాతకోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర రసాయన, ఎరువుల పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖుబా మాట్లాడుతూ దేశంలో ఉన్న 7 ఫార్మాస్యూటికల్ ఇనిస్టిట్యూట్స్‌లో ఒండో స్థానంలో నైపర్ ఉండటం హర్షించదగ్గ విషయం అన్నారు. జీవితంలో పీహెచ్‌డీ పట్టా పొందిన తాను తన చేతుల మీదుగా పరిశోధనాత్మక విద్యార్థులకు పట్టాలు ఇవ్వడం సంతోషకరమన్నారు. ఉన్నత చదువుల్లో రాణించిన మీరంతా పరిశోధన పరంగా దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. నైపర్ లో చదువుతున్న 187మంది విద్యార్థుల్లో 25మంది విద్యార్థులు (పీహెచ్‌డీ)లో 162మంది విద్యార్థులు ఎంఎస్(ఫార్మ్), ఎం టెక్(ఫార్మ్), ఎంబీఏ(ఫార్మ్) చేసిన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు కరోనా కష్ట కాలంలో ఇబ్బంది పడుతున్న సమయంలో ఇలాంటి పరిశోధనాత్మక చదువులను పూర్తి చేసి ఆదర్శంగా నిలిచినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా:సత్య నారాయణ, చావ (లారస్ ల్యాబ్స్ ఎం డి), డా:శశి బాల సింగ్ (నైపర్ హైదరాబాద్ డైరెక్టర్) డా: శ్రీనివాస్ రావ్ (డీన్ నైపర్ హైదరాబాద్), విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రీతికి న్యాయం చేయాలని నిరసన



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థిని ప్రీతికి న్యాయం చేయాలనీ, నిందితుడుని కఠినంగా శిక్షించాలనీ, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్‌పల్లి విభాగ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో షీ టీమ్‌లు పేరుకు మాత్రమే ఉన్నాయనీ, విద్యార్థినులు, మహిళల పట్ల రోజుకో ప్రాంతంలో అఘాయిత్యాలు జరుగుతున్నప్పటికీ షీ టీమ్‌లు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి విభాగ్ కన్వీనర్ శ్రీనాథ్, కన్వీనర్ ప్రతీక్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్, సిటీ వర్కింగ్ కమిటీ మెంబర్ సిటీ సనుల్ విద్యార్థి నాయకులు రాఘవేంద్ర, జమీల్, ఆయుష్, కిషోర్ తరుణ్, హితేష్ మున్నా, విద్యార్థినులు పాల్గొన్నారు.

మొగులమ్మ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్ పరిధిలోని మొగులమ్మ కాలనీలో రోడ్లు, డ్రయినేజీ సమస్యలు ఉన్నాయని స్థానికులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ మొగులమ్మ కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మొగులమ్మ కాలనీలో పాత డ్రయినేజీ వ్యవస్థ ఉందనీ, పైప్ లైన్స్ చిన్నగా ఉండటంతో నిత్యం నిండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలనీలో జనాభా పెరిగి నివాసాలు ఎక్కువడంతో ఇక్కడ పెద్ద డ్రయినేజీ లైన్ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కాలనీలోని ప్రతి వీధిలో నూతన డ్రయినేజీ నిర్మాణం కోసం కొలతలు తీసుకుని అంచనా వ్యయాన్ని వేసి ఇవ్వాలని జల మండలి అధికారులతో ఫోన్లో మాట్లాడి సూచించారు. సీసీ రోడ్లకు కూడా ఎస్టిమేషన్ వేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తవగానే సీసీ రోడ్లు పూర్తిచేస్తామని కాలనీ వాసులకు హామీనిచ్చారు. ఎన్టీఆర్ నగర్ వాటర్ ట్యాంకర్ వద్ద ఒక గల్లీలో నూతనంగా నిర్మించాల్సిన డ్రయినేజీ, సీసీ రోడ్డుకు కూడా ఎస్టిమేషన్ వేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాన్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, శామ్యూల్, మహేష్, జవీద్, విజయ్, ఈశ్వరయ్య, నాయుమ్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన వివాహాల వేడుకలో ఎమ్మెల్సీ శంభీపూరు రాజు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

జీడిమెట్ల డివిజన్‌లో ఎమ్మెల్యే వివేకానంద పర్యటన




నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో ప్రగతి యాత్రలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ మేరకు గోదావరి హోమ్స్ మీదుగా పాదయాత్ర చేస్తూ ప్రశాంత్ నగర్ వెన్నెలగడ్డ వరకు ఆయా కాలనీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అక్కడక్కడ నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. గోదావరి హోమ్స్‌లో రూ.69 కోట్లతో చేపడుతున్న ఎస్ఎన్‌డీపీ పనులు, రూ.40 లక్షలతో అభివృద్ధి చేస్తున్న పార్కుల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సంపత్ మాధవ్ రెడ్డి, కనకయ్య, మాధవరెడ్డి, జ్ఞానేశ్వర్, గుమ్మడి మధుసూదన్ రాజు, ఇందిరా రెడ్డి, సురేందర్ రెడ్డి, అరుణ రెడ్డి, కాలె నాగేష్, కుంటి మల్లేష్, నదీమ్ రాయ్, కాలే గణేష్, సమ్మయ్య నేత, శ్రీధర్ ముదిరాజ్, సమీర్ సింగ్, దేవేందర్, శ్రీకాంత్, ప్రసాద్, నాగేష్‌రెడ్డి, సంధ్య, శివ ముదిరాజ్ పాల్గొన్నారు.

పేటెంట్స్‌పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-దుండిగల్



మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం పేటెంట్స్‌పై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఐఐసీ5.0, సిఎస్ఈ భాగస్వామ్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.దాసరి అయోధ్య ఎగ్జామినర్ గ్రూప్ ఎ గెజిటెడ్ ఆఫీసర్ ఐపిఆర్ చెన్నై హాజరై మాట్లాడారు. నేటితరం సాంకేతికతకు పేటెంట్స్ ఎంతో అవసరమన్నారు. పేటంట్స్ ఆవశ్యకతను, ప్రాముఖ్యతను, విద్యార్థులకు వివరించారు. తద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక పెంపొందించడం ద్వారా సమాజానికి ఉపయోగపడే వారిగా విద్యార్థులను నైపుణ్యవంతులుగా తయారు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె త్రిలోక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.లోకనాథం, డీన్ వెంకట్రావు, కన్వీనర్ కే.సురేష్, డా.ఎం.శోభన్, పి.దిలీప్ కుమార్ రెడ్డి, రవీంద్ర రామన్, ఎన్.శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బీవీఆర్ఐటీ మహిళా కాలేజీలో మేధాన్వేష్-2023 వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీవీఆర్ఐటి హైదరాబాద్ మహిలా ఇంజినీరింగ్ కళాశాలలో 9వ జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక ఉత్సవ మేధాన్వేష్-2023 రెండు రోజుల వేడుకలు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సృజనా శ్రీ వాత్సవ డైరెక్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎక్స్పీరియన్స్, డాక్టర్ నిమ్మి రంగస్వామి ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ ఆచార్యులు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశంలో ఈనాడు అనేక రంగాల్లో మహిళల ప్రాతినిధ్యం తెలుపుతూ అట్టి అవకాశాలను సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడానికి వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కెవిఎస్ సునీత మాట్లాడుతూ మేధాన్వేష్ ప్రతి ఏడాదీ గొప్ప వేదికగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గెలుపోటములకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొంటారని తెలిపారు. మేదన్వేష్ కన్వీనర్ డాక్టర్ అన్వర్ భాషా పఠాన్ సాంకేతిక వివరిస్తూ విభిన్న సాంకేతిక పోటీల్లో గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు ఆచార్యులు విద్యార్థులు ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'యజ్ఞజియా ఆహుతి, నిత్య హరినామ సంకీర్తన'లో ఎమ్మెల్సీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ 130 డివిజన్ పరిధిలోని పార్క్‌సాగర్ వద్ద ఒడిషా జగన్నాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యజ్ఞజియా ఆహుతి, నిత్య హరినామ సంకీర్తన కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి తో కలిసి పాల్గొని జగన్నాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల ప్రజలను ఆదుకుంటుందన్నారు. తెలంగాణలో గల ఒరిస్సా వాసులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే బాధ్యత తమదన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా నా వంతు సహకారం పూర్తిగా ఉంటుందని హామీనిచ్చారు. సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ, పద్మావతి, లక్ష్మి, శేషు, శేఖర్, ఇస్మాయిల్, పద్మజ రెడ్డి, జగన్నాథ్ స్వామి ఆలయ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు, బంబెల్ దాసు ఒరిస్సా వాసులు, మహిళలు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలనీ, లేకుంటే చర్యలు తీసుకుంటామని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కాంట్రాక్టర్లను కొలుకుల జగన్ హెచ్చరించారు. శుక్రవారం డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్, రింగ్ బస్తీలలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఆయా బస్తీ వాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాజకీయాలకు అతీతంగా డివిజన్ ప్రజల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలనీ, వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, మాజీ వార్డు సభ్యులు దూడల పాపులు గౌడ్, శ్రీనివాసనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేషాని నర్సింగ్ గౌడ్, స్థానికులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే కలలు సాకారం : కార్పొరేటర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుంచే కష్టపడి చదివితే కలలను సాకారం చేసుకోవచ్చునని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్పనగర్ పైప్ లైన్ రోడ్డులో గల స్వాతి విద్యానికేతన్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు సీపీఐ గ్రౌండ్స్‌లో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ నవీన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యతోనే విశ్వాన్ని జయించవచ్చు అన్నారు. విద్యతో పాటు క్రీడలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి మండల, జిల్లా, రాష్ట్ర, దేశస్థాయిలో మన ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు విద్యార్థులు ఎంచుకున్న రంగాల్లో ప్రోత్సహించాలని సూచించారు. స్వాతి విద్యానికేతన్ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నత హోదాలో ఉండటం గర్వకారణం అని యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు మంత్ర ముగ్ధులను చేశాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్‌రెడ్డి, బస్తీ నాయకులు మజ్జి శ్రీనివాస్‌రావు, మజ్జి శరత్‌కుమార్, కన్ని, శివాజీ, సంతోష్ పాల్గొన్నారు.



దుండిగల్ మున్సిపాల్టీ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు శివ యాదవ్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, డివిజన్ల అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్



ప్రొ.లింబాద్రికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ఓయూ

పీహెచ్డీ అడ్మిషన్ ప్రక్రియలో బలహీన వర్గాలకు ఇవ్వాల్సిన మినహాయింపులు ఇవ్వకపోవడంతో పేదవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. వారు శుక్రవారం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రికి వినతిపత్రం అందజేశారు. ఆగస్టులో నోటిఫికేషన్ వస్తే సెప్టెంబర్‌లో వచ్చిన యూజీసీ నిబంధనల ప్రకారం చేస్తున్నామని వీసీ చెప్పడం విడ్డూరం అన్నారు. ఖాళీలు పెంచి, గతంలో మాదిరిగానే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మినహాంపులు ఇచ్చి పరిశోధనకు అవకాశం కల్పించాలని కోరారు.

ఇంకా విషమంగానే వైద్య విద్యార్థిని ఆరోగ్యం

- నిందితులు ఎంతటి వారైనా వదలం : మంత్రి సత్యవతి రాథోడ్
- నిమ్స్‌లో వైద్య విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించిన మంత్రి



నవతెలంగాణ- బంజారా హిల్స్

వరంగల్ కేఎంసీలో ఆత్మహత్యాయత్నం చేసుకున్న పీజీ విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. హైదరాబాద్ నిమ్స్‌లో ఎక్మో వెంటిలేటర్ సాయంతో బాధితురాలు చికిత్స పొందుతోంది. శుక్రవారం నిమ్స్ ఆస్పత్రిలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఒకపక్క మంత్రులు వచ్చి పరామర్శించడం, ఆమె ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వం సహా పలువురు ఆరా తీస్తుండగా.. మరోపక్క ప్రతిపక్షాలు, స్వచ్ఛంద సంస్థల వారు ఆస్పత్రి వద్ద నిరసన తెలిపారు. ఇలాంటివి రాష్ట్రంలో రోజురోజుకు పెరిగిపోతున్నా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే మళ్లీ మళ్లీ పునరావృతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మెడికో విద్యార్థిని ప్రీతిని మంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శించారు. విద్యార్థిని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ప్రీతి తల్లిదండ్రులతో మాట్లాడి ఓదార్చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ చేపడుతోందన్నారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ వరంగల్ కమిషనర్‌కు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. వైద్యులతో గంట గంటకు మంత్రి హరీశ్‌రావు స్వయంగా మాట్లాడుతూ ప్రీతి ఆరోగ్య పరిస్థితి గురించి పర్యవేక్షిస్తున్నారని చెప్పార. ముఖ్యమంత్రి కేసీఆర్ నిమ్స్ డైరెక్టర్‌ను, వైద్య బృందాన్ని ప్రీతికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారని వెల్లడించారు. ప్రీతికి ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చికిత్స అందిస్తున్నారని, ప్రస్తుతానికి వెంటిలేటర్, ఎక్మో మీద ఉన్నారని, సీఆర్ఆర్‌టీ డయాలసిస్ ద్వారా చికిత్స అందిస్తున్నారని చెప్పారు. ఆమె తల్లిదండ్రులతో కలిసి వెళ్లినప్పుడు వారి మాటలకు ప్రీతి కండ్లు తెరిచి చూడగలుగుతుందని, స్వతహాగా ఊపిరి తీసుకోగలుగుతుందని మంత్రి తెలిపారు. ఆమె త్వరగా కోలుకొని క్షేమంగా బయటకు రావాలని మంత్రి ప్రార్థించారు. ప్రీతి కుటుంబానికి అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

ఇదిలా ఉండగా, వైద్య విద్యారినికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటూ నిందితులను కఠిన శిక్షించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్, ఆరోగ్య శాఖ మంత్రి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

గవర్నర్ పూలదండతో రావడమేంటి : బాధితురాలి సోదరి

ప్రీతిని పరామర్శించేందుకు గవర్నర్ పూలదండతో వచ్చారని బాధితురాలి సోదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. నిందితుడిపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. గవర్నర్ పూలదండతో రావడమేంటని ప్రశ్నించారు. తన అక్క చనిపోలేదన్నారు. తక్షణమే ప్రత్యేక కమిటీని నియమించి దర్యాప్తు జరపాలని కోరారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ తన అక్కను చూడటానికి రావద్దన్నారు. తమకు అన్యాయం జరిగితే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

తప్పులు మీవీ..భారాలు మాకా..!

(మొదటిపేజీ తరువాయి)

రూ.12,753.56 కోట్లు, డిస్ట్రిబ్యూషన్ బిజినెస్ ట్రూఅప్ పేరుతో రూ.4,092.23 కోట్లు వినియోగదారుల నుంచి వసూలు చేసుకొనేందుకు విద్యుత్ సంస్థలు టీఎస్ఈఆర్సీని అడుగుతున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థ ఆధునీకరణ కోసం రూ.35వేల కోట్లు ఖర్చు చేసినట్టు డిస్కంలు, ప్రభుత్వం చెప్తున్నాయి. అసలు వీటిని టీఎస్ఈఆర్సీ ఎందుకు పర్యవేక్షించలేదు? అంతకన్నా తక్కువ ఖర్చుతో పంపిణీ వ్యవస్థల ఆధునీకరణ సాధ్యాసాధ్యాలను ఈఆర్సీ పరిశీలించాలి కదా? ఆ పని మీరెందుకు చేయలేదు? మూడేండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం 2018-19 నాటి టారిఫ్ ప్రకారమే సబ్సిడీ సొమ్మును విద్యుత్ పంపిణీ సంస్థలకు ఇచ్చింది. ట్రూ అప్‌ల భారం రూ.8,790 కోట్లు అప్పట్లో ప్రభుత్వానికి సంబంధించినదే. ఆ వ్యత్యాసాన్ని ప్రభుత్వం నుంచి వసూలు చేసుకోకుండా, ప్రజలపై భారాలు వేస్తామనడం సరికాదు. ఛత్తీస్‌గఢ్ నుంచి రావల్సిన వెయ్యి మెగావాట్లు రావట్లేదు. ఆ రాష్ట్రం యూనిట్ రేటును భారీగా పెంచేసింది. ఈ ఒప్పందం జరిగేటప్పుడే అనేకమంది లోటుపాట్లను ఎత్తిచూపారు. ఆరోజు వాటిని పట్టించుకోని ఫలితంగా ఇప్పుడు కరెంటు రాకున్నా తప్పనిసరిగా లక్షల రూపాయలు ట్రాన్స్‌మిషన్ చార్జీలుగా చెల్లిస్తున్నాం. ఓ తొందరపాటు నిర్ణయ ఫలితాన్ని ఇప్పుడు రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం కృత్రిమంగా బొగ్గు కొరత సృష్టించి, ప్రకృతి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే నిర్ణయాలు తీసుకుంది. సింగరేణికి స్థానిక బొగ్గు గనులు కేటాయించకుండా, ఒడిశా రాష్ట్రంలోని గనులు కేటాయించడం ఏంటి? దీనివల్ల రవాణా చార్జీలు పెరిగి, కరెంటు ఉత్పత్తి ధర పెరుగుతుంది. రాష్ట్రాల మధ్య విద్యుత్ సరఫరా లైన్ల నిర్వహణకు సంబంధించి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పీజీసీఐఎల్) చార్జీలను కేంద్రం భారీగా పెంచేసింది. కానీ పీజీసీఐఎల్ నుంచి అదానీ పవర్‌కు మినహాయింపు ఇచ్చారు. పవర్ ఎక్స్ఛేంజీలు నల్లబజారు అడ్డాలుగా మారాయి. ఉత్పత్తిదారులంతా కుమ్మక్కై యూనిట్ రేట్లను పెంచేస్తున్నారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల గడువు ముగియగానే జెన్‌కోలను మూసేయాలని కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన ఉత్తర్వులు ఇచ్చింది. 2023-24లో 20 శాతం, 2024-25లో 35 శాతం, 2025-26లో 45 శాతం జెన్‌కోల థర్మల్ కేంద్రాల ఉత్పత్తిని తగ్గించి, సాంప్రదాయేతర ఇంధన వనరులతో భర్తీ చేసుకోవాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. అలాగే విదేశీబొగ్గును తప్పనిసరిగా దిగుమతి చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీటి వెనుక ప్రయివేటు, కార్పొరేటీకరణే లక్ష్యాలుగా ఉన్నాయి. శాంబ్‌కార్ప్ ఎనర్జీ సంస్థ నుంచి ఎవరి అనుమతి లేకుండా డిస్కంలు యూనిట్ రేటు రూ.8.33 పైసలకి విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పీపీఏ) చేసుకున్నాయి. సింగరేణి నుంచి యూనిట్ రేటు రూ.6.92 పైసలకు ఒప్పందం జరిగింది. విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఈ అధిక ధరలకు అనుమతి ఇవ్వడం కుదరదని తేల్చిచెప్పాలి. కానీ మీరు అలా ఎందుకు చేయలేదు? డిస్కంలు ప్రతిపాదించిన ట్రూఅప్‌లు సహా అన్నింటిని ఉపసంహరించుకోవాలి.

ప్రతిపాదనలు తిరస్కరించండి
ఉడతా రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం



డిస్కంలు ఆర్థికలోటులో ఉన్నాయని ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. వాటిని ఎలా భర్తీ చేసుకుంటారో ప్రణాళిక, వివరణ లేవు. ప్రభుత్వ బకాయిలు సకాలంలో ఎందుకు వసూలు చేయట్లేదు. అవి వస్తే డిస్కంలు అప్పులు, నష్టాల్లో ఎందుకు ఉంటాయి? 2016-17 నుంచి 2021-22 వరకు డిస్కంలు టీఎస్ఈఆర్సీకి ఏఆర్ఆర్‌లు ఇవ్వలేదు. దానిపై ప్రశ్నిస్తే...ఎన్నికల నియమావళి వల్ల ఇవ్వలేదని రాతపూర్వకంగా సమాధానం చెప్పారు. పై కాలంలో సమాజంలో ఏ పనీ ఆగలేదు. ప్రభుత్వాలు కూడా మారాయి. అప్పుడు వాటన్నింటినీ దాటవేసి, ఇప్పుడు ట్రూఅప్‌ల పేరుతో భారాలు వేయడం సరికాదు. అంతర్గత సామర్థ్యం ఎక్కడ పెంచుకుంటున్నారు? ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతా చర్యలు లేవు. రూ.35 వేల కోట్లతో పంపిణీ వ్యవస్థల్ని ఆధునీకరిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు ఎందుకు ఫెయిల్ అవుతున్నాయి? అదనపు విద్యుదుత్పత్తి చేస్తున్నామని చెప్తున్నారు. డిస్కంలు యూనిట్ కరెంటును రూ.4.85 పైసలకు కొంటున్నాయి. అదనపు విద్యుత్‌ను యూనిట్ రూ.3.20 పైసలకి అమ్ముతున్నారు. ఇదేం సమతుల్యం? కేంద్ర తెచ్చిన విద్యుత్ సవరణ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. ప్రీపెయిడ్ మీటర్ల భారం వినియోగదారులపై వేయొద్దు.

వృత్తిదారుల్ని వేధించొద్దు
పైళ్ల ఆశయ్య, రాష్ట్రప్రధాన కార్యదర్శి, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం



రజక, క్షౌర వృత్తిదారులను క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది వేధించొద్దు. రాష్ట్ర ప్రభుత్వం వీరికి 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని కేటగిరి-బీలో అమలు చేస్తున్నది. ప్రభుత్వం నుంచి డిస్కంలకు డబ్బులు రాకుంటే, లబ్ధిదారుల కనెక్షన్లు తొలగిస్తున్నారు. సేవారంగంలో జీవనాధారమైన వృత్తికి ఆటంకాలు కలిగిస్తున్నారు. మేనేజింగ్‌డైరెక్టర్ స్థాయిలో కనెక్షన్లు కట్ చేయొద్దని ఆదేశాలు ఉన్నా, క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోవట్లేదు. ఉచిత మీటర్‌తో పాటు ఇవ్వాల్సిన సర్వీస్ వైరు, ఎర్త్ వైరు ఇతర పరికరాలను ఇవ్వట్లేదు. కేవలం మీటర్ మాత్రమే ఇస్తున్నారు. అలాగే లాండ్రీ షాపులకు ఇబ్బడి ముబ్బడిగా వస్తున్న కరెంటు బిల్లులపైన ఏసీడీ చార్జీలు, యూజర్ చార్జీలు, సర్ చార్జీల పేరుతో బిల్లులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. అనేక జిల్లాలో ఎర్త్ వైర్లు పెట్టకపోవడంతో వృత్తిదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొత్త కనెక్షన్లకు క్రింది స్థాయి అధికారులు సహకరించాలి. రైతులకు ఇస్తున్నట్టు రజకవృత్తిదారులకు ప్రత్యేక బీమా సౌకర్యాలు కల్పించాలి.

అంతకుముందు సమావేశంలో టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ జీ రఘుమారెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఏఆర్ఆర్, ట్రూఅప్ చార్జీల ప్రతిపాదనల్ని వివరించారు. బహిరంగ విచారణలో పలు పారిశ్రామిక సంఘాలు, వాటర్‌బోర్డు ప్రతినిధులతో పాటు స్వామి జగన్మయానంద, ఎమ్ శ్రీధర్‌రెడ్డి, సీహెచ్ నవీన్‌కుమార్ (తీన్మార్ మల్లన్న) సహా 37 మంది అబ్జెక్టర్స్ పాల్గొని, వారి వాదనలు వినిపించారు. ఇంధనశాఖ డిప్యూటీ సెక్రటరీ శారదాబాయి ప్రభుత్వ ప్రకటన చదివి వినిపించారు. డిస్కంలకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తామని చెప్పారు.

భారీ భద్రత

టీఎస్ఈఆర్సీ బహిరంగ విచారణ సందర్భంగా టీఎస్‌జెన్‌కో ఆడిటోరియం ప్రాంగణం పోలీసులతో నిండిపోయింది. ఇక్కడ కేవలం 37 మంది మాత్రమే తమ అభ్యంతరాలను వ్యక్తం చేసేందుకు అనుమతి తీసుకున్నారు. అయినా పోలీసులు భారీగా మోహరించడం గమనార్హం.

సమస్యలు పరిష్కరిస్తాం
టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ జీ రఘుమారెడ్డి

బహిరంగ విచారణలో వెల్లడైన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం. వ్యవసాయ విద్యుత్ పనులకు జీఐఎస్ ఆధారిత పోల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. లూజ్ లైన్లు ఉన్నచోట మొబైల్ ఆప్ ద్వారా ఫోటో తీసి అప్‌లోడ్ చేస్తే కంప్లయింట్ నెంబర్ ఇచ్చి, సమస్యను పరిష్కరిస్తాం. హెచ్‌వీడీఎస్ పనుల్లో ఏబీ కేబుల్ ఉపయోగించటం వల్ల ఇతర డిస్కంలతో పోలిస్తే మా దగ్గర 50శాతం విద్యుత్ ప్రమాదాలు తక్కువ. ఎక్స్‌గ్రేషియా ఫైల్ నెలరోజుల్లోపు కార్పొరేట్ ఆఫీసుకు చేరేలా చర్యలు తీసుకుంటాం. ఓఆర్సీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కనెక్షన్‌కు రూ.70వేలు ఇస్తుంది. 25 కిలోవాట్ల ట్రాన్స్‌ఫార్మర్ మీద మూడు నుంచి నాలుగు కనెక్షన్లు ఇస్తున్నాం. 5-6 హెచ్‌పీ మోటర్లు ఉన్న నాలుగు వ్యవసాయ కనెక్షన్లకు డిస్కం తరపున రూ. 2.8 లక్షలు, రైతులనుంచి రూ.20 వేలు తీసుకుని 25 కిలోవాట్ల ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తున్నాం. రైతులపై ఎలాంటి రవాణా చార్జీల భారం పడకుండాకొత్త విధానాన్ని ప్రవేశపెడతాం.

డాక్టర్ ప్రీతి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థిని డాక్టర్ ప్రీతి ఆత్మహత్యాయత్నానికి కారణమైన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డాక్టర్ ప్రీతిని వారు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబ సభ్యులు పలు అంశాలను తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. చాలా కాలంగా డాక్టర్ ప్రీతిని సీనియర్లు వేధిస్తున్నట్టు హెచ్‌ఓడీకి ఫిర్యాదు చేసినా స్పందించలేదని పేర్కొన్నారు. వారి నిర్లక్ష్యం ఫలితంగానే ఈ ఘటన జరిగిందని తెలిపారు. ర్యాగింగ్ నిరోధక చట్టం ఉన్నప్పటికీ దాన్ని అమలు చేయటంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ నిరోధక చర్యలు చేపట్టక పోవడమేంటని ప్రశ్నించారు.ఇప్పటికైనా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రీతికి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆశాలత, సహాయ కార్యదర్శి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ర్యాగింగ్‌కు పాల్పడిన నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో పీజీ వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని ప్రీతిపై సీనియర్ విద్యార్థి ర్యాగింగ్‌తోపాటు లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ర్యాగింగ్, లైంగిక వేధింపులను భరించలేకనే ఎంజీఎం ఆస్పత్రిలో విధులు నిర్వహించే సమయంలో ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. సీనియర్ విద్యార్థి మానసిక వేధింపులకు గురిచేస్తున్నారంటూ ఆ కాలేజీ ప్రిన్సిపాల్‌కు పలుమార్లు చెప్పినా పట్టించుకోలేదని విమర్శించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కులవివక్షకు నిదర్శనమే ప్రీతి ఆత్మహత్య ఘటన : కేఎన్‌వీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెడికల్ కాలేజీల్లో పేట్రేగిపోతున్న కులవివక్షకు నిదర్శనమే ధరావత్ ప్రీతి ఆత్మహత్య ఘటన అని కుల నిర్మూలన వేదిక (కేఎన్‌వీ) రాష్ట్ర అధ్యక్షులు పాపని నాగరాజు, ప్రధాన కార్యదర్శి కోట ఆనంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల్లో ర్యాగింగ్ పేరుతో అమలవుతున్న కులవివక్షను కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ర్యాగింగ్, కులవివక్షపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో కులవివక్షను రూపుమాపేందుకు రోహిత్ చట్టాన్ని తేవాలని కోరారు.



రామ్‌చరణ్, ఎన్టీఆర్

ఆర్ఆర్ఆర్‌కి మరో అరుదైన గౌరవం

'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'నాటు నాటు' పాట ఆస్కార్ బరిలో అమీతుమీ తేల్చుకోనున్న సందర్భంలో ఈ సినిమా మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. అంతర్జాతీయంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే 'ది క్రిటిక్స్ ఛాయిస్ సూపర్ అవార్డ్స్'లో ఈ సినిమా బెస్ట్ యాక్షన్ సినిమాగానే కాకుండా ఇందులో నటించిన కథానాయకులు ఎన్టీఆర్, రామ్‌చరణ్ బెస్ట్ యాక్టర్స్ ఇన్ యాక్షన్ మూవీ విభాగంలో నామినేషన్లకు అర్హత సాధించారు.


ది క్రిటిక్స్ ఛాయిస్ అసోసియేషన్ రెండేళ్లుగా 'ది క్రిటిక్స్ ఛాయిస్ సూపర్ అవార్డ్స్' పేరుతో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలను అందిస్తోంది. క్రిటిక్స్ ఛాయిస్ అవార్డ్స్ మూడో ఎడిషన్‌లో భాగంగా 'ఆర్ఆర్ఆర్' సినిమాకి బెస్ట్ యాక్షన్ మూవీ, బెస్ట్ యాక్టర్స్ ఇన్ యాక్షన్ మూవీ కేటగిరీలో రామ్ చరణ్, ఎన్టీఆర్ నామినేషన్లు అందుకున్నారు. మార్చి 16న విజేతల వివరాలను ప్రకటించనున్నారు. ఈ అవార్డుల బరిలో 'ఆర్ఆర్ఆర్' సినిమా 'బుల్లెట్ ట్రైన్', 'టాప్‌గన్ : మవరిక్', 'ది అన్‌బేరబుల్ వెయిట్ ఆఫ్ మాసీవ్ టాలెంట్', 'ది ఉమెన్ కింగ్' వంటి తదితర చిత్రాలతో పోటీ పడుతుండగా, ఎన్టీఆర్, రామ్‌చరణ్ సైతం బెస్ట్ యాక్టర్స్ ఇన్ యాక్షన్ మూవీ విభాగంలో నికోలస్ కేజ్, టామ్ క్రూజ్, బ్రాడ్‌పిట్ వంటి హాలీవుడ్ స్టార్‌తో అమీతుమీ తేల్చుకోనుండటం విశేషం. ఇదిలా ఉంటే, ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవ వేడుక దగ్గర పడుతున్న నేపథ్యంలో 'ఆర్ఆర్ఆర్' చిత్ర బృందం ఓవర్‌సీస్‌లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా రామ్‌చరణ్ 'గుడ్ మార్నింగ్ అమెరికా' కార్యక్రమంలో పాల్గొని తెలుగు సినిమా ఘనత అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశం కావడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

కస్టడీ రిలీజ్ డేట్ లాక్

నాగ చైతన్య, వెంకట్ ప్రభు కాంబినేషన్‌లో రూపొందుతున్న తెలుగు-తమిళ ద్విభాషా చిత్రం 'కస్టడీ'. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శుక్రవారంతో పూర్తయ్యింది. ఈ సందర్భంగా ర్యాప్ అప్ వీడియోని మేకర్స్ అభిమానులతో షేర్ చేసుకున్నారు.


ఈ వీడియోలో దర్శకుడు వెంకట్ ప్రభు కట్ చెప్పి.. 'చైతు మా కస్టడీ నుంచి ఇక నీకు విడుదల' అని చెప్పగా, 'మీ అందరినీ మే 12న కస్టడీలోకి తీసుకుంటాం. థియేటర్‌లో కలుద్దాం' అని నాయకానాయికలు నాగచైతన్య, కృతి శెట్టి చెప్పడం అందర్నీ ఆకట్టుకుంటోంది.

అరవింద్ స్వామి విలన్ పాత్రలో నటిస్తుండగా, ప్రియమణి పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్న ఈ చిత్రానికి సమర్పణ: పవన్ కుమార్, సంగీతం: ఇళయరాజా, యువన్ శంకర్ రాజా, సినిమాటోగ్రాఫర్: ఎస్ఆర్ కతీర్, ఎడిటర్: వెంకట్ రాజన్, డైలాగ్స్: అబ్బూరి రవి, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్, యాక్షన్: మహేష్ మాథ్యూ, ఆర్ట్ డైరెక్టర్: డివై సత్యనారాయణ.



నాగ చైతన్య

మారుతి నగర్ సుబ్రహ్మణ్యం



రావు రమేష్

విలక్షణ నటుడు రావు రమేష్ తొలిసారి నాయకుడిగా ప్రేక్షకుల ముందు రావడానికి రెడీ అవుతున్నారు. ఆయన టైటిల్ పాత్రలో పీబీఆర్ సినిమాస్ సంస్థ ప్రొడక్షన్ నెం.2గా రూపొందిస్తున్న సినిమా 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం'. ఇందులో నటి ఇంద్రజ కీలక పాత్రధారి. 'హ్యాపీ వెడ్డింగ్' ఫేమ్ లక్షణ్ కార్య ఈ చిత్రానికి దర్శకుడు. శుక్రవారం ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు.

దర్శకుడు లక్ష్మణ్ కార్య మాట్లాడుతూ, 'వినోదాత్మక కుటుంబ కథా చిత్రమిది. రావు రమేష్ లీడ్ రోల్‌కి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం మా ఫస్ట్ సక్సెస్. నడి వయసులో ఉన్న ఒక మధ్య తరగతి నిరుద్యోగి జీవితంలో క్షణ క్షణం జరిగే ట్విస్టులతో రెండు గంటల పాటు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేస్తాం. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో ప్రకటిస్తాం' అని తెలిపారు.

నవచిత్రం

భిన్న కథతో అంతిమ తీర్పు



డి.రాజేశ్వరరావు, సాయి ధన్సిక, ఏ.అభిరాం

శ్రీ సిద్ధి వినాయక మూవీ మేకర్స్ బ్యానర్ పై సాయి ధన్సిక, అమిత్ తివారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'అంతిమ తీర్పు'. ఈ చిత్రానికి ఏ.అభిరాం దర్శకత్వం వహిస్తున్నారు. డి.రాజేశ్వరరావు నిర్మిస్తున్న ఈ చిత్ర టైటిల్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా అమిత్ తివారి మాట్లాడుతూ, 'ప్రొడ్యూసర్‌కి సినిమా అంటే ఒక మంచి ప్యాషన్ ఉంది. ఇలాంటి నిర్మాతలు ఇండస్ట్రీకి ఎంతో అవసరం. షూటింగ్ మంచి ఆరోగ్యకర వాతావరణంలో జరిగింది. ఇది రెగ్యులర్‌గా ఉండే సినిమా కాదు. ఆద్యంతం ప్రేక్షకుల్ని సీట్‌లో కూర్చోబెట్టే సినిమా' అని అన్నారు. 'ఈ సినిమాలో ప్రతి ఒక్కరూ మంచి క్యారెక్టర్స్ చేశారు. ఓ మంచి భిన్న కథతో మీ ముందుకు వస్తున్నాం' అని నాయిక సాయి ధన్సిక అన్నారు.

డైరెక్టర్ అభిరాం మాట్లాడుతూ, 'సీనియర్ దర్శకులు ముత్యాల సుబ్బయ్య గారి చాలా సినిమాలకు నేను పని చేసాను. విలేజ్ బ్యాక్‌గ్రాప్‌లో జరిగే ఈ సినిమాలో సాయి ధన్సిక అద్భుతంగా చేసింది. కోటి మంచి ట్యూన్స్ ఇచ్చారు. నిర్మాత మంచి సపోర్ట్ చేశారు. సినిమా చాలా బాగా వచ్చింది. త్వరలోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం' అని తెలిపారు. విమల రామన్, దీపు, సత్య ప్రకాష్, గణేష్ వెంకట్ రామన్, చిత్రం శ్రీను, నాగ మహేష్, కోటేష్ మానవ్, మహేంద్రనాథ్, ఫణి, వెంకట్, ల్యాబ్ షార్ట్, శరత్ కళ్యాణ్, భవ్యశ్రీ శిమణి, శిరీష, మురళి బొబ్బిలి, సునీత మనోహర్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి డి.ఓ.పి : ఎస్.సుధాకర్ రెడ్డి, ఎడిటర్: గ్యారీ బిహెచ్, పోరాటాలు : డ్రాగన్ ప్రకాష్-దేవరాజ్ నృత్యం : ఈశ్వర్ పి., ఆర్ట్ : వెంకట్.

సందేశాత్మకంగా.. అవసరానికో అబద్ధం



త్రిగున్, రుబాల్ షేక్ రావత్

మనిషి జీవితంలో నిజానికి ఎంత ఇంపార్టెన్స్ ఉందో అబద్దానికి కూడా అంతే ప్రాధాన్యత ఉందని చెప్పే సందేశాత్మక చిత్రమే 'అవసరానికో అబద్ధం'.

ఝాన్సీ, కృష్ణమూర్తి యలమంచిలి సమర్పణలో గ్లోబల్ ఎంపవర్ బ్రాడ్ కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై డాక్టర్ శివకుమార్ చికిన సహకారంతో ఈ సినిమాని నిర్మిస్తున్నారు.


త్రిగున్, రుబాల్ షేక్ రావత్ జంటగా ఆయాన్ బొమ్మాళిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ జై యలమంచిలి నిర్మిస్తున్న ఈ నూతన చిత్ర పూజా కార్యక్రమాలు శుక్రవారం రామానాయుడు స్టూడియోలో వైభవంగా ప్రారంభమయ్యాయి.

హీరో,హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత దిల్ రాజు క్లాప్ కొట్టగా, తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదర ప్రసాద్ కెమెరా స్విచాన్ చేశారు. నిర్మాత సురేష్ బాబు గౌరవ దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా దర్శకుడు ఆయాన్ బొమ్మాళి మాట్లాడుతూ,'మహాభారతంలో శ్రీ కృష్ణుడు కొన్ని సందర్భాల్లో అబద్ధం ఆడవచ్చు అని చెప్పాడు. దానిని ఆదర్శంగా తీసుకుని కమర్శియల్ వేలో సినిమాటిక్‌గా సినిమా తీస్తే ఎలా ఉంటుందనే ఐడియాతో చేసిన కథ ఇది. ధర్మం కాపాడాలి అంటే ధర్మరాజుతోనే అబద్ధం ఆడించాలనే స్ట్రాంగ్ క్యారెక్టర్ హీరోది. మణిశర్మ మా సినిమాకు మ్యూజిక్ చేయడం చాలా సంతోషంగా ఉంది' అని తెలిపారు. 'ధర్మాన్ని గెలిపించాలి అనే ఉద్దేశంతో మేము చేస్తున్న మంచి ప్రయత్నమే ఈ సినిమా' అని నిర్మాతలు కృష్ణమూర్తి యలమంచిలి, డాక్టర్ జై యలమంచిలి అన్నారు.

కెరీర్‌లో మరో మైలురాయి తారకాసురుడు

- సంగీత దర్శకుడిగానూ ప్రయోగాలు చేస్తా..



వరంగల్ శ్రీనివాస్

మళ్లీ మళ్లీ వినేలా తన పాటలతో, గాత్రంతో సంగీత ప్రియులను అలరించిన గీత రచయిత, గాయకుడు, నటుడు వరంగల్ శ్రీనివాస్. ఆయన 'తారకాసురుడు' చిత్రంతో సంగీత దర్శకుడిగా ప్రస్థానం మొదలు పెడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, "మాది వరంగల్ జిల్లా తక్కెళ్ల పాడు గ్రామం. పల్లె జానపదాల బాణీలతో ప్రస్తుత సమస్యలపై సొంతంగా పాటలు రాశాను. అలా 93 అణగారిన జాతులపై పాటలు రాశాను. కమ్యూనిస్ట్, మావోయిస్ట్, సోషలిస్ట్... ప్రజా కళలను ఆకలింపు చేసుకున్నాను. తెలుగులో మాత్రమే కాదు బెంగాలీ, అస్సామీ, ఒరియా, లంబాడీ, కోయ, గొండు.. ఇలా పలు భాషల్లో కూడా ఎన్నో పాటలు రాశాను. వాటిని సొంతంగా పాడాను కూడా. దర్శకరత్న దాసరి నా ప్రతిభను గుర్తించి సినీ రచయితగా తొలి అవకాశం ఇచ్చారు. దర్శకుడు వి.సముద్ర కూడా దాసరి శిష్యుడే. తాజాగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'తారకాసురుడు' చిత్రంతో నన్ను సంగీత దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ఈ సినిమాతో సంగీత దర్శకుడిగా నా ప్రస్థానం ఆరంభం కావడానికి అమ్మ ఒడిలో నేర్చుకున్న పాటే అని గర్వంగా చెప్పగలను. వచ్చే జనరేషన్ వాళ్లకు కూడా నచ్చేలా నా బాణీలు ఉంటాయి. గతంలో నేను చేసిన ఉద్యమ పాటలు, నేను పాటలు ఇచ్చిన రాజకీయ నాయకులు ఎన్నికల్లో విజయం సాధించడంతో వారికి నా పాటలపై మంచి సెంటిమెంట్ ఉంది. ఇప్పుడు సంగీత దర్శకునిగా కూడా 'తారకా సురుడు' చిత్రం కోసం పాటలకు ప్రయోగాలు చేశాను. ఈ సినిమాలోని పాటలు కచ్చితంగా హిట్ అవుతాయి. సంగీత దర్శకుడిగా పరిచయం చేస్తున్న దర్శకుడు సముద్రకి కృతజ్ఞతలు' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కర్నాటకలో విద్వేష ప్రసంగాల కేసులు

- మూడేండ్లలో వందకు పైగానే..!
- ఒక్క బెంగళూరులోనే 52 శాతం
- రాష్ట్ర ప్రభుత్వ సమాచారం

బెంగళూరు : బీజేపీ పాలిత రాష్ట్రం కర్నాటకలో ద్వేషపూరిత ప్రసంగాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటికి సంబంధించిన కేసులు రాష్ట్రంలో పెరుగుతున్నాయి. గత మూడేండ్లలోనే ఈ రాష్ట్రంలో ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించి దాదాపు వందకు పైగా కేసులు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 24 జిల్లాల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఆ రాష్ట్ర హోం శాఖ ఈ సమాచారాన్ని వెల్లడించింది.

రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన సమాచారం ప్రకారం.. 2020 జనవరి నుంచి 2023 జనవరి మధ్య కర్నాటకలో 105 ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. అయితే, ఇలాంటి కేసులు అత్యధికంగా ఆ రాష్ట్ర రాజధాని బెంగళూరులో 52 శాతానికి పైగా నమోదు కావడం గమనార్హం. 2022లో రాష్ట్రంలో అత్యధిక కేసులు నమోదయ్యాయి. 105 కేసులలో బెంగళూరులో అధికంగా 55 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో బీదర్, శివమొగ్గ, కలబురగి, హావేరి జిల్లాలు ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం తీరుపై సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పలు విద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించి పోలీసు అధికారులు కేసులు నమోదు చేయలేదనీ, ఇలాంటి విషయాల్లో సుమోటో చర్యను తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం పాటించాలని వారు కోరారు. బీజేపీ పాలనలో నానాటికీ పెరిగిపోతున్న ద్వేషపూరిత ప్రసంగాలపై పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని నిరసిస్తూ ఇప్పటికే బెంగళూరులోని డీజీపీ కార్యాలయం ముందు లాయర్లు, మహిళా హక్కుల కార్యకర్తలు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు ఆందోళనకు దిగారు.

గతేడాది హిజాబ్ నిరసనలతో కర్నాటక రాష్ట్రం వార్తల్లోకెక్కిన విషయం తెలిసిందే. ముఖ్యంగా, ఈ విషయంలో బీజేపీ నాయకుల వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోసే విధంగా చేశాయి. దీంతో రాష్ట్రంలో అల్లర్లు తీవ్ర రూపం దాల్చాయి. సామాజిక కార్యకర్తలు, హేతువాదులపై హిందూత్వ శక్తుల విద్వేషపూరిత ప్రసంగాలు రాష్ట్రంలో తీవ్రమయ్యాయి. అయితే, బీజేపీ ప్రభుత్వం మాత్రం ఇలాంటి విషయాల్లో చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నదనీ, కొన్నింటిలోనే కేసులు నమోదు చేస్తూ పక్షపాతాన్ని చూపిస్తున్నదని సామాజిక కార్యకర్తలు ఆరోపించారు.

'ఎగ్జామ్ వారియర్స్' పుస్తకాన్ని గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచండి

- రాష్ట్రాలకు కేంద్ర విద్యాశాఖ ఆదేశం

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ రచించిన 'ఎగ్జామ్ వారియర్' పుస్తకాన్ని అన్ని పాఠశాలల లైబ్రరీలలో అందుబాటులో ఉండేలా చూడాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కోరింది. ఈ విషయాన్ని సంబంధిత మంత్రిత్వ శాఖకు చెందిన కొందరు అధికారులు వెల్లడించారు. " 'సమగ్ర శిక్ష' కిందకు వచ్చే ప్రతి ఒక్క పాఠశాల లైబ్రరీలలో 'ఎగ్జామ్ వారియర్' పుస్తకం అందుబాటులో ఉండేలా చూడాలని, దీని ద్వారా గరిష్ట సంఖ్యలో విద్యార్థుల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రధాని విజ్ఞత, దార్శనికతతో కూడిన మాటల నుంచి ప్రయోజనం పొందుతారని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల పాలకులను విద్యా మంత్రి కోరారు" అని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ పుస్తకంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరీక్షా ఒత్తిడిని అధిగమించే మార్గాలపై ప్రత్యేకమైన 'మంత్రాలను' పొందుపర్చారు. తెలుగుతో పాటు అసామియా, బంగ్లా, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠి, ఒడియా, పంజాబి, తమిళ్, ఉర్దూ.. ఇలా 11 భారతీయ భాషలలోకి 'ఎగ్జామ్ వారియర్' పుస్తకాన్ని నేషనల్ బుక్ ట్రస్టు అనువాదం చేసింది. బోర్డు పరీక్షలకు ముందు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో మోడీ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహించే విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, మధ్యాహ్న భోజన పథకం అమలులో లోపాలు, అనేక ఇతర సమస్యలు ఉన్నాయనీ.. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వీటిపై కాకుండా 'ఎగ్జామ్ వారియర్' పుస్తకం విషయంలో మాత్రం అతి శ్రద్ధ వహిస్తున్నదని సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు అన్నారు.

'కోటా' స్టడీ మెటీరియల్ సిద్ధం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కోటా ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్, అసైన్‌మెంట్ సిద్ధం చేసినట్టు ఐఐటీ-జేఈఈ/నీట్ ఫోరం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ఫౌండేషన్ మెటీరియల్‌ను డిజిటల్ మొబైల్ వర్షన్‌లో వాట్సాప్ ద్వారా పొందొచ్చని సూచించింది. స్టడీ మెటీరియల్‌తోపాటు అసైన్‌మెంట్లను పొందొచ్చని పేర్కొంది. మరింత సమాచారం కోసం ఇంజినీరింగ్ విద్యార్థులు ఐఐటీ ఎఫ్, మెడికల్ విద్యార్థులు ఎంఈడీ ఎఫ్ అని రాసి 9849016661 నెంబర్‌కు వాట్సాప్ సందేశం పంపాలని కోరింది.

అది ప్రభుత్వ విధానపరమైన బాధ్యత

- కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖకు విన్నవించుకోండి
- నెలసరి సెలవుపై పిటిషనర్‌కు సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ : నెలసరి సెలవుపై విభిన్నమైన 'కోణాలు' ఉన్నాయని సుప్రీంకోర్టు శుక్రవారం వ్యాఖ్యానించింది. ఇది జీవ సంబంధమైన ప్రక్రియ అయినప్పటికీ.. తమ యాజమాన్యాలను నిరాశపర్చకుండా మహిళలు పనిచేయవచ్చనని తెలిపింది. నెలసరి సెలవుపై ఒక విధానాన్ని రూపొందించేందుకు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖకు విన్నవించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం పిటిషనర్‌కు సూచించింది. విద్యార్థినిలకు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగినులకు నెలసరి సెలవులు మంజూరు చేయడం కోసం నిబంధనలు రూపొందించాలని ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ శైలేంద్ర మణి త్రిపాఠీ దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం విచారించింది.

నెలసరి సెలవుల విషయంలో విభిన్నమైన కోణాలు ఉన్నాయని ధర్మాసనం ఈ సందర్భంగా వాఖ్యానించింది. 'నెలసరి సెలవులు ఇవ్వాలని యాజమాన్యాలను బలవంతం చేస్తే యాజమాన్యాలు తమ సంస్థల్లో మహిళలను నియమించు కోవడానికి దీనిని మహిళల నియామకాలను నిరాకరించడానికి ఒక సాధనంగా మార్చుకోవచ్చు' అని కూడా ధర్మాసనం వ్యాఖ్యానించింది.

మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ భర్త మృతి

పుణే : భారత మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ భర్త దేవిసింగ్ షెకావత్ శుక్రవారం మృతి చెందారు. కొన్ని రోజుల క్రితం గుండెపోటుకు గురైన 89 ఏళ్ల షెకావత్ ఇక్కడి ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు. కొన్ని రోజుల క్రితం షెకావత్ ఈ ఆసుపత్రిలో చేరినట్టు కుటుంబ సభ్యులకు సన్నిహితంగా ఉండే వ్యక్తులు తెలిపారు. 'గుండెపోటు కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు షెకావత్ మరణించారు' అని చెప్పారు. తరువాత పుణేలోనే శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. ప్రతిభా పాటిల్-దేవిసింగ్ షెకావత్ దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

క్రూయిజ్ క్షిపణులను పరీక్షించిన ఉత్తర కొరియా

- ప్రత్యర్థి దేశాల సైనిక విన్యాసాల నేపథ్యంలోనే పరీక్షించినట్లు ప్రకటన

సియోల్ : ఉత్తర కొరియా తన తూర్పు తీర ప్రాంతంలో శుక్రవారం నాలుగు లాంగ్ రేంజ్ క్రూయిజ్ క్షిపణులను పరీక్షించింది. తమ ప్రత్యర్థి దేశాలు సైనిక విన్యాసాలను తీవ్రతరం చేసిన నేపథ్యంలోనే క్షిపణుల ప్రయోగం నిర్వహించినట్లు ఉత్తర కొరియా ప్రకటించింది. శుక్రవారం ప్రయోగించిన నాలుగు క్షిపణలు సుమారు మూడు గంటల పాటు ప్రయాణం చేసి సుమారు 2 వేల కిలో మీటర్లు దూరంలో ఉన్న లక్ష్యాలనూ ఖచితత్వంతో ఛేదించినట్లు తెలిపింది.

వార్తల్లోనే దళితులు

వార్త ఛానెళ్లలో కానరాని వైనం

- నాయకత్వ స్థానాల్లో వీరి ప్రాతినిధ్యం సున్నా
- ఇప్పటికీ పెత్తందారీ కులాలదే ఆధిపత్యం
- దళిత జర్నలిస్టులు, సామాజికవేత్తల ఆందోళన

న్యూఢిల్లీ : మోడీ పాలనలో దేశ మీడియా తన విశ్వాసాన్ని కోల్పోతున్నది. ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన వార్తా సంస్థలు విలువలకు తిలోదకాలు ఇస్తున్నాయి. అదానీ, అంబానీ.. వంటి బడా పారిశ్రామిక వేత్తలు మీడియాను తమ గుప్పిట్లో పెట్టుకుంటున్నారు. ముఖ్యంగా, ప్రముఖ వార్త సంస్థ ఎన్డీటీవీలో షేర్లను అదానీ సొంతం చేసుకున్నప్పటి నుంచి పరిస్థితి మారిపోయింది. ప్రముఖ యాంకర్ రవీశ్ కుమార్ ఎన్డీటీవీనే వీడి వెళ్లారు. అదానీ చేతిలోకి ఎన్డీటీవీ వెళ్లడంతో.. 'ఒక యుగం ముగిసింది' అని దేశంలోని పలువురు విద్యావేత్తలు, జర్నలిస్టులు, పౌరులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పుడు కుల జాఢ్యం వార్త సంస్థలనూ వీడటం లేదు. అక్కడా పెత్తందారీ కులాలే ఆధిపత్యం చలాయిస్తున్నాయి. ముఖ్యంగా, దళితులను వార్తల్లో చూపించటమే తప్పా.. వారికి కీలక స్థానాల్లో పదవులు దక్కటం లేదు. కనీసం దళితులు రాసే వార్తలు, కథనాలకూ తగిన స్థానం దక్కటం లేదు. ఇప్పుడు ఎన్డీటీవీ చానెళ్లలోనూ ఇవే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. దళితుల ప్రాతినిధ్యం తగినంతగా లేకపోవడంపై దళిత జర్నలిస్టులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు ఆందోళనను వెలిబుచ్చారు.

జనాభాలో 20 శాతం.. ఛానెళ్లలో 88 శాతం

2018 ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం.. భారత మీడియాలో అగ్రశ్రేణి 88 శాతం నాయకత్వ స్థానాలను పెత్తందారి కులాలవారు కలిగి ఉన్నారు. జనాభాలో వీరి సంఖ్య 20 శాతం కంటే తక్కువే. దళితులకు మాత్రం ఉన్నత పదవులు దక్కలేదు. నాలుగేండ్ల తర్వాత కూడా ఈ లెక్కలో మార్పు రాలేదు. ఇప్పటికీ ఆ సంఖ్య సున్నాగానే ఉన్నది.



ఎస్సీ, ఎస్టీల యాంకర్లే లేరు

హిందీ, ఆంగ్ల ప్రైమ్‌టైమ్ షోలలో యాంకర్లు, ప్యానలిస్టులలో సగానికి పైగా పెత్తందారీ కులాలకు చెందినవారే ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి మాత్రం యాంకర్లే లేకపోవడం గమనార్హం. ఇక డిజిటల్ మీడియాలో ఐదు శాతం కంటే తక్కువ కథనాలు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులతో రాయబడ్డాయి.

అనధికారిక సమాచారం ప్రకారం అదానీ చేతిలోకి వెళ్లిన ఎన్డీటీవీకి సంబంధించి హిందీ న్యూస్ ఛానెల్‌లో వంద శాతం మంది 'జనరల్' వర్గానికి చెందినవారే ఉన్నారు. ఎన్డీటీవీ ఆంగ్ల వార్తా ఛానెల్‌లో ఒక్క ఎస్సీ, ఎస్టీ యాంకర్ కూడా లేరు. దేశ వ్యాప్తంగా పలు ప్రముఖ మీడియా సంస్థల్లోనూ ఇవే పరిస్థి తులు ఉన్నాయని పలువురు జర్నలిస్టులు, సామాజిక కార్య కర్తలు ఆందోళన వ్యకం చేశారు. దళితులు, ఇతర వెనకబడిన కులాల వారి గురించి వార్తలు ప్రసారం చేసే మీడి యా సంస్థలు.. తమ వరకు వచ్చేసరికి సదరు కులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం గమనార్హ మని చెప్పా రు. భారతీయ జనాభాలో అణగారిన కులాలు 77 శాతం వరకు ఉన్నారు. అయినప్పటికీ.. వారు ప్రధాన స్రవంతి మీడియాలో చాలా తక్కువ ప్రాతినిధ్యం కలిగి ఉన్నారు. కుల సమస్యలకు సంబంధించిన వార్త కథనాలలో ఏడు శాతం మాత్రమే దళితులు రాసినట్టు డేటా చూపిస్తున్నది.

కథనాలు తిరస్కరణ

మీడియా సంస్థల్లో దళితులకు సరైన గౌరవము, గుర్తింపు దక్కటం లేదని సామాజిక కార్యకర్తలు, విశ్లేషకులు చెప్పారు. అణగారిన కులాల కథనాలను బయటకు తీసుకురాకుండా దళితులను దూరం పెడుతున్నారని అన్నారు. తాము రాసిన కథనాలను అనేక జాతీయ వార్త పేపర్లు తిరస్కరించాయని పలువురు దళిత రచయితలు ఆందోళన వ్యక్తం చేశారు. దేశం దళితులకు సంబంధించిన వార్తలనే కోరుకోవటం లేదనీ.. దళిత జర్నలిస్టులను కోరుకుంటున్నదని చెప్పారు. ప్రధాన స్రవంతి మీడియా ఈ వైపుగా ఆలోచించి కీలక పోస్టుల్లో దళితులకూ అవకాశం కల్పించాలని వారు కోరారు.

వేసవిలో ప్రయాణికులకు పకడ్బందీ ఏర్పాట్లు

తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలి : అధికారులకు టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ దిశానిర్ధేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వేసవిలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనార్ శుక్రవారం దిశానిర్దేశాన్ని చేశారు.

బస్టాండుల్లో తాగునీరు సదుపాయంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఫ్యాన్లు, కూలర్లు, బెంచీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేసవిలో ప్రయాణికులకు ఏర్పాట్లు, సంస్థలోని ఇతర అంశాలపై హైదరాబాద్ లోని బస్ భవన్ నుంచి ఆర్ఎంలు, డీఎంలు, ఉన్నతాధికారు లతో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ ఆన్‌లైన్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రయాణి కులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని నిర్దేశించారు. ప్రజా రవాణా వ్యవస్థ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే కాలంలో టీఎస్‌ఆర్టీసీకి ఎంతో కీలకమనీ, ఆ మేరకు అధికారులందరూ పూర్తిగా సన్నద్ధం కావాలని తెలిపారు.

సంస్థ ఆర్థిక పుష్టికి పాటుపడాలని పిలుపు నిచ్చారు. ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించడమే తమ ప్రధాన విధి అని పేర్కొన్నారు.

రణరంగంగా మారిన డిఎంసి ఆఫీస్

- స్టాండింగ్ కమిటీ ఎన్నిక ప్రక్రియకు బిజెపి అంతరాయం
- ఢీ అంటే ఢీ అన్న ఆప్ సభ్యులు

న్యూఢిల్లీ : ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (డిఎంసి) కార్యాలయం శుక్రవారం రణరంగంగా మారింది. కార్యాలయంలో జరుగుతున్న స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక ఓట్ల లెక్కింపును బిజెపి కౌన్సిలర్లు అడ్డుకోవడానికి ప్రయత్నించగా, దానిని ఆప్ కౌన్సిర్లు వ్యతిరేకించారు. దీంతో ఉద్రిక్త వాతావరణ నెలకుంది. ఆప్ కౌన్సిలర్లు, బిజెపి కౌన్సిలర్లు ఢీ అంటే ఢీ అన్నారు. పరస్పరం పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. జుట్టు పట్టుకొని ఒకరినొకరు ఈడ్చుకున్నారు. చొక్కాలు చించుకుంటూ తీవ్ర గందరగోళం సృష్టించారు. కమిటీ సభ్యుల ఎన్నికలో అభ్యర్థులు వేసిన ఒక ఓటు చెల్లలేదని మేయర్ ప్రకటించడంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను బిజెపి అడ్డుకోవడంతో ఈ ఘర్షణ ప్రారంభయింది. చివరికీ చెల్లుబాటు కాని ఓటును పరిగణనలోకి తీసుకోకుండానే ఫలితాన్ని వెల్లడిస్తానని మేయర్ ప్రకటించారు. కౌన్సిలర్ల పరస్పర దాడిలో చాలా మందికి గాయాలయ్యాయి. కొంతమంది బట్టలు చిరిగిపోయాయి. ఈ గొడవలో ఒక కౌన్సిలర్ మూర్ఛపోయి కిందపడిపోయారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను బిజెపి అడ్డుకోవడతో తొలుత అధికార ఆప్ కౌన్సిలర్లు టేబుళ్లు ఎక్కి ఆందోళన చేపట్టారు. బిజెపి కౌన్సిలర్లు కూడా ఆప్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడం ప్రారంభించారు. తరువాత ఒకరిపై ఒకరు తలపడ్డారు. ఓట్లను రీకౌంట్ చేయడానికి బిజెపి కౌన్సిలర్లు ససేమిరా అన్నారు. ఆరుగురు సభ్యులతో ఏర్పాటు చేయనున్న స్టాండింగ్ కమిటీకి ఏడుగురు అభ్యర్థులు పోటీ పడ్డారు.

కోవిడ్ సమయంలో ఎనలేని మానసిక సంఘర్షణకు గురైన నర్సులు

భయం, కోపోద్రేకం, ఆందోళన వంటి రుగ్మతులతో ప్రస్తుతం అవస్థలు

పనాజీ: కోవిడ్ మహమ్మారి విజృంభణ సమయంలో ఆరోగ్య రక్షణ కార్యకర్తల్లో ముందు వరసలో ఉండి కోవిడ్ రోగులకు చికిత్స చేసి, వారు కోలుకోవడంలో సహాయం చేసిన నర్సులు ప్రస్తుతం అనేక మానసిక రుగ్మతులతో బాధపడు తున్నారు. ఈ విషయాన్ని ఇటీవల నిర్వహించిన ఒక అధ్యయనంలో వెల్లడయింది. ఇండియన్ జర్నల్ ఆఫ్ సైకియాట్రిక్ నర్సింగ్‌లో ప్రచురించిన ఈ అధ్యయన ప్రకారం కోవిడ్ చికిత్సలో పాల్గొన్న నర్సులు ప్రస్తుతం అలసట, ఒత్తిడి, నిద్రలేమి, నిరాశలతో పాటు భయం, కోపోద్రేకం, ఆందోళన వంటి మానసిక రుగ్మతులతో బాధపడుతున్నారు. కోవిడ్ చికిత్స నిర్వహిస్తున్న సమయంలో ఎనలేని మానసిక సంఘర్షణకు గురికావడంతోనే నర్సులు ప్రస్తుతం వీటితో బాధపడుతున్నారని అధ్యయనం తెలిపింది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులు ఈ రుగ్మతులతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అధ్యయన నివేదికను జి బాలమురుగన్, జి రాధాకృష్ణన్, ఎం విజయరాణి రూపొందించారు. ఈ అధ్యయనంపై పనాజీలో తాజాగా ఇండియన్ సొసైటీ ఆఫ్ సైకియాట్రిక్ నర్సెస్ (ఐఎస్‌పిఎన్) ఒక మీడియా సమావేశం నిర్వహించింది. నర్సుల దుస్థితిని ప్రత్యేకంగా ప్రముఖంగా ప్రస్తావించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. కోవిడ్ 19 మహమ్మారి నర్సుల మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపిందని ఐఎస్‌పిఎన్ అధ్యక్షులు కె రెడ్డమ్మ తెలిపారు. 'కోవిడ్ సమయంలో నర్సులు రోగులకు అండగా నిలిచారు. అయితే నర్సులు ధరించిన పిపిఇ కిట్ల కారణంగా వారు సరిగ్గా ఊపిరి పీల్చుకోలేకపోయారు అలాగే ఆసుపత్రుల నుంచి బయటకు వెళ్లలేకపోయారు' అని రెడ్డమ్మ తెలిపారు. కోవిడ్ సమయంలో నర్సులు చేసిన కృషికి నివాళిగా ఈ ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని 'అంకిత దినోత్సవం' గా పాటిస్తామని రెడ్డమ్మ చెప్పారు.

లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి :సీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కంటి వెలుగు, పట్టణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు, జీవో నెం.58,59,76 ప్రకారం క్రమబద్ధీకరణ, ఆయిల్ పామ్ సాగు తదితరాంశాలపై ఆమె శుక్రవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్ నుంచి కొనసాగిన ఈ కార్యక్రమంలో సీఎస్ మాట్లాడుతూ... కంటి వెలుగులో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు కృషి చేసినందుకు కలెక్టర్లను అభినందించారు. లబ్దిదారులకు అందించే ప్రిస్క్రిప్షన్ ఆధారంగా ఇచ్చే కంటి అద్దాల పంపిణీలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. హరిత హారం కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జీవోనెం.58,59,76 కింద పట్టాల పంపిణీని ప్రారంభించాలనీ, మార్చి చివరి నాటికి ఆ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక యాప్...

ఇటీవల సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్‌లో అగ్ని ప్రమాదం సంభవించిన నేపథ్యంలో అలాంటి ప్రమాదాల నివారణకు ప్రత్యేక యాప్‌ను రూపొందించాలని సీఎస్... ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇదే అంశంపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో ఆమె శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహిం చారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాల్లోని వాణిజ్య సముదాయాల్లో ప్రమాదాల నివారణకు పరికరాలను, హెచ్చరికలు జారీ చేసే అలారాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భారీ వాణిజ్య సముదాయాలు, భవనాల్లోని సెల్లార్లతోపాటు బిల్డింగ్ పై భాగాల్లో వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

ఉచిత బస్సు రవాణా ఎలా సాధ్యం?

పిటిషనర్‌కు హైకోర్టు సూటి ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీహెచ్ఎంసీలోని మారుమూల ప్రాంతాల్లోకి ఆర్టీసీ సర్వీసుల్ని పెంచడంతోపాటు కొన్ని ఏరియాల్లో ఆ సంస్థ ఉచితంగా రవాణా సదుపాయాన్ని కల్పించాలన్న పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. ఆర్టీసీ ఉచితంగా రవాణా సౌకర్యాన్ని ఎలా కల్పించగలదంటూ పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఢిల్లీలో మహిళలకు ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తోందనే విషయాన్ని పిటిషనర్ తరపు లాయర్ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. దీనిపై వివరణివ్వాలంటూ ఆర్టీసీ అధికారుల్ని హైకోర్టు ఆదేశించింది.

హైదరాబాద్‌కు చెందిన బాలమణి సహా పలువురు వేసిన పిటిషన్‌పై విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో ఆర్టీసీ బస్సులు తగ్గించడం అన్యాయం, గ్రేటర్ హైదరాబాద్‌లో బస్సుల సౌకర్యం, వాటి విస్తరణతోపాటు కొన్ని రూట్లలో ఉచిత బస్సులను నడిపేలా ఆర్టీసీకి ఉత్తర్వులు ఇవ్వాలంటూ పిటిషనర్ తరపు లాయర్ వాదించారు. కమ్యూనిస్టు దేశాల్లో సైతం ఎక్కడా ఉచిత రవాణా వ్యవస్థ లేదంటూ హైకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.

రూ.50 వేల జరిమానా...

వ్యవసాయ భూ వివాదంపై అప్పీళ్లను దాఖలు చేసిన పిటిషనర్‌కు హైకోర్టు రూ.50 వేల జరిమానా విధించింది. భూ రికార్డుల్లో వారి పేరు ఉన్నట్టు ఎలాంటి ఆధారం లేకపోయినా సివిల్ కోర్టు నుంచి హైకోర్టు వరకు పిటిషన్లు, అప్పీళ్లు, రివిజన్ పిటిషన్లు వేయడంపై చీఫ్ జస్టిస్‌తో కూడిన బెంచ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. అప్పీళ్లు వేయడాన్ని తప్పుబట్టింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం చినకొండూరు పరిధిలోని సర్వే నంబర్ 251లోని 6.37 ఎకరాలకు సంబంధించి గూడూరు పద్మ తదితరులు వేసిన అప్పీళ్లను కోర్టు కొట్టేసింది. ఈ కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలను సమర్థించింది. అనవసరంగా అప్పీల్ చేసినందుకు పిటీషనర్‌కు జరిమానా విధించింది. సివిల్ కోర్టులో దావాను ఉపసంహరించుకున్న విషయాన్ని అప్పీల్‌లో చేప్పకపోవటం వల్ల ఈ జరిమానా విధించినట్టు న్యాయస్థానం తెలిపింది.

ఈడీకి నోటీసులు...

నోట్ల రద్దు సమయంలో బ్లాక్ మనీతో బంగారం కొన్నారనే ఆరోపణలతో ఈడీ తమ ఆస్తుల జప్తు చేయడం అన్యాయమంటూ భజరంగ్ పరిషత్ జ్యూవెల్లర్స్ ఎమ్‌డీ నవీన్ సంఘీ వేసిన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. పిటిషనర్ ఆస్తులను జప్తు చేసిన ఆరు నెలల్లోగా అప్పిలేట్ అథారిటీకి నివేదించి ఆ మేరకు ఉత్తర్వులు ఇవ్వాలన్న నిబంధనను ఈడీ ఉల్లంఘించిందంటూ పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది డి.శ్రీనివాస్ వాదించారు. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఈడీని ఆదేశించిన హైకోర్టు విచారణను మార్చి 17కు వాయిదా వేసింది.

తెలుగులో పేపర్‌పై వివరణ ఇవ్వండి...

జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీకి నిర్వహించే పరీక్షా పేపర్లను ఇంగ్లీషుతోపాటు తెలుగులో కూడా ముద్రించే విషయంపై వివరణివ్వాలంటూ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను హైకోర్టు ఆదేశించింది. గతేడాది సర్వీస్ కమిషన్ వెలువరించిన నోటిఫికేషన్‌లో పరీక్ష పేపరును ఇంగ్లీషులో ఇస్తామంటూ కమిషన్ పేర్కొంది.. అయితే ఆంగ్లంతోపాటు తెలుగులో కూడా ఇస్తేనే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మేలు జరుగుతుందని పేర్కొంటూ విజయ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ కె.శరత్ విచారించారు. ఈ కేసులో సర్వీస్ కమిషన్ వివరణ నిమిత్తం విచారణను మార్చి 12కి వాయిదా వేశారు.

'ఓబుళాపురం'లో మంత్రి పాత్ర ఉంది...

ఏపీలోని ఓబుళాపురంలో ఇనుప ఖనిజ తవ్వకాలకు సంబంధించిన లీజు మంజూరులో అక్రమాలు జరిగాయనీ, ఇందులో అనాటి గనుల శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి పాత్రపై అనేక అనుమానాలు ఉన్నాయంటూ సీబీఐ... రాష్ట్ర హైకోర్టుకు తెలిపింది. ఆమె దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టేయడం సమర్థనీయ మేనని స్పష్టం చేసింది. సంబంధిత ఉత్తర్వులను సవాల్ చేస్తూ మంత్రి సబిత దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కూడా కొట్టేయాలని కోరింది. 'బోబుళాపురం'తో తనకెలాంటి సంబంధమూ లేదంటూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌లోని అంశాలు వాస్తవం కాదని వివరించింది. దీనిపై మంత్రి తరపు లాయర్ స్పందిస్తూ... ఈ కేసులో ఏ ఒక్క సాక్షి కూడా ఆమెపై ఆరోపణలు చేయలేదని గుర్తు చేశారు.

పాత చార్జిషీట్‌లోని అంశాలతోనే మరో చార్జిషీటు దాఖలు చేయటం ద్వారా మంత్రి పేరును ఇరికించారని చెప్పారు. వాదనల అనంతరం విచారణను మార్చి మూడో వారానికి వాయిదా వేస్తున్నట్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఉత్తర్వులు జారీ చేశారు.

జీ 20 సదస్సుతో దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపు : ప్రధాని



న్యూఢిల్లీ: జీ20 సదస్సుకు ఆతిథ్యమివ్వడంతో భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకుంటుందని ప్రధాని మోడీ అన్నారు. ప్రపంచంలో స్థిరత్వం, విశ్వాసం, వృద్ధిని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీ-20 సమావేశం సందర్భంగా ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లతో ప్రధాని శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, అధిక రుణాల వంటి ప్రపంచసవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో బహుపాక్షిక బ్యాంకుల అభివృద్ధిని బలోపేతం చేయాల్సి వుందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మహమ్మారి, యుద్ధాలు, రాజకీయ ఉద్రిక్తతలు దెబ్బతీశాయని అన్నారు. ఈ పరిణామాలతో పలు దేశాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటు న్నాయని అన్నారు.

గవర్నర్ వాహనంలో పూలదండపై దుష్ప్రచారం

- రాజ్‌భవన్ స్పష్టత

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మెడికల్ పీజీ విద్యార్థిని ప్రీతిని పరామర్శించేందుకు గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ గురువారం పుదుచ్చేరి నుంచి నేరుగా నిమ్స్ ఆస్పత్రికి గవర్నర్ వెళ్లారని రాజ్‌భవన్ పేర్కొంది. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో సంప్రదించి, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ వైద్యులను ఆదేశించారని తెలిపింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారని పేర్కొంది. ఆ సమయంలో గవర్నరు వాహనంలో పూలదండ ఉండటంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని రాజ్‌భవన్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. నిజానికి గవర్నర్ వేరే ప్రదేశాల నుంచి రాజ్‌భవన్‌కు తిరిగి వచ్చేటప్పుడు ఖైరతాబాద్‌లోని హనుమంతుని ఆలయం దర్శించుకుని ఆ తర్వాత రాజ్‌భవన్‌కు రావడమనేది చాలా కాలంగా పాటించే ఆనవాయితీ అని వివరించింది. దానిలో భాగంగానే కారులో హనుమంతుని గుడిలో సమర్పించేందుకు పూలదండ ఉంచడం జరిగిందని పేర్కొంది. దానికి విపరీతార్థాలు తీయటం సహేతుకం కాదని స్పష్టం చేసింది. విద్యార్థిని త్వరగా కోలుకోవాలని కూడా గవర్నర్ ప్రార్థన చేశారని గుర్తు చేసింది. రాజ్‌భవన్‌కు వచ్చిన వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఈ సంఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవల్సిందిగా ఒక లేఖ రాశారని తెలిపింది. కాబట్టి గవర్నర్ నిమ్స్ పర్యటనను సరియైన దృష్టితో అర్థం చేసుకోవాలని రాజ్ భవన్ విజ్ఞప్తి చేసింది.

ఆధార్ లింక్ చేసిన 60 శాతం మందికి పైగా ఓటర్లు

- త్రిపురలో అత్యధికంగా 92 శాతానికి పైనే..!
- తెలంగాణలో 60 శాతం.. ఏపీలో 71 శాతం మంది
- ఆర్టీఐ సమాధానంలో ఈసీ వెల్లడి

న్యూఢిల్లీ : భారత్‌లో ఓటర్ ఐడీకి ఆధార్ నెంబర్‌ను లింక్ చేసిన వారి సంఖ్య 60 శాతానికి పైగా ఉన్నది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలను పూర్తి చేసుకున్న ఈశాన్య రాష్ట్రం త్రిపుర ఈ విషయంలో మిగతా రాష్ట్రాల కంటే ముందున్నది. ఇక్కడ 92 శాతం మందికి పైగా ఓటర్లు తమ ఓటర్ ఐడీకి ఆధార్ నెంబర్‌ను అనుసంధానించారు. గుజరాత్‌లో మాత్రం ఈ సంఖ్య తక్కువగా ఉన్నది. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద దాఖలైన ఒక ప్రశ్నకు సమాధానంగా ఎన్నికల సంఘం (ఈసీ) ఈ విషయాన్ని వెల్లడించింది. ఈసీ వెల్లడించిన సమాచారం ప్రకారం.. భారత్‌లో ఉన్న మొత్తం 94.5 కోట్ల మందికి పైగా ఓటర్లలో 56,90,83,090 మంది ఆధార్ అనుసంధాన ప్రక్రియను పూర్తి చేశారు. త్రిపురలో 92.33 శాతం మంది ఓటర్లు ఓటర్ ఐడీకి ఆధార్ నెంబర్‌ను లింక్ చేశారు. త్రిపుర తర్వాతి స్థానంలో మధ్యప్రదేశ్ (86.19 శాతం మంది), సిక్కిం(80.63 శాతం మంది) లు ఉన్నాయి. తెలంగాణలో 60.04 శాతం మంది, ఏపీలో 71 శాతం మంది ఓటర్లు తమ ఓటర్ ఐడీకి ఆధార్ నెంబర్‌ను జత చేశారు.

ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు శిబిరాలు..

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు వైద్య శిబిరాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 53, 85,071 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో నేటి వరకు 9, 93,461 మందికి కంటి అద్దాలు ఇచ్చినట్టు పేర్కొన్నారు. శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు: 1,98,006, రీడింగ్ గ్లాసెస్ పంపిణీ 25,507, ప్రిస్కిప్షన్ గ్లాసెస్ కోసం రెఫర్ 19,132 కంటి సమస్యలు లేని వారు 1,53,365 మందిగా నిర్ధారించారని తెలిపారు.కంటివెలుగులో ఇప్పటి వరకు.. మొత్తం కంటిపరీక్షలు 53,85,071 మంది కాగా, మొత్తం రీడింగ్ గ్లాసెస్ పంపిణీ 9,93,461,ప్రిస్కిప్షన్ గ్లాసెస్ కోసం రెఫర్ 6,93,644, కంటి సమస్యలు లేనివారు 36,97,858 మంది ఉన్నారని తెలిపారు.

ఐఎస్ఎస్‌లోకి రష్యా కొత్త రెస్క్యూ క్యాప్సూల్స్

రష్యా : రష్యా కొత్త రెస్క్యూ క్యాప్సూల్స్‌ను శుక్రవారం కజికిస్తాన్ నుంచి పంపించింది. వ్యోమగాములకు సంబంధించిన సామాగ్రిని ఈ రెస్క్యూ తీసుకెళుతుందని ఐఎస్ఎస్ అధికారులు వెల్లడించారు. ఇది మరో రెండు రోజుల్లో అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించనుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. అమెరికాకు చెందిన ఫ్రాంక్ రూబియో, రష్యా వ్యోమగాములు డిమిత్రి, పెటెలిన్, సెర్గీ ప్రోకోపీవ్ ఐఎస్ఎస్ (అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం)కి గత సెప్టెంబర్‌లో చేరుకున్నారు. వారి మిషన్ మరో ఆరు నెలలపాటు కొనసాగనుంది. వారి రిటర్న్ వాహనం శీతలీకరణని లీక్ సిందని, మైక్రో మీటర్స్ అలా జరగడానికి కారణమై ఉండొచ్చునని అమెరికా, రష్యన్ అంతరిక్ష అధికారులు భావించారు. కొంత ఆలస్యమైనా వ్యోమగాములకు కావలసిన సామాగ్రిని రెస్క్యూ క్యాప్సూల్స్ ద్వారా శుక్రవారం అంతరిక్షంలోకి రష్యా పంపించింది. ఈ వ్యోమగాములు ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఐఎస్ఎస్‌లోనే ఉండనున్నారు. కొత్త వ్యోమగాములు వెళ్లేందుకు సిద్ధమైనప్పుడు మాత్రమే వారు భూమికి తిరిగిరానున్నారని ఐఎస్ఎస్ అధికారులు వెల్లడించారు.

పంజాబ్‌లో 12వ తరగతి ఇంగ్లీష్ పేపర్ లీక్..పరీక్ష రద్దు

చండీగఢ్ : పంజాబ్‌లో షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జరగాల్సిన 12వ తరగతి ఇంగ్లీష్ పరీక్షా పేపర్ లీక్ అయింది. దీంతో పరీక్షను రద్దు చేశారు. తదుపరి పరీక్షా తేదీని తరువాత ప్రకటిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5:15 గంటల వరకూ పంజాబ్ రాష్ట్ర ఎడ్యుకేషన్ బోర్డు (పిఎస్ఇబి) 12వ తరగతి ఇంగ్లీష్ పరీక్ష పేపర్ జరగాలి. అయితే ఈ పేపర్ లీకయిందని ఫిర్యాదు రావడంతో పరీక్షను రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి హర్‌జోత్ సింగ్ బియాన్స్ శుక్రవారం ఉదయం ప్రకటించారు.